తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
21 Glorious years

epaper.vaartha.com
WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-8-2017 మంగళవారం సంపుటి :23 సంచిక : 195 పేజీలు :12 వెల : 5.00

నవభారతం నిర్మిద్దాం



సోమవారం జాతినుద్దేశించి స్వాతంత్ర్యదినోత్సవ సందేశం అందిస్తున్న రాష్ట్రపతి కోవింద్

స్వాతంత్ర్య దినోత్సవ సందేశంలో రాష్ట్రపతి కోవింద్

ప్రజలు, ప్రభుత్వ భాగస్వామ్యంతో పేదరికంలేని దేశాన్ని రూపొందించుకుందాం

జిఎస్టీ, స్వచ్ఛభారత్, పాత పెద్దనోట్ల రద్దు నిర్ణయాలను ప్రజలు ఆదరించారు: రాష్ట్రపతి

న్యూఢిల్లీ ఆగస్టు 14: ప్రభుత్వం, ప్రజలు భాగస్వామ్యతో 2022 నాటికి నవ భారత నిర్మాణం జరగాలని రాష్ట్రపతి కోవింద్ పిలుపునిచ్చారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ సోమవారం సాయంత్రం దేశ ప్రజలనుద్దేశించి ఆయన తొలిసారి ప్రసంగించారు. నవభారతంలో పేదరికానికి చోటు లేదని భారత రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అన్నారు. దేశ ప్రజలు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన వీరులకు రుణపడి ఉన్నామన్నారు. గాంధీ మహాత్ముడు నైతిక విలువలకు ఎంతో ప్రాధాన్యం ఇచ్చారని, ఆ మహనీయుల స్ఫూర్తిని ప్రేరణగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. చట్టాలు రూపొందించి అమలుచేయడం, బలో పేతం చేయడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. అయితే ఆ చట్టాలకు లోబడి ఉండడం ప్రతి ఒక్కరి కర్తవ్యం కావాలన్నారు. ముఖ్యమైన లక్ష్యాలతో నవభారతాన్ని నిర్మించుకొనేందుకు ప్రతినబూనాలన్నారు. జీఎస్‌టిని దేశ ప్రజలు ఎంతో సంతోషంగా అంగీకరించడం ఆనందదాయకమన్నారు. దివ్యాంగులపై ప్రత్యేకదృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన స్వచ్ఛ భారత్‌తో దేశాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతిఒక్కరి బాధ్యతఅన్నారు. ప్రధాని మోడీపిలుపుతో కోటికుటుంబాలకు పైగా స్వచ్ఛందంగా గ్యాస్ సబ్సిడి వదులుకునేందుకు ముందుకు రావడంతో వంటగ్యాస్‌ను దేశంలో అనేక వంటగదులకు చేరువ చేయగలిగామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అన్ని ≫2







శుభాకాంక్షలు

71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మా పాఠకులు, ప్రకటనకర్తలు, ఏజెంట్లు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

-డా. గిరీష్ సంఘీ
'వార్త' ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్




సిరీస్ క్లీన్‌స్వీప్

-'ఆట'లో

85 ఏళ్ల చరిత్ర తిరగరాసిన టీమిండియా

కాపు రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాం



బిసిలకు అన్యాయం జరగకుండా రిజర్వేషన్లు కల్పిస్తాం

ఆర్థిక, ఉద్యోగ, విద్యాపరంగా ఎంత చేయాలో అంతచేస్తాం

త్వరలో మంజునాథ కమిషన్ నివేదిక

నివేదిక అందగానే మంత్రిమండలిలో ఆమోదించి కేంద్రానికి పంపుతాం

కాపు రిజర్వేషన్‌పై జగన్ టిడిపిని విమర్శించడం సిగ్గుచేటు: సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు14 ప్రభాతవార్త: కాపు రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. కాంగ్రెస్ హయాంలో కాపులకు రిజర్వేషన్లు తీసేశారని, కాపుల గురించి ఇప్పుడు మాట్లాడుతున్నవారు, మేనిఫెస్టోలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. సోమవారం ఉదయం విజయవాడలోని ఓ ప్రైవేట్ పంక్షన్ హాలులో సిఎం చంద్రబాబు నాయుడు కాపునేతలలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ చదువుకునే రోజుల నుంచే సామాజిక న్యాయం గురించి ఆలోచించానని చెప్పారు. కాపుల మనోభావాలను అర్థం చేసుకున్నానని, వీలైనంత త్వరలో మంజునాథ కమిషన్ నివేదక వస్తుందని పేర్కొన్నారు. నివేదిక అందగానే మంత్రిమండలి ఆమోదించి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. విద్య, ఉగ్యోగాల్లో రిజర్వేషన్లు కావాలని కాపులు కోరుతున్నారని, బిసిలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కాపులకు రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చారు. త్వరలో కాపు ≫2

ప్రభుత్వ జెండా పండుగ

నేడు తిరుపతిలో

డ్రోన్‌తో స్టేడియం అంతటా నిఘా

తిరుపతి, ఆగస్టు 14, ప్రభాతవార్త: నవ్యాంధ్రప్రదేశ్ ఏర్పాటైనతరువాత తిరుపతిలో రాష్ట్ర ప్రభుత్వం తొలిసారిగా 71వ జెండాపండుగవేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తోంది. ఈ పండుగకు తిరుపతిలోని నందమూరి తారకరామారావు స్టేడియంను ఎంపికచేసి అన్నిహంగులతో తీర్చి దిద్దింది. ఇందుకోసం గత పదిహేనురోజులునుంచి రాష్ట్ర, జిల్లాయంత్రాంగం అహర్నిశలు శ్రమించి స్టేడి యంను తీర్చిదిద్దింది.

రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దినేశ్‌కుమార్ ,ఏపిఎస్‌పి ఐజి మీనా, అనంతపురం రేంజి డిఐజి జొన్నలగడ్డ ప్రభాకర్ రావు, జాయింట కలెక్టర్ గిరిషా, ట్రైనీకలెక్టర్ కీర్తి, తిరుపతి అర్బన్ జిల్లా ఎస్పీఅభిషేక్‌మహంతి, సబ్‌కలెక్టర్ నిశాంత్ కుమార్ వందలాదిమంది రెవెన్యూ, పోలీసు యంత్రాంగం రాత్రిం బవళ్లు స్టేడియం లోనే గడిపి అందంగా తయారుచేశారు. ≫2

చంద్రబాబుపై నమ్మకంతోనే పోలవరం

నిర్మాణ బాధ్యతలు

వచ్చే జూన్‌కు విశాఖకు నీళ్లిస్తాం: మంత్రి దేవినేని

ఇంద్రకీలాద్రి, ఆగస్టు 14, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం సమర్ధతపై నమ్మకంతోనే పోలవరం నిర్మాణ బాధ్యతలు అప్పగించిందని నీటిపారుదల శాఖ మంత్రి దేవినేని అన్నారు. తన కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కెవిపి రామచంద్రరావు పోలవరం బిల్లు రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో వుందని అవాస్తవాలను ప్రచారం చేసినందుకు గాను రెండోసారి రాజ్యసభ ఎంపిగా కాంగ్రెస్ రివార్డు ఇచ్చిందని ఆరోపించారు. పదేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలో వున్నప్పుడు జలయజ్ఞం పేరు చెప్పి ధనయజ్ఞం చేశారని, అవినీతి డబ్బును రాష్ట్రంనుండి ఢిల్లీ పెద్దలకు చేరవేసిన కెవిపి ఈరోజు నీతిమంతుడిలా పోలవరాన్ని 2018 కల్లా పూర్తిచేయాలని లక్ష్యంతో పనిచేస్తున్న చంద్రబాబు ప్రభుత్వంపై నిందలు వేస్తే సహించమని హెచ్చరించారు.

కాంగ్రెస్ ఎంపిగా వుంటూ జగన్‌కు ఏజంటుగా పనిచేస్తున్నారని, అక్కసుతో విజయసాయి రెడ్డితోకలిసి ప్రక్క రాష్ట్రాలకు సమాచారం చేరవేసి, పోలవరాన్ని ఏదో రకంగా అడ్డుకుందామని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మీరెన్ని ప్రయత్నాలు చేసినా చంద్రబాబు పోలవరం పూర్తి చేసి తీరతారని ప్రజాశీర్వాదం చంద్రబాబు ప్రభుత్వానికి మెండుగా ఉందని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వ హయాంలో పలు సాగునీటి ప్రాజెక్టులు వేగంగా నిర్మాణం జరుగుతుందని, వచ్చే జూన్‌కు విశాఖపట్నానికి పోలవరం నీళ్లిస్తామని మంత్రి తెలిపారు. ≫2



నేడు తిరుపతిలో

డ్రోన్‌తో స్టేడియంలంతటా నిఘా:
71వ స్వాతంత్య్రదినోత్సవ వేడుకలను తిరుపతిలో పండుగవాతావరణంలా నిర్వహిస్తుం డటంతో ఈ వేడుకలకు ముఖ్యమంత్రి నారాచం ద్రబాబునాయుడు, ప్రభుత్వప్రధానకార్యదర్శి దినేశ్‌కుమార్, డిజిపి సంబాని సాంబశివరావు ఇతర ప్రముఖులు విచ్చేస్తుండటంతో అత్యంత కట్టుదిట్టమైన భద్రతను చేపట్టారు. వేదికపై కేవలం ముగ్గురికి మాత్రమే అనుమతినిచ్చి వేదికను పోలీసుస్వాధీనంలోకి తీసుకున్నారు. వేదికచుట్టూ మూడువైపులా ఆర్మ్‌డ్ పోలీసులు డేగకళ్లతో పహారాకాస్తారు. తారకరామా స్టేడియం పరిసరాల్లో 32సిసి కెమెరాలు ఏర్పాటుచేసి పర్యవేక్షణచేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వం 14శాఖల ఆధ్వర్యంలో వివిధ సంక్షేమపథకాలపై శకటాలను ప్రదర్శించడం జరుగుతుంది. తారకరామాస్టేడియంలో స్వాతంత్య్రవేడుకలను దాదాపు 6,500మంది నేరుగా వీక్షించే అవకాశం కల్పిస్తూ పాసులు జారీచేశారు. పోలీసులు కసరత్తుచేశారు.



సోమవారం పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఇండియా-పాకిస్థాన్ అటారీ-వాఘా సరిహద్దువద్ద భారతీయ సైనికులకు స్వీట్లుపంచుతున్న పాక్ వింగ్ కమాండర్ బిలాల్

కాంగ్రెస్ పార్టీకి అనుబంధ సంఘాలే కీలకం

ప్రభుత్వంపై పోరాడేందుకు ముందుండాలి
2019లో అధికారంలోకి రావాలి
అనుబంధశాఖల సమావేశంలో కుంతియా

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాలు ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ముందుండి పోరాడాలని ఏఐసిసి ఇంచార్జి ప్రధానకార్యదర్శి రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జ్ రామచంద్ర కుంతియా పిలుపునిచ్చారు. సోమవారం గాంధీభవన్‌లో టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పార్టీ ఇంచార్జ్ కార్యదర్శి సతీష్, ఏఐసిసి కార్యదర్శి మధుయాష్కీ, ఎమ్మెల్యే సంపత్‌కుమార్‌లతో కలిసి కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల సమావేశంలో ప్రసంగించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలంటే అనుబంధ సంఘాలు అలుపెరుగని ఉద్యమం చేయాలన్నారు. గ్రామస్థాయి నుంచి అనుబంధ సంఘాల కమిటీల నిర్మాణం చేస్తే పార్టీకి ఎంతో బలమైన శక్తి ఏర్పడుతుందన్నారు. పార్టీకి పిసిసి అధ్యక్షుడే సుప్రీం అని ఆయన మాట ప్రకారమే పార్టీ నడుస్తుందని వివరించారు. పార్టీ నాయకులు ఐక్యంగా ఉండి రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో విభేదాలు పనికి రావని అంతా కలిసికట్టుగా పని చేస్తే అధికారం మనదేనని భరోసా ఇచ్చారు.
టిఆర్‌ఎస్ గత ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చివాటిని అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ అనుబంధ సంఘాలు టిఆర్‌ఎస్ ఇచ్చినహామీలపై పోరాటాలుచేయాలని కుంతియా పిలుపు నిచ్చారు. సేవాదళ్ చైర్మన్ కనుకల జనార్ధన్‌రెడ్డి నేతృత్వంలో సేవాదళ్ నాయకులు మాట్లాడారు. అనంతరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనిల్‌కుమార్ యాదవ్ నేతృత్వంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ ప్రాధాన్యతను కుంతియా వివరించారు. విద్యార్థులు, యువజనులు ఉద్యమించడం వల్లే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాకారం అయిందని నేడు టిఆర్‌ఎస్ ప్రభుత్వం విద్యార్థులను యువతను పక్కన పెట్టిందని, లక్ష ఉద్యోగాలు ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు ఒక్క ఉద్యోగం ఇవ్వకుండా యువతను మోసం చేసిందని విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వకుండా వారిని విద్యకు దూరం చేసిందని అన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమయిందని ఆయన అన్నారు. ఈ విషయంపై యువత పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామ గ్రామాన యువజనకాంగ్రెస్ కార్యవర్గాలను ఏర్పాటు చేసి ప్రభుత్వంపై పోరాడాలని అన్నారు.
అనంతరం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద నేతృత్వంలో మహిళా కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. అనంతరం ఓబిసి, ఎస్సీ, ఎస్‌టీ, ఎన్‌ఎస్‌యుఐ, లీగల్‌సెల్, కిసాన్ కాంగ్రెస్, మైనార్టీసెల్, లింగ్విస్టిక్‌సెల్ తదితర అనుబంధ సంఘాలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ అనుబంధ సంఘాలే పార్టీకి బలమని, అనుబంధ సంఘాల కమిటీలు పూర్తి చేసుకుని గ్రామస్థాయి నుంచి ఐక్యంగా పనిచేస్తే రాబోయే ఎన్నికల్లో విజయం మనదేనని అన్నారు. ఈ సమా వేశంలో టిపిసిసి చైర్మన్ చిత్తరంజన్‌దాస్, లీగల్‌సెల్ చైర్మన్ దామోదర్‌రెడ్డి, మైనార్టీసెల్ చైర్మన్ ఫహ్రుద్దీన్, కిసాన్‌సెల్ చైర్మన్ కోదండరెడ్డి, ఎస్టీసెల్ చైర్మన్ జగన్‌లాల్ నాయక్ తదితర నాయకులు పాల్గొన్నారు.

'నేరెళ్ల ఘటనపై రాష్ట్రపతికి ఫిర్యాదు చేస్తాం!'

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు14: సిరిసిల్ల రాజన్న జిల్లాలోని నేరెళ్లలో దళితులపై జరిగిన దాడి ఘటనపై రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్‌కు ఫిర్యాదు చేయడంతో పాటు పాదయాత్రల ద్వారా ఆందోళనలను ఉధృతం చేస్తామని ప్రతిపక్ష నేతలు ప్రకటించారు. నేరెళ్ల ఘటనకు సంబంధించి నివేదికను అఖిలపక్ష నేతలు సోమవారంనాడు తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్‌కు రాజ్‌భవన్‌లో కలిసి అందజేశారు. ఈ ఘటనకు సంబంధించి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసేలా డీజీపిని ఆదేశించాలని ఆ నివేదికలో కోరారు. ఈ ఘటనపై స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరిపించాలని, బాధితులకు పరిహారం చెల్లించి భద్రత కల్పించాలని కోరారు. కెసిఆర్ సర్కార్ మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతుందని సిరిసిల్ల ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని నేతలు డిమాండ్ చేశారు. 8 మందిని అరెస్ట్ చేసి పోలీసులు చిత్రహింసలకు గురి చేశారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. ఇసుక మాఫియాను వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. గవర్నర్‌ను కలిసిన వారిలో తెలంగాణ జెఏసీ చైర్మన్ కోదండరామ్, తెలంగాణ పిసిసి చీఫ్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, బిజెపి తెలంగాణ శాసనసభా పక్ష నేత డాక్టర్ కె.లక్ష్మణ్, తెలంగాణ టిడిపి శాసనసభా పక్ష నేత రేవంత్‌రెడ్డి, తెలంగాణ టిడిపి అధ్యక్షుడు ఎల్.రమణ, మరో నేత మోత్కుపల్లి నర్సింహులు, సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడవెంకటరెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం రాజ్‌భవన్ బయట నేతలు మీడియాతో మాట్లాడుతూ నేరెళ్ల ఘటనను కప్పిపుచ్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్థానిక ఎమ్మెల్యే,మంత్రి కల్వకుంట్ల తారక రామారావు స్పందించిన తీరు సరిగా లేదన్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించే సమయం కూడా ఆయనకు లేదా? అని ప్రశ్నించారు. ఈ ఘటనపై మానవ హక్కుల కమిషన్‌కు కూడా ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. ఇప్పటికైనా ఈ ఘటనపై ప్రభుత్వం స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని నేతలు డిమాండ్ చేశారు.
నేరెళ్ల ఘటనపై టిడిపి నేత ఎల్.రమణ మాట్లాడుతూ దాదాపు 40 మంది వ్యక్తులు గాయాలపాలై ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారని, అడ్డదిడ్డంగా, ఇష్టానుసారంగా ఇసుకను అక్రమ రవాణా చేస్తూ పెద్ద ఎత్తున ఇసుక దోపిడికి పాల్పడుతున్నారు కాబట్టే వాళ్లు చేసే అకృత్యాలకు ఇది పరాకాష్ట అనిచెప్పారు.
ఒక ఎస్‌ఐని సస్పెండ్ చేసి చేతులు దులుపు కుంటే ఏమాత్రం సబబుకాదని బిజెపినేత లక్ష్మణ్ అన్నారు. ఎస్సీ సమ క్షంలో నాలుగు రోజులపాటు చిత్రహింసల పాలు చేసి పోలీస్ వ్యవస్థ వ్యవహ రించిన తీరుకు నిరసనగా వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



దేశంలోని వివిధ నగరాలనుంచి 400 మంది అఖిలభారత వైశ్య ఫెడరేషన్ సభ్యులు బీజింగ్ (చైనా)లో జరిగిన సమావేశానికి హాజరైన దృశ్యం

స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు14: దేశ 71వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు గవర్నర్ నరసింహన్ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర దినం అంకిత భావ జాప్రకమని, దేశ భక్తులత్యాగాల వల్లనే స్వాతంత్రం వచ్చిందని, దీని వల్లనే స్వేచ్ఛా ఫలితాలను అనుభవించే అవకాశం ఏర్పడిందన్నారు. స్వాతంత్ర పోరాట సమయంలోనే అహింసా, శాంతి, సౌభ్రాతృత్వం, సోదరభావం దేశ ప్రజలకు లభించిందని, జాతీ నిర్మాణం కోసం అందరం ప్రతిజ్ఞ బూనాల్సి ఉందన్నారు.

వారం - వర్జ్యం
15-8-2017 మంగళవారం
హేవళంబి నామ సంవత్సరం దక్షిణాయనం
శ్రావణమాసం కృష్ణపక్షం
అష్టమి ప.3.51
కృత్తిక రా.2.07
వ.మ. 2.54-4.22
రా.కా. మ.3.00-4.30

నవభారతం నిర్మిద్దాం

వర్గాల వారికి చేరేలా కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మన భవిష్యత్తు దిశగా సార్వభౌమత్వం, బాధ్యతలు బ్రిటిష్ సింహాసనం నుంచి భారత ప్రజలకు వచ్చాయన్నారు. మనదేశ స్వప్నం సాకారమైన వేళ మనపూర్వులు, స్వాతం త్ర్య సమరయోధులు కన్న కలలు నిజమైన రక్షణ కోసం దేశాన్ని సరికొత్తగా ఊహించుకుని రూపుదిద్దుకునే స్వేచ్ఛ మనకు లభించిందన్నారు. స్వేచ్ఛా భారతం కోసం కన్నటువంటి కలలు మూలం సాధారణమైన పల్లెల్లోనూ, మన పేదల అనగారిన వర్గాల వారి సంక్షేమం, వీటితో పాటు మన దేశ సర్వతో ముఖాభివృద్ధిలోనూ ఉందన్న విషయం అర్థం చేసుకోవడమే కీలక మన్నారు. కిత్తూరురాణి, చెన్నమ్మ, ఝాన్సీ రాణి, లక్ష్మీభాయి క్విట్ ఇండియా ఉద్యమంలో ప్రాణసమర్పన చేసిన మాతంగిహాజ్‌ల వంటి వీరాంగనల ఉదహరణలు అనేకం ఉన్నాయ న్నారు. దేశం కోసం ప్రాణాలు ఒడ్డిన సర్దార్ భగత్‌సింగ్, చంద్రశేఖర్ ఆజాద్, రామ్‌ప్రసాద్ బిస్మిల్, అశ్‌ఫాక్ ఉల్లాఖాన్, బిర్సా ముండాల వంటి వేలాది స్వాతంత్ర్య సమరయోధులను ఎన్నటికి మరవలేమన్నారు. స్వేచ్ఛ సంస్కరణల దిశగా సాగిన దేశ వ్యాప్త పోరాటం లో గాంధీజి ఒంటరిగా లేరన్నారు. మీరు రక్త తర్పణానికి సిద్ధం కండి నేను మీకోసం స్వతంత్రం తెస్తాను అని నేతాజి సుభాష్ చంద్రబోస్ ప్రజలను ఉత్తేజితులను చేశారన్నారు. ఆయన మాటలతో స్ఫూర్తిపొందిన భారతీయులు ఆయన నాయకత్వంలో స్వాతంత్ర్య పోరాటంలోకి దూకి సర్వస్వాన్ని దారపోశారన్నారు. జాతీయ సమైక్యత, సమగ్రత, క్రమశిక్షణ పూరిత జాతీయ వర్తనల ప్రాముఖ్యాన్ని సర్దార్‌పటేల్ మన హృదయాల్లో నాటారని చెప్పారు.
ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి సాయపడు తోందన్నారు. మనం వాటిని వినియోగించడం ద్వారా దేశాన్ని బహిరంగ మలమూత్ర విసర్జనకు తావు లేనిదిగా మార్చడానికే నన్నారు. ప్రభుత్వం సమాచార సాంకేతిక సదుపాయాలను విస్తరిస్తోం దని ఇది మనమంతా సద్వినియోయగం చేసుకో వడానికేనన్నారు.

SINGAM KUIL YELLOW MONDAY
Draw No:114 DrawDate on:14/08/17

SINGAM SERIES
1st Prize Rs.10.000/- S 739575
2nd Prize Rs.7.000/- 30342
3rd Prize Rs.3.500/-
00282 11211 25646 28091 36304
48486 54369 88590 89356 97367
4th Prize Rs.200/-
1836 2710 3169 5143 5593 6505 8210
8412 8757 9674
5th Prize Rs.100/-
1069 1618 4359 5009 5092 5230 5614
5762 6470 6500
6th Prize Rs.50/-
0114 1691 2705 3977 5470 7048 8797
0179 1710 2716 4090 5553 7495 8919
0336 1745 2985 4113 5710 7623 9016
0494 1925 3048 4173 5749 7840 9091
0645 2000 3053 4187 5953 7882 9093
0667 2004 3196 4325 6029 8113 9116
0807 2011 3278 4461 6036 8183 9223
1012 2043 3368 4605 6204 8231 9292
1041 2198 3377 5037 6216 8329 9547
1257 2467 3400 5099 6350 8342 9709
1260 2473 3476 5102 6475 8343
1430 2556 3752 5105 6699 8393
1524 2578 3757 5243 6794 8594
1644 2685 3911 5396 6861 8680
1685 2693 3948 5401 7043 8705

KUIL SERIES
1st Prize Rs.10.000/- K 891209
2nd Prize Rs.7.000/- 35314
3rd Prize Rs.3.500/-
00116 12592 15377 33348 43230
47855 63547 71217 72723 77228
4th Prize Rs.200/-
0502 0879 3790 6255 6478 6842 7975
8400 8585 8627
5th Prize Rs.100/-
0963 1137 3345 5574 5620 6792 7173
8180 8978 9422
6th Prize Rs.50/-
0198 1195 2164 3774 5530 7436 8373
0277 1207 2166 3873 5605 7437 8457
0350 1235 2406 3915 5651 7529 8779
0358 1328 2442 4008 5685 7599 8898
0381 1349 2502 4197 5686 7723 9020
0503 1553 2522 4221 5831 7962 9110
0763 1597 2615 4244 6223 8007 9370
0773 1674 2701 4284 6554 8011 9819
0778 1698 2770 4333 6614 8061 9916
0950 1711 2839 4421 6789 8092 9925
0956 1754 3154 4515 6912 8099
1065 1787 3361 4637 6981 8142
1102 2008 3520 4791 7096 8246
1109 2020 3611 4831 7265 8254
1143 2116 3634 5016 7376 8324

ROSA DEER ROYAL MONDAY
Draw No:114 DrawDate on:14/08/17

ROSA SERIES
1st Prize Rs.10,000/- R 474043
2nd Prize Rs.7.000/- 69103
3rd Prize Rs.3.500/-
07897 22466 25340 29939 38635
43064 65944 88536 91429 94291
4th Prize Rs.200/-
0229 1053 1219 2759 2879 3533 4248
4576 5845 6311
5th Prize Rs.100/-
0149 2007 2207 4750 5528 6446 6537
6784 7816 9918
6th Prize Rs.50/-
0160 1722 3405 4794 6189 7331 8579
0283 1822 3549 4815 6213 7497 8729
0483 1842 3598 4887 6225 7510 8839
0821 1867 3826 4951 6300 7523 9123
0897 1889 3840 5073 6411 7526 9161
0980 1916 3887 5173 6510 7677 9248
1097 2124 4014 5176 6585 7771 9287
1110 2307 4316 5214 6639 7782 9438
1254 2454 4419 5295 6670 7919 9611
1285 2465 4558 5309 6728 8024 9933
1363 2629 4718 5335 6868 8105
1477 2853 4736 5456 6882 8195
1587 2909 4739 5688 6896 8444
1631 2988 4770 6102 6978 8469
1683 3193 4771 6175 7211 8541

DEER SERIES
1st Prize Rs.10.000/- D 279349
2nd Prize Rs.7.000/- 84831
3rd Prize Rs.3.500/-
02108 03013 16843 38683 41821
76314 80340 85446 87609 93539
4th Prize Rs.200/-
0385 0854 2355 3811 3827 3830 4278
6408 6672 6832
5th Prize Rs.100/-
0616 1648 1750 1761 3240 4200 6066
7472 7768 8887
6th Prize Rs.50/-
0050 2231 3627 4896 5759 7116 8826
0127 2492 3691 4998 5768 7216 8830
0264 2521 3808 5091 5875 7233 9038
0432 2540 3890 5191 5971 7360 9190
0789 2713 3896 5213 5998 7607 9227
0829 2736 4081 5277 6385 7719 9337
0885 2891 4119 5319 6493 7751 9401
1040 2897 4185 5344 6586 7787 9513
1191 3018 4193 5393 6596 7807 9931
1200 3106 4198 5408 6626 7868 9977
1305 3181 4260 5506 6632 7983
1338 3328 4363 5532 6806 8152
1637 3373 4439 5561 6822 8531
1826 3554 4482 5697 6920 8533
2014 3577 4675 5715 6974 8626

THANGAM NALLANERAM LUCK MONDAY
Draw No:114 DrawDate on:14/08/17

THANGAM SERIES
1st Prize Rs.10.000/- T 325925
2nd Prize Rs.7.000/- 31684
3rd Prize Rs.3.500/-
14781 21418 24118 28442 37450
56040 57812 79165 84964 98042
4th Prize Rs.200/-
0388 0393 1837 2443 3410 3783 6181
6326 8409 8577
5th Prize Rs.100/-
0135 0258 0525 0652 0902 3121 4021
4100 4251 6127
6th Prize Rs.50/-
0009 2017 3422 4757 6239 7671 9108
0123 2196 3447 4916 6426 7756 9130
0260 2324 3517 5220 6465 7821 9196
0298 2430 3618 5267 6613 7867 9300
0326 2499 3681 5365 6812 8082 9382
0583 2674 3695 5480 6851 8186 9565
0697 2706 3725 5499 7084 8241 9782
0982 2748 4136 5640 7108 8266 9811
1018 2869 4152 5712 7272 8415 9962
1316 2904 4182 5808 7303 8506 9963
1332 3007 4304 5889 7352 8699
1428 3153 4340 6016 7490 8731
1432 3260 4351 6037 7512 8795
1434 3319 4511 6141 7560 8881
1956 3356 4745 6176 7622 9007

NALLANERAM SERIES
1st prize Rs.10.000/- N 596248
2nd Prize Rs.7.000/- 49474
3rd Prize Rs.3.500/-
08410 09006 17392 19135 31245
32139 64605 66446 79249 95700
4th Prize Rs.200/-
0407 3574 4263 4613 6022 7095 7717
7942 9456 9543
5th Prize Rs.100/-
0334 2798 3443 3932 4623 6557 6818
8492 8510 9095
6th Prize Rs.50/-
0236 1705 3177 4848 6179 7517 8876
0314 1755 3317 4883 6227 7539 8936
0409 1810 3379 4961 6264 7791 8963
0424 1942 3551 4992 6438 7880 9083
0536 2120 3565 5167 6531 7892 9164
0598 2271 3567 5270 6748 7896 9188
0625 2345 3730 5383 6770 8122 9341
0883 2508 3743 5478 6939 8137 9436
1023 2539 3850 5505 6962 8321 9651
1030 2548 4210 5792 6966 8424 9882
1100 2591 4297 5994 7226 8441
1134 2655 4428 6104 7289 8459
1343 2719 4495 6128 7428 8548
1410 2790 4630 6163 7483 8605
1483 2824 4779 6171 7487 8785

KUMARAN VISHNU SUN MONDAY
Draw No:114 DrawDate on:14/08/17

KUMARAN SERIES
1st prize Rs.10.000/- K 246153
2nd Prize Rs.7.000/- 29063
3rd Prize Rs.3.500/-
05573 10895 14940 18521 43588
47734 65670 81284 87918 94932
4th Prize Rs.200/-
0084 1708 3392 4116 4437 5197 5628
8760 9239 9390
5th Prize Rs.100/-
1897 3336 3527 4003 4733 6098 6284
7575 8027 8534
6th Prize Rs.50/-
0100 1165 3483 5320 6951 8283 9587
0133 1185 3612 5322 6961 8317 9600
0157 1297 3916 5363 6982 8589 9677
0170 1613 3921 5557 7042 8620 9718
0213 1709 4052 5658 7237 8763 9726
0290 1781 4086 5727 7532 8891 9845
0322 1928 4102 5804 7594 9042 9861
0390 2257 4140 6129 7617 9193 9896
0484 2392 4268 6192 7690 9256 9921
0533 2396 4625 6401 7806 9262 9950
0647 2751 4663 6423 7978 9316
0835 2763 4914 6437 8009 9339
0840 2923 4934 6687 8146 9344
0915 3263 5003 6730 8243 9411
1047 3274 5293 6840 8282 9498

VISHNU SERIES
1st prize Rs.10.000/- V 122008
2nd Prize Rs.7.000/- 10471
3rd Prize Rs.3.500/-
12394 26095 32069 34684 40775
41662 48793 54782 74653 95715
4th Prize Rs.200/-
1878 1896 4939 5476 5859 6242 7131
7456 8289 8456
5th Prize Rs.100/-
0549 3485 5433 6203 6906 7829 8263
8413 9234 9698
6th Prize Rs.50/-
0176 2184 4138 5485 6568 7819 9233
0205 2314 4158 5571 6737 7823 9323
0285 2319 4175 5649 6805 7836 9450
0572 2555 4312 5679 6854 7915 9679
0687 2740 4353 5707 6900 8030 9693
0705 2850 4396 5742 6948 8325 9702
0856 3664 4499 5795 7061 8356 9803
1056 3669 4597 5883 7251 8380 9818
1170 3692 4773 5985 7318 8417 9852
1206 3784 4888 6101 7358 8475 9897
1342 3839 5084 6132 7430 8600
1357 3845 5162 6177 7491 8674
1462 3959 5252 6327 7561 9022
1607 4062 5302 6450 7610 9213
1903 4075 5338 6512 7777 9229

పోలవరం పనులను సవాల్‌గా తీసుకోవాలి

అలసత్వం వహించే సిబ్బందిపై కఠిన చర్యలకు వెనకాడవద్దు: సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు14 ప్రభాతవార్త: పోలవరం ప్రాజెక్టుకు సంబందించి పూర్తయిన పనుల మేరకు కాంట్రాక్టర్లకు బిల్లుల చెల్లింపు జరపాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం తన నివాసంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనుల్లో పురోగతిపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. పనుల విషయంలో అలసత్వాన్ని అస్సలు సహించనని ఆయన అధికారులు, కాంట్రాక్టర్లను ఉద్దేశించి చెప్పారు. నిర్దేశిత లక్ష్యాలకు అనుగుణంగా పనులు జరగాలని అన్నారు. ప్రణాళిక ప్రకారం పనులు సాగితేనే చెప్పిన సమయంలోగా పోలవరం ప్రాజెక్టు నుంచి గ్రావిటీతో నీళ్లు ఇవ్వగలుగుతామని చెప్పారు. పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించే సిబ్బంది విషయంలో కఠిన చర్యలు తీసుకోవాడనికి వెనకాడవద్దని చెప్పారు. పోలవరం పనులను సవాల్‌గా తీసుకుని పూర్తి చేయడంలో ఇంజనీర్ల సమర్థత బయటపడుతుందని అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, అధికారులు పాల్గొన్నారు.

నిర్మాణ బాధ్యతలు

అంతేకాక మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జలసిరులకు హారతి ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారన్నారు. దేశంలో జాతీయ ప్రాజెక్టులు 16 నిర్మాణం జరుగుతుంటే, ఏ ప్రాజెక్టు కూడా పోలవరం అంత వేగంగా నిర్మాణం జరగట్లేదని, మూడేళ్ళల్లో 3,600 కోట్లు ఖర్చుచేశామని మంత్రి వివరించారు. హుకుంసింగ్ ఆధ్వర్యంలో పార్లమెంటరీ వాటర్ రిసోర్స్ కమిటీ దేశంలోని అన్ని ప్రాజెక్టులను పరిశీస్తున్నారని, వారు ఆప్రక్రియలో భాగంగానే పోలవరాన్ని పరిశీలించ డానికి రాష్ట్రానికి వస్తుంటే, దానిపై కెవిపి రామచంద్రరావు వక్రీకరించి ఆ కమిటీ పోలవరంలో జరిగిన అవినీతిని పరిశీలించడానికి ఎంక్వైరీకి వస్తుందని చెబుతున్నారని దుయ్యబట్టారు.

రాజకీయ సన్యాసం తీసుకుంటే రాష్టానికి ఇబ్బందిలేదు:
రాజ్యసభకు రెండు సార్లు నామినేట్ అయిన కెవిపి రాజకీయ సన్యాసం తీసుకుంటే రాష్ట్రానికి వచ్చిన ఇబ్బంది ఏమీ లేదని వ్యంగ్యంగా మంత్రి ఉమా ఎత్తి పొడిచారు. కాంగ్రెస్‌లో వుండి జగన్‌కు అనుకూలంగా పనిచేస్తున్న కెవిపి ఏ రోజూ జనంలోకి వెళ్లి పోటీచేయలేదని అటువంటి కెవిపి రాజకీయ సన్యాసం తీసుకుంటే రాష్ట్రానికి ఏమీ ఇబ్బంది లేదని మంత్రి అన్నారు.

ముద్రగడపై నిర్బంధం ఎత్తివేయాలి

పిసిసి చీఫ్ రఘువీరా

విజయవాడ, ఆగస్టు14 ప్రభాతవార్త: కాపుల రిజర్వేషన్లపై చంద్రబాబుది మోసపూరిత విదానమని ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్ రఘువీరారెడ్డి విమర్శించారు. సోమవారం విడుదల చేసిన ఒ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నంద్యాల ఉప ఎన్నికలు, ముద్రగడ పద్మనాభం పాదయాత్ర నేపధ్యంలో కాపులను ప్రభావితం చేసేందుకు ప్రభుత్వం మరో వంచనకు దిగిందని ఆయన ధ్వజమెత్తారు. మంజునాథ్ కమిషన్ నివేదిక ఏమైంది..? కమిషన్ ఎటువంటి సిఫార్సులు చేసిందో ప్రజలకు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఏ ప్రతిపాదికన చంద్రబాబు ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని ప్రశ్నించారు. మంజునాథ్ కమిషన్ నివేదిక రాకుండానే కాపులకు విద్యా, ఉద్యోగాలల్లో రిజర్వేషన్ అని చంద్రబాబు చెప్పడం కాపులను మరోసారి మోసం చేయడమే నని మండిపడ్డారు. మంజునాథ్ కమిషన్ నివేదిక ఎప్పటిలోగా పూర్తి అవు తుందో స్పష్టంచేయాలని కోరారు. కాపుల రిజర్వేషన్ అంశంపై బీజేపీ, ఎన్‌డీఏ తన అభిప్రాయం స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. గత మూడేళ్లుగా కాపులకు తెలుగుదేశం ప్రభుత్వం చేసింది ఏమీలేదన్నారు. ముద్రగడ పద్మనాభంపై నిర్బంధం ఎత్తివేయాలని రఘువీరారెడ్డి డిమాండ్ చేశారు.

కట్టుబడి ఉన్నాం

భవనాన్ని నిర్మిస్తామని, వీలైనంత త్వరలో కాపు రిజర్వేషన్ల సమస్య పరిష్కారిస్తామన్నారు. కాపులను అన్ని విధాలుగా ఆదుకుంటామని ఈ సందర్భంగా చంద్రబాబు భరోసా ఇచ్చారు. పేదలు ఏ సామాజికవర్గంలో ఉన్నా తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని, విభజనతో రాష్ట్రం చాలా నష్టపోయిందన్నారు. హైదరాబాద్‌ను పదేళ్ల పాటు ఉమ్మడి రాజధానిగా ప్రకటించినా మన రాష్ట్రం నుంచే పాలన కొనసాగించాలన్న ఉద్దేశంతోనే అమరావతికి వచ్చేశామని చెప్పారు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులున్నా సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని అన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న అన్ని హామీలను నెరవేర్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తూనే ఉన్నామని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. కొందరు బీసీలను రెచ్చగొట్టి వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు. అలాంటి వారి మాటలను నమ్మొద్దు. కాపులు ఆర్థిక, ఉద్యోగ, విద్యాపరంగా వృద్ధి చెందేందుకు ఎంత చేయాలో..అంతా చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. వీలైనంత త్వరలోనే రిజర్వేషన్ల సమస్యకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. నోరు పారేసుకుంటే విశ్వసనీయత రాదు, నా బాధ్యత గురించి ఎవరూ చెప్పాల్సిన అవసరంలేదని కాపు రిజర్వేషన్లపై జగన్ టీడీపీని విమర్శించడం సిగ్గుచేటు అన్నారు. వైసీపీ ఎన్నికల మేనిఫెస్టోలో కాపు రిజర్వేషన్లను ప్రస్తావించలేదు. వైసీపీ ప్లీనరీలోనూ కాపుల రిజర్వేషన్ల ఊసేలేదు అని చంద్రబాబు ఆరోపించారు. ఉరి తీయాలంటూ నోటికి ఎంత వస్తే అంత మాట్లాడుతున్నారని ప్రతిపక్షనేత జగన్‌పై మరోసారి సీఎం చంద్రబాబు విరుసుకుపడ్డారు. రాజకీయ అనుభవం అంతలేదు వారి జీవితం, 30రోజుల్లో ఇందిర ప్రభుత్వం మెడలు వంచిన ఘనత నాది. 40ఏళ్లుగా నిర్మించుకున్న వ్యక్తిత్వాన్ని దెబ్బతీయటం జగన్ తరంకాదన్నారు. ఏపీ తలెత్తుకునేలా అగ్రస్థానంలో నిలపడమే నా లక్ష్యమని, ఇలాంటి ఉన్మాదపు మాటలను తాను పట్టించుకోను అని చంద్రబాబు అన్నారు. జగన్ లాంటి నాయకులను ఎప్పుడూ చూడలేదని, ఆయన తండ్రి వైఎస్ కూడా జగన్‌ను భరించలేకపోయారని, విమర్శల పేరుతో ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకోనని చంద్రబాబు హెచ్చరించారు.
హోంమంత్రి చినరాజప్ప మాట్లాడుతూ కాపులను బీసీల్లో చేర్చడం టీడీతోనే సాధ్యమని స్పష్టం చేశారు. కాపులను బీసీల్లో చేర్చడమే సిఎం చంద్రబాబు ప్రధాన ఆశయమని, కాపుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నామని ఆయన అన్నారు. స్వలాభం కోసం కొందరు కాపులను రెచ్చగొడుతున్నారని ఆయన ఆరోపించారు. కాపులకు మేలు చేసింది తెలుగుదేశం ప్రభుత్వమేనని చినరాజప్ప పేర్కొన్నారు. కాపులకు రాజకీయ రిజర్వేషన్లు వద్దని, విద్య, ఉద్యోగాల్లోనే రిజర్వేషన్లు కావాలని సీఎంను కోరతామన్నారు. ఓ రాజకీయ పార్టీ చేతిలో ముద్రగడ కీలుబొమ్మ అని ఎద్దేవా చేశారు. ఈ ఏడాదిలోనే రిజర్వేషన్లు సాధిస్తామని చినరాజప్ప మరోసారి స్పష్టం చేశారు. పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ మాట్లాడుతూ కాపులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని ఇప్పటికే కొన్ని హామీలు అమలు చేశామన్నారు. కాపుల రిజర్వేషన్ సమస్య 1951నుండి ఉందన్నారు. న్యాయపరమైన ఇబ్బందులులేకుండా రిజర్వేషన్ ఇవ్వడానికి సీఎం చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారన్నారు. బీసీ కమిషన్ నివేదిక త్వరలోనే రాబోతుందని, రిజర్వేషన్ కోరిక త్వరలోనే నెరవేరబోతుం దన్నారు. విద్యుత్‌శాఖ మంత్రి కళా వెంకట్రావ్ మాట్లాడుతూ సమాజం కులం కోసం పనిచేయ్యాలంటే వ్యక్తిగత లాభాలు వదుకోవాలని అన్నారు. రాజకీయ లాభం కోసం ముద్రగడ ఉద్యమం అంటూ హడావిడి చేస్తున్నారని విమర్శంచారు. వ్యక్తిగత స్వార్థం చూసుకునే ముద్రగడ వంటి వారివల్ల కాపులకు న్యాయం జరగదన్నారు. రాజకీయాల కోసం వైఎస్ కాపులను వాడుకున్నారని, 2004లో ముద్రగడ వైఎస్‌ని ఎందుకు అడగలేదని ప్రశ్నించారు.
జగన్ కనీసం మ్యానిఫెస్టోలో కూడా పెట్టలేదని, జగన్,బోత్సలతో కలిసి ముద్రగడ రాజకీయాలు చేస్తున్నాడని అన్నారు. కాపులకు రాజకీయంగా చంద్రబాబు అనేక అవకాశాలు ఇచ్చి గౌరవించారని తెలిపారు. రిజర్వేషన్ కూడా చంద్రబాబు చ్చి తీరతారని, రాజకీయంగా రిజర్వేషన్లు వద్దు విద్యా ఉద్యోగాల్లో రిజర్వేషన్ కావాలని కాపు నేతలు అడుగుతున్నారన్నారు. ఈ నిర్ణయం చాలా మంచిదని బీసీలకు కూడా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. రాజకీయంగా కాపులకు అన్యాయం జరగకుండా నేను చూసుకుంటానని నేనున్నంత వరకు కాపులకు అన్యాయం జరగనివ్వనని తెలిపారు. కాపులకు అన్యాయం చేస్తే వాళ్ళు ఊరుకోరని కొంతమంది కావాలనే బీసీలను రెచ్చగొడుతున్నారన్నారు. బీసీలకు ఎలాంటి అన్యాయం జరగకుండా కాపులను చేరుస్తామని, బిసిలు భయపడాల్సిన అవసరం లేదన్నారు. ఈ సమావేశంలో తోట నర్సింహం, అవంత శ్రీనివాస్, ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎమ్మెల్సేలు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

సిఎం సమక్షంలో కాపు కమిషన్ చైర్మన్‌కు అవమానం
ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామానుజయ పట్ల హోంమత్రి చినరాజప్ప అనుచితంగా వ్యవహరిం చడంతో కలకలం రేపింది. సమావేశంలో రామానుజయ మాట్లాడుతుండగా హోంమంత్రి హఠాత్తుగా ఆయన వద్ద నుంచి మైక్ లాక్కున్నారు. ఒక్కసారిగా చిన్న రాజప్ప వ్యవహరించడంతో రామానుజయతో పాటు అక్కడనున్నవారు ఆశ్చర్యపోయారు.

హైదరాబాద్‌లో మరో డ్రగ్స్ రాకెట్ గుట్టురట్టు

- నైజీరియన్‌సహా ముగ్గురి అరెస్టు - భారీగా మాదకద్రవ్యాలు స్వాధీనం

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో మరో డ్రగ్స్ మాఫియా గుట్టురట్టయింది. ఓ నైజీరియన్ నేతృత్వంలో కొనసాగుతున్న ఈ ముఠాను రాచకొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా మొత్తంనలుగురు అరెస్టవగా వీరివద్ద నుంచి పెద్దమొత్తంలో పలురకాల మాదక ద్రవ్యాలను, నగదును స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ పోలీసుకమిషనర్ మహేష్ భగవత్ దీనికి సంబంధించిన వివరాలను సోమవారం మీడియాకు వెల్లడించారు. నైజీరియాకు చెందిన అజా గాబ్రియల్ ఒగ్బేనా (26) స్టూడెంట్ వీసాపై 2014లో హైదరాబాద్‌కు వచ్చి నిజాం కాలేజిలో డిగ్రీలో చేరాడు. అయితే చెడు సావాసాల కారణంగా మధ్యలోనే చదువు మానేసి నగరంలోనేవున్న తన దేశానికి చెందిన ఇంకొందరితో సావాసం చేశాడు. ఈ క్రమంలోనే వ్యసనాలకులోనై మాదకద్రవ్యాలకు అలవాటు పడి వాటి అమ్మకాలకు శ్రీకారంచుట్టాడు. ఈ నేపథ్యంలోనే గత మార్చి 10న మారేడ్‌పల్లి పోలీసులు గాబ్రియల్‌ను అరెస్టుచేసి పెద్దఎత్తున మాదకద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. దీని తరువాత నెల రోజులకు గాబ్రియల్ బెయిలుపై విడుదలై నగర శివార్లలోని యాప్రాల్‌లో ఉంటున్న తన ప్రియురాలు నైజీరియాకు చెందిన ఒగున్‌ఫోవోరాఇంట్లో ఉండసాగాడు. అనంతరం అక్కడి నుంచే మళ్లీ మాదకద్రవ్యాల విక్రయాలకు పాల్పడసాగాడు. ముంబాయి, గోవా, పూణే, ఢిల్లీ నుంచి పలురకాల మాదకద్రవ్యాలను హైదరాబాద్‌కు తెప్పించి ఇక్కడి పబ్‌లలో దానిని సరఫరాచేసేవాడు. ఈ క్రమంలో నైజీరియాకు చెందిన కాస్మస్, హెన్రీ, జాన్ అనే వ్యక్తులు గాబ్రియల్‌కు సహకరించేవారు. వీరంతా నగర శివార్లలోని హైదర్షాకోట్‌లో గల సన్‌సిటీలో ఉంటున్నారు. మాదకద్రవ్యాల వ్యాపారంలో మంచి లాభాలు ఉండడంతో ఇదే వృత్తిలో కొనసాగాలని నిర్ణయించిన గాబ్రియల్ ఇందుకుగానూ తనకు నమ్మకంగా ఉండేవారిని ఎంపిక చేయాలని నిర్ణయించుకున్నాడు. అనంతరం రాజేంద్రనగర్‌లోని అత్తాపూర్‌లో ఉంటున్న అంకిత్ పాండే (28), ఇసిఐఎల్‌లో ఉంటున్న నూక నవ్యంత్ (23), కెపిహెచ్‌బిలో ఉంటున్న గణపత్‌రెడ్డి (24), మాదాపూర్‌లో ఉంటున్న పవన్‌కుమార్‌రెడ్డిని తన ఏజెంట్లుగా ఎంచుకున్నాడు. వీరంతా చదువులను మధ్యలోనే మానేసి చెడుసావాసాలకు లోనైనవారు కావడం గమనార్హం. ఇలా వీరంతా గడచిననాలుగు నెలలుగా హైదరాబాద్ కేంద్రంగా మాదకద్రవ్యాల వ్యాపారాన్ని కొనసాగిస్తున్నారు. నగరంలోని పబ్‌లు, ఈవెంట్లు, ఇతర పార్టీలలో మాదక ద్రవ్యాల అలవాటున్న వారికివీరు కొకైన్, ఎంప్టెటమైన్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి, చంగా, హాషిస్, గంజాయి తదితర మాదకద్రవ్యాలను వీలునుబట్టి అధిక ధరలకు అందించేవారు. ఇందులో కొకైన్, ఎల్ఎస్‌డిలకు మంచి డిమాండ్ ఉండడంతో వీటిద్వారా ఈముఠాదండిగా లాభాలు గడించింది. ఈ ముఠా కొన్నిసార్లు సంయుక్తంగా మాదకద్రవ్యాల విక్రయాల్లో పాల్గొంటుండగా ఇంకొన్నిసార్లు ఎవరికివారుగా అమ్మకాలు చేసేవారు. ఇదే సమయంలో విదేశాల నుంచి మాదకద్రవ్యాల దిగుమతికోసం 'అల్ఫాబే వెబ్‌సైట్' అనేదానినివాడేవారు. ఈ వెబ్‌సైట్‌ద్వారా ఈ ముఠా నైజీరియాతోపాటు పలు ఇతర దేశాల నుంచి తమకు కావాల్సిన మాదకద్రవ్యాలను ఆన్‌లైన్‌లో డబ్బులు చెల్లించి వారం నుంచి 15 రోజుల వ్యవధిలో ఇండియాలోని ఏ ప్రాంతానికైనా తెప్పించుకునేవారు. ఆన్‌లైన్‌లో మాదక ద్రవ్యాల కొనుగోలుకోసం ఈ ముఠా విదేశాలకు చెందిన సెల్‌ఫోన్లను, పెటిఎం నంబర్లను వాడేవారు. ఈ ముఠాపై నిఘా ఉంచిన రాచకొండ ఎస్ఒటి పోలీసులు ఆదివారం దాడిచేసి ఐదుగురిలో పవన్‌కుమార్‌రెడ్డి మినహా మిగతా వారిని పట్టుకున్నారు. వీరి వద్ద నుంచి .5 గ్రాముల కొకైన్ .65 గ్రాముల హాషిష్, 450 ఎంప్టెటమైన్ మాత్రలు, 450 గ్రాముల ఎండిఎంఎ మాత్రలు, 60 గ్రాముల ఎల్ఎస్‌డి, .35 గ్రాముల చంగా మాత్రలు, 60గ్రాముల నాణ్యమైన గంజాయి, ఆరు సెల్‌ఫోన్లు, ఒక లాప్‌టాప్, 40 వేల రూపాయల నగదును స్వాధీనం చేసుకున్నారు. వీరిపై ఎన్‌డిపిఎస్ చట్టంతోపాటు ఐపిసిలోని మరికొన్ని సెక్షన్లకింద కేసులు నమోదు చేశారు. గాబ్రియల్ ముఠా అరెస్టు తర్వాత పరారీలోవున్న ఇతర నైజీరియన్లు, వారి సహచరులైన హైదరాబాద్ వాసులకోసం రాచకొండ పోలీసులు గాలింపు చేపట్టారు. ఈ సమావేశంలో రాచకొండ జాయింట్ పోలీసు కమిషనర్ తరుణ్‌జోషి, ఎల్‌బినగర్ డిసిపి వెంకటేశ్వరరావు, సిసిఎస్ డిసిపి జానకీ ధరావత్ తదితరులు పాల్గొన్నారు.



సోమవారం హైదరాబాద్‌లో మీడియాకు డ్రగ్స్ మాఫియా ముఠా గురించి వెల్లడిస్తున్న రాచకొండ పోలీసు కమిషనర్ మహేష్ భగవత్, ఇతర పోలీసు అధికారులు

పోలీసులకు సేవా పతకాలు ప్రకటించిన కేంద్రం

విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త: విధి నిర్వహణలో అంకితభావం, కఠోర శ్రమతో పనిచేస్తున్న రెండు తెలుగు రాష్ట్రాల పలువురు పోలీస్ అధికారులకు, సిబ్బందికి కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని సోమవారం సేవా పతకాలు ప్రకటించింది. వివరాల్లోకి వెళితే తెలంగాణాకు 16సేవా పతకాలు దక్కగా, ఆంధ్రప్రదేశ్‌కు ఏకంగా 67సేవా పతకాలు లభించాయి. ఏపీ సేవా పతకాల్లో 52పోలీసు శౌర్య పతకాలు, 3 రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలు, 12అత్యుత్తమ సేవా పతకాలు ఉన్నాయి. ఏపీ నుంచి ఏసీబీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీ నాయక్, కర్నూలు ఏఎస్పీ దొడ్లా నరహర, విజయనగరం ఏఎస్ఐ కొటూరి ప్రసాద్‌రావులకు రాష్ట్రపతి విశిష్ట సేవా పతకాలను కేంద్రం ప్రకటించింది.

నకిలీ సర్టిఫికెట్ల ముఠాకు

పోలీసుల చెక్

నలుగురు నిందితుల అరెస్టు

విజయవాడ క్రైం, ఆగస్టు 14, ప్రభాతవార్త: విజయవాడ నగరంలో నకిలీ సర్టిఫికెట్లు ముద్రిస్తున్న ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. టెన్త్, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ సర్టిఫికెట్లను వారు ముద్రిస్తునట్లు పోలీసులు గుర్తించారు. కీలక నిందితుల్లో ఒక బిఇడి కాలేజి ప్రిన్సిపాల్, హైస్కూల్ హెడ్‌మాస్టర్ కూడా వున్నట్లు పోలీసులు తెలిపారు. నలుగురు నిందితులను అరెస్టు చేసి వారి వద్ద నుండి 170 యూనివర్శిటీల స్టాంపులు, 430సర్టిఫికెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నకిలీ దందాలో ఇంకా ఎవరెవరు వున్నారు, ఎంతమంది వీరి చేతిలో మోసపోయారు, వీరికి ఎవరెవరితో సంబంధాలున్నాయని పోలీసులు ఆరా తీస్తున్నారు.

వరుస సెలవులతో జనం కష్టాలు రెట్టింపు

ఎటిఎంలు ఖాళీ, నేడు నగదుకు మరింత కటకట

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: నగరంలో పలు ఎటిఎంలు మూతపడ్డాయి. బ్యాంకులకు వరుస సెలవులు రావడంతో నగదుకోసం ప్రజలు నానా అవస్థలు పడ్డారు. బ్యాంకర్లతీరుపై అసహనం వ్యక్తంచేస్తున్నారు. డబ్బులు డ్రా చేసుకోవడం కోసం ఏటీఎం కేంద్రానికి వెళ్తే 'క్యాష్ ఈజ్ నాట్ అవైలబుల్..ప్లీజ్ విజిట్ నియర్ బై స్టేట్ బ్యాంక్ ఏటీఎం' అన్న ఆంగ్ల అక్షరాలు ఏటీఎం మిషన్‌పై కనిపిస్తోంది. ఇందుకు వరుసగా నాలుగు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రావడమే కారణమని తెలిసింది. ఈ విషయం తెలిసిన కొంతమంది మాత్రం ముందస్తు అవసరాలకు సరిపడ ఏటిఎంల ఉంచి నగదు డ్రా చేశారు. దీంతో ఏటిఎంలన్నీ ఒక్కసారిగా ఖాళీ అయిపోయాయి. ఏజెన్సీలు, బ్యాంకు అధికారులు తిరిగి నగదు నింపకుండా 'నో క్యాష్' బోర్డులు తగిలించి చేతులు దులుపుకున్నారు. కొన్ని ఏటీఎంల్లో బ్యాంకు అధికారులు నగదు ఉంచడమే విస్మరిస్తున్నారు. పలు ఏటీఎం కేంద్రాల్లో 'నాట్ వర్కింగ్, నో సర్వీస్' అని బోర్డులు కనిపించాయి. నగరంలో వివిధ బ్యాంకులకు సుమారు నాలుగువేలపైగా ఏటీఎంలు నిర్వహిస్తున్నారు. కొన్ని ఏటీఎంలలో మామూలు రోజుల్లోనూ డబ్బులు రావడంలేదు. ఇక సెలవులొస్తే మరీ నరకంగా మారింది. దీంతో ఇంటి అవసరాలకు కూడా డబ్బు దొరకడంలేదు. సోమవారం ఎస్‌బిఐ, బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, బ్యాంక్ బరోడా, సిండికేట్ బ్యాంక్, బ్యాంక్ మహారాష్ట్ర తదితర బ్యాంకుల ఏటిఎంల్లో చాలా వరకు డబ్బులు లేవు. కొన్ని చోట్ల షట్టర్లు వేసేశారు. బ్యాంకులకు వరుస సెలవులతో ఏటిఎంల్లో డబ్బులు లేవన్న విషయం తెలియక పలువురు ఏటిఎంలకు వెళ్లి, నిరాశతో వెనుతిరిగారు. నగరానికి అత్యావసర పనుల కోసం ఇతర ప్రాంతాల నుంచి వచ్చినవారు కూడా ఉసూరుమంటూ వెళ్లిపోయారు. ఒకప్పుడు చేతిలో ఏటీఎం కార్డు ఉంటే..జేబులో డబ్బుందన్న భరోసా ఉండేది. ఇప్పుడు చేతిలో డబ్బు ఉంటేగానీ బయటకు వెళ్లలేని స్థితి. మరోవైపు డబ్బులు లేని ఏటీఎంల షటర్లు క్లోజ్ చేయకుండా తెరచి వుంచడంతో అందులో క్యాష్ ఉండొచ్చని భావించి తీరా అందులోని ఏటీఎంలో నో క్యాష్ లేదని తెలియడంతో నిరసన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కూడా బ్యాంకులకు సెలవుదినం కావడం వల్ల డబ్బులకు మరింత కటకట ఏర్పడుతుందని భావిస్తున్నారు.




ఇందిరాపార్కు చౌరస్తాలో క్యాష్ కోసం ఎటిఎంకు వచ్చిన యువతులు

తెలంగాణ పోలీసు అధికారులకు

స్వాతంత్ర్య దినోత్సవ అవార్డులు

పౌర సరఫరాల కమిషనర్ ఆనంద్, మెట్రో రైల్ అదనపు డిసిపి బాలకృష్ణలకు పిపిఎం, 11 మంది ఇతర అధికారులకు ఐపిఎంల ప్రకటన





పౌర సరఫరాల కమిషనర్ ఆనంద్, మెట్రో రైల్ ప్రాజెక్టులో అదనపు డిసిపి బాలకృష్ణ, ఎసిపి నర్సయ్య



డిఎస్‌పి జగదీశ్వర్‌రెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కేంద్రం ప్రకటించే రాష్ట్రపతి పోలీసు పతకం, ఇండియన్ పోలీసు మెడల్స్ (ఐపిఎం)కు ఈసారి రాష్ట్రం నుంచి 13 మంది ఎంపికయ్యారు. ఇందులో ప్రతిష్టాత్మకమైన రాష్ట్రపతి పోలీసు పతకం (పిపిఎం) పౌర సరఫరాల కమిషనర్ సి.వి ఆనంద్, మెట్రో రైల్ ప్రాజెక్టులో అదనపు డిసిపిగా ఉన్న ఎ.బాలకృష్ణలకు దక్కాయి. ఐపిఎం అవార్డులకు ఎంపికైన వారిలో చిక్కడపల్లిలో ఎసిపి జోగుల నర్సయ్య, మహబూబ్‌నగర్ ఎసిబిలో డిఎస్‌పిగా ఉన్న మిర్యాల ప్రభాకర్, నిఘా విభాగంలో డిఎస్‌పిగా ఉన్న ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, పేట్లాబుర్జులోని పోలీసు శిక్షణా కాలేజీలో వున్న పాక గిరిరాజు, నిఘా విభాగంలోని సిఐ సెల్‌లో ఉన్న రాజేశ్వరిలక్ష్మీ, గ్రేహౌండ్స్‌లో వున్న పి.భూపాల్‌రెడ్డి, కరీంనగర్ ప్రత్యేక పోలీసు విభాగంలో ఎస్ఐగా ఉన్న ప్రభాకర్, వరంగల్ సిటీలో ఎఎస్ఐగా ఉన్న బి.మహేందర్, నిఘా విభాగంలోని హెడ్‌కానిస్టేబుల్ రఘుపతిరావు, అంబర్‌పేట సిపిఎల్‌లోని హెడ్‌కానిస్టేబుల్ మహమ్మద్ ఖైరుద్దీన్, సిఐ సెల్ హెడ్‌కానిస్టేబుల్ జీవానందం ఉన్నారు. వీరు ఈ అవార్డులను వచ్చే ఏడాది జరిగే గణతంత్ర దినోత్సవనాడు పరేడ్‌గ్రౌండ్స్‌లో జరిగే వేడుకల సమయంలో సిఎం చేతులమీదుగా అందుకుంటారు.

సివి ఆనంద్‌కు రాష్ట్ర ప్రభుత్వ సత్కారం

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: పౌరసరఫరాల శాఖ కమిషనర్ సివి ఆనంద్‌కు అపూర్వ గౌరవం లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ సత్కారం లభించనుంది. రాష్ట్రపతి పోలీసు మెడల్ కు ఎంపికైన ఐపిఎస్ అధికారి సివి ఆనంద్‌కు రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి సన్మానం లభిస్తోంది. గాడి తప్పిన ప్రజా పంపిణీ వ్యవస్థను చక్కదిద్ది గాడిలో పెట్టడానికి పౌరసరఫరాల కమిషనర్‌గా సివి ఆనంద్ గత ఏడాది కాలంలో చేపట్టిన కార్యక్రమాలకు గుర్తింపుగా ఆయనకు సత్కారం లభిస్తోంది. అవినీతికి మారుపేరైన పౌరసరఫరాల శాఖలో అనేక సంస్కరణలు తెచ్చి సివి ఆనంద్ శాఖ రూపు రేఖలనే మార్చారు. ఆయన చేపట్టిన సంస్కరణల ఫలితంగా ఏడాది కాలంలో పౌరసరఫరాల శాఖలో రూ.900 కోట్లు ఆదా అయ్యిందని అధికార వర్గాలు తెలిపాయి. ప్రజా పంపిణీ వ్యవస్థలో ఈ పాస్ విధానంతో పాటు పోర్టబిలిటి ప్రవేశపెట్టడం, అక్రమ రేషన్ బియ్యం కట్టడి, సిఎంఆర్ రాబట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఆయనకు మంచి పేరు తెచ్చిపెట్టాయి. ఆయన సేవలకు గుర్తింపుగా రాష్ట్రపతి పోలీసు మెడల్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వ సత్కారం లభిస్తోంది.

తెలంగాణకు తాగునీటిని విడుదల చేయాలని

కర్ణాటక సిఎంకు ఉత్తమ్ లేఖ

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: తెలంగాణ ప్రజలు తీవ్రనీటిఎద్దడిని ఎదుర్కొంటున్నారని, ఇక్కడి ప్రజల తాగునీటి అవసరాలకోసం నీటిని విడుదలచేయాలని తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కర్ణాటక సిఎం సిద్దరామయ్యకు లేఖ రాశారు. గత ఏడాది ఇదేతరహా నీటిఎద్దడి సమస్య వచ్చినపుడు తమ అభ్యర్థన మేరకు నీటిని విడుదల చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఆగస్టు 13న తెలంగాణ కాంగ్రెస్ కమిటీ కార్యవర్గం చర్చించి మళ్లీ ఈ ఏడాది తెలంగాణ నీటిఎద్దడి సమస్యను కర్ణాటక ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని నిర్ణయించిందని తెలిపారు. తెలంగాణ ప్రజల దాహార్తిని తీర్చేందుకు నీటిని విడుదల చేయాలని కోరారు. తమ అభ్యర్థనను మన్నించి తెలంగాణ ప్రజలతాగునీటి అవసరాలకు అవసరమయ్యే నీటిని విడుదల చేయాలని కర్ణాటక నీటిపారుదలశాఖ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని లేఖలో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి కోరారు.

పార్టీలన్నీ ' సర్వే' మయం

ప్రజాబలమున్న నేతకోసం అన్వేషణ

ప్రైవేటు ఏజెన్సీలతో రిపోర్టు ఇవ్వాలని ఒప్పందాలు

ఇప్పటికే టిఆర్ఎస్ నాలుగో సర్వే ప్రారంభం

త్వరలో బిజెపి, కాంగ్రెస్, టిడిపిలు షురూ

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: గ్రేటర్ పార్టీలన్ని ముందస్తు ఎన్నికలు వస్తాయని క్యాడర్ సిద్దం చేసే పనిలో పడ్డాయి. అన్నికంటే ముందుగా నియోజకవర్గాల్లో పార్టీ పరిస్దితి చక్కదిద్దేందుకు ప్రణాళికలు, బలమున్న నాయకులను గుర్తించేందుకు కార్యచరణ రూపొందిస్తున్నాయి. రాష్ట్రపతి ప్రమాణ స్వీకరానికి హస్తిన ఉమ్మడి రాష్ట్రాల పాలకులు రాష్ట్రాల్లో నియోజకవర్గాల పెంపు ఉండదని తేల్చిచెప్పడంతో వారి ఆశలపై నీళ్ల చలినట్లుయింది. అప్పటినుంచి అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు గెలుపు గుర్రాల వేటలో పడ్డారు. ముందుగా సర్వే చేయించి ప్రజాబలం, ఆర్థిక, అంగబలం ఉన్న నాయకులను తెరమీదికి తీసుకొచ్చి నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలని సమాలోచనలు చేస్తున్నారు. గ్రేటర్ పరిధిలో 24 అసెంబ్లీ నియోజకవర్గాలుండగా, ఒక్కోదాని నుంచి ముగ్గురు నుంచి నలుగురు నాయకులు టికెట్ రేసులో ఉన్నారు. ఆసారి తనదే స్దానమంటూ అనుచరుల ద్వారా లీకులు చేస్తున్నారు. పార్టీ పెద్దల ఆశీస్సుల బలంగా ఉన్నాయని అందరు కలిసిపనిచేయాలని పేర్కొనట్లు వెల్లడిస్తున్నారు. గడిచిన ఎన్నికల్లో 07 ఎంఐఎం గెలుచుకోగా, 05 స్దానాల్లో కమలం, టిఆర్ఎస్ 03, టిడిపి 9స్దానాల్లో కైవసం చేసుకుంది. టిఆర్ఎస్ అధికార చేపట్టిన ఏడాదిలోగా టిడిపి ఎమ్మెల్యేలంతా గులాబీ తీర్ధం పుచ్చుకున్నారు. అనంతరం జరిగిన గ్రేటర్ పాలక ఎన్నికల్లో ఊహించని విధంగా కారు 99స్దానాలు తన ఖాతాల్లో వేసుకుంది. ఈదెబ్బతో నగరంలో బిజెపి, కాంగ్రెస్, టిడిపి ఢీలా పడి, అప్పటి నుంచి నాయకులు ప్రభుత్వంపై పెద్దఎత్తున ఉద్యమించిన దాఖాలాలు లేవు. రెండుమూడు పర్యాయాలు అసెంబ్లీలో అడుగుపెట్టిన సీనియర్లు కూడా నియోజకవర్గాల్లో తిరగడానికి ముఖం చాటేశారు. తాజాగా ఆయా పార్టీలకు చెందిన పెద్దలు పార్టీ బలోపేతం చేసే దిశగా నాయకులంతా పనిచేయాలని హెచ్చరించడంతో జెండా పట్టేందుకు సిద్దమైతున్నారు. అంతేగాకుండా అధికార పార్టీ ఎత్తులను చిత్తు చేసేందుకు సర్వే నిర్వహించి బలమైన నాయకుని గుర్తించి ఎన్నికల వరకు కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్నారు. ఇప్పటికే గులాబీ దళపతి నగరంలో ఎక్కువ సీట్లులో పాగా వేసేందుకు నాలుగో విడుత సర్వే ప్రారంభించినట్లు సమాచారం. నాయకులు పోటీ కూడా ఎక్కువ ఉండటంతో పకడ్బందీగా సర్వే చేయిస్తున్నట్లు , అది కూడా ప్రైవేటు ఏజెన్సీకి బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ సీనియర్లు అంతర్గత సంబాషణలో వ్యాఖ్యానిస్తున్నారు. గ్రేటర్ పరిదిలో ఉన్న సీట్లలో 18సీట్లల్లో విజయదరహాసం ఎగుర వేయాలని ప్లాన్ చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ పూర్వవైభవం కోసం పడరాని పాట్లు పడుతుంది. పాత నాయకుల ఆలోచన విధానంతో పార్టీ ఆశించిన స్దాయిలో ముందుకు వెళ్లడం లేదని భావించి రాష్ట్రానికి నూతన సారథి నియమించారు. గతంలో పార్టీ బలంగా ఉన్న నియోజకవర్గాలు గుర్తించి, ఎందుకు బలహీనపడిందో గుర్తించి బలం పుంజుకునే విధంగా కార్యక్రమాలు చేపట్టాలని ముందుకు కదులుతున్నారు. ముందుగా ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుని నియమించి వెంటనే ఆందోళన కార్యక్రమాలు చేసేందుకు శ్రీకారం చుట్టనున్నారు. సర్వే రిపోర్టు ఆధారంగా బలోపేతం చేసేందుకు చేస్తే మంచి ఫలితాలు వస్తాయని మరికొందరు సూచనలు చేస్తున్నారు. ఈరెండు పార్టీలతో పాటు వచ్చేఎన్నికల్లో అధికారం చేపడుతామని ఢంకాబజాయించే కాషాయం నేతలు వివిధ పార్టీలకు చెందిన బలమైన నేతలను తిప్పుకునేందుకు వారి బలబలాలను పసిగట్టేందుకు సర్వేలు చేయిస్తున్నారు. అవసరమైతే ప్రజాసంఘాల నాయకులను కూడా ఎన్నికలో బరిలో నిలిచేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు వినిపిస్తుంది. సిఎం కెసిఆర్‌ను మట్టికరిపించేందుకు ఇతరపార్టీలకు నాయకులతో అవుతుందని, వారికి గాలం వేసేందుకు మంతనాలు జరుపుతున్నట్లు తెలుస్తుంది. ఇక తెలుగుదేశం పార్టీ నాయకగణం కూడా మహానగరంలో నాయకుల కొరత ఉన్న క్యాడర్‌కు కొదవలేదని అంచనా వేస్తూ ఇతర పార్టీలకు పోటీ పడి నేతను గుర్తించేందుకు సన్నాహాలు చేస్తుంది. ప్రైవేటు సర్వే చేయించి వెంటనే నియోజకవర్గాల బాధ్యతలు అప్పగించాలని యోచిస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలకు ఒంటరిగా వెళ్లడమా, పొత్తు పోరులో నిలుచుద్దామా అనే అంశాలపై చర్చలు సాగిస్తున్నారు. ఏదైనా త్వరలో సర్వేలు పూర్తిచేయించి గతంలో 9సీట్లును కాపాడుకోవాలని వ్యూహాలు వేస్తూ గులాబీ నాయకుల గుండెల్లో రైలు పరిగెత్తించాలని ఆయా పార్టీలకు చెందిన అగ్రనాయకత్వం కత్తులు నూరుతుంది.



నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా గుట్టురట్టు

- ప్రైవేటు కాలేజి ప్రిన్సిపాల్ సూత్రధారి

- భారీగా సర్టిఫికెట్లు, రబ్బరు స్టాంపులు స్వాధీనం



నకిలీ సర్టిఫికెట్ల తయారీ ముఠా వివరాలు వెల్లడిస్తున్న టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: అతను ఓ ఉన్నత విద్యావంతుడు. పలు విభాగాల్లో పోస్టు గ్రాడ్యుయేట్ పట్టాలు కూడా అందుకున్నాడు. యువతకు చదువు చెప్పేందుకు ఏకంగా ఒక ప్రైవేటు కాలేజీని కూడా స్థాపించాడు. అయితే ఇదే సమయంలో డబ్బుల కోసం అడ్డదారులు తొక్కి నకిలీ విద్యా సర్టిఫికేట్ల తయారీకి పూను కుని ఏకంగా ఒక ముఠాను ఏర్పాటు చేసుకుని టాస్క్‌ఫోర్స్ పోలీసులకు దొరికిపోయాడు. ఈ సందర్భంగా ఇతని ముఠా నుంచి దేశ వ్యాప్తంగా అనేక వర్శిటీలు, వి ద్యా సంస్థల పేరిట వున్న నకిలీ సర్టిఫికేట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ చీఫ్ లింబారెడ్డి దీనికి సంబంధించిన వివరాలను సోమవారం మీడియా కు వెల్లడించారు. నల్లగొండ జిల్లాకు చెందిన వెంగల లచ్చిరెడ్డి (52) అనే వ్యక్తి ఈ ముఠాకు నాయకుడు. ఆంగ్లం, తెలుగు, చరిత్ర విభాగాల్లో ఎంఎ పట్టాలు అందుకున్న ఇతను ఎంఇడి కూడా పూర్తి చేశాడు. ప్రకాశం జిల్లా పామూరులో ఒమెగా కాలేజికి ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ సైడ్ బిజినెస్‌గా నకిలీ సర్టిఫికేట్ల వ్యాపారం చేయసాగాడు. 16 ఏళ్లుగా ఈ గోల్‌మాల్ వ్యాపారం చేస్తున్న ఇతను ఈ క్రమంలో పలుమార్లు పోలీసులకు దొరికిపోయాడు. 2001, 2002, 2003, 2007, 2010లలో ఇదే రాకెట్‌లో ఇతని ముఠా తెలంగాణతో పాటు ఏపిలో పలుమార్లు అరెస్టయింది. అయినప్పటికీ తన తీరును మార్చుకోని లచ్చిరెడ్డి కొత్త ముఠాను ఏర్పాటు చేసుకున్నాడు. ఈ సారి తన ముఠాలో నల్లగొండకు చెందిన కస్తూరి నందికేశ్వర్ (57), కార్తిక్ (28), నగరంలోని కర్మాన్‌ఘాట్‌కు చెందిన హంసరాజ్ (42), తాళ్లగడ్డకు చెందిన సు భాష్ అలియాస్ సూరి (44)లను చేరు ్చకున్నాడు. వీరంతా కలిసి రెండేళ్లుగా దేశ వ్యాప్తంగా పేరున్న విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థలు, పాలిటెక్నిక్ సంస్థలకు నకిలీ సర్టిఫికేట్లను తయారు చేయసాగారు. నకిలీ సర్టిఫికేట్ల తయారీ కోసం లచ్చిరెడ్డి ముఠా కంప్యూటర్ ఫోటోషాప్‌ను, కలర్ ప్రింట్ మిషన్‌ను, సాఫ్ట్‌వేర్‌ను వాడేవారు. ముం దుగా తాము ఎంచుకున్న విద్యా సంస్థకు సంబంధించిన అసలు సర్టిఫికేట్‌ను సేకరించి దానిని స్కాన్ చేస్తారు. ఆ తరువాత దాని మాదిరిగానే నకిలీవి తయారు చేస్తా రు. ఈ నకిలీ సర్టిఫికేట్లను నిరుద్యోగులకు, డబ్బులు వుండి సమాజం లో విద్యా హోదా వుండాలనుకునే వారికి దండిగా డబ్బులు తీసుకుని అందిస్తుంటారు. ఈ క్రమంలో ఈ ముఠా యుపిలోని బుందేల్‌ఖండ్, బెంగుళూరు, నాగార్జున, అంబేద్కర్, యోగి వేమన, అన్నామలై, మహాత్మ గాంధీ, మధురై కామరాజ్ వర్శిటీలు, హిందీ విద్యాలయ, రామిరెడ్డి విద్యా సంస్థలు, ఎస్ఎస్‌సి బోర్డు తెలుగు రాష్ట్రాల ఐటిఐ, పాలిటెక్నిక్, జూనియర్, సీనియర్ డిగ్రీ కాలేజిలు, ఇంటర్ బోర్డులు, టిసిలు, బొనాఫైడ్ సర్టిఫికేట్ల తయారీకి పూనుకున్నారు. ఇందుకోసం 170 నకిలీ రబ్బరు స్టాంపులను తయారు చేశారు. కాగా లచ్చిరెడ్డి తనకున్న పరిజ్ఞానంతో నకిలీ సర్టిఫికేట్‌ను తయారు చేసి దానిని ఐదు వే ల రూపాయల నుంచి పది వేల రూపాయలకు తన ముఠాలోని సభ్యులకు ఇచ్చేవాడు. అనంతరం వీటిని ముఠాలోని ఇతరులు వీలును బట్టి 50 వేల రూపాయల ను ంచి లక్ష రూపాయలకు నిరుద్యోగులకు విక్రయించే వారు. ఈ ముఠా పెద్ద ఎత్తున నకిలీ సర్టిఫికేట్లను తయారు చేసి మరో ముఠాకు విక్రయించేందుకు హైదరాబా ద్‌లోని కవాడిగూడకు రాగా దీనిపై సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. ఈ సందర్భంగా వీరి నుంచి 430 నకిలీ సర్టిఫికేట్లతో పాటు 170 రబ్బరు స్టాంపులు, రెండు కంప్యూటర్లు, ఒక కలర్ ప్రింటర్, ఐదు సెల్‌ఫోన్లు, పెద్ద ఎత్తున బాండ్ పత్రాలు స్వాధీనం చేసుకు న్నారు. పట్టుబడ్డ నిందితులను త దుపరి విచారణ కోసం గాంధీనగర్ పోలీసులకు అప్పగించారు. కాగా ఈ ముఠాలో సభ్యులుగా వున్న మరి కొందరు పారిపోగా వారి ని పట్టుకునేందుకు గాలింపు చేబట్టారు.

భారత స్వాతంత్ర్య పోరాటాన్ని కళ్లకుకట్టిన

'స్వాతంత్ర్యోద్యమ ఛాయాచిత్ర ప్రదర్శన': హరికృష్ణ

రవీంద్రభారతి, ఆగస్టు 14 ప్రభాతవార్త : 1857 నుండి 1947 వరకు భారత దేశ స్వాతంత్రోద్యమాన్ని కళ్లకుకట్టినట్లు థామస్‌రెడ్డి సేకరించి ఈనాటి 'స్వాతంత్రోద్యమ ఛాయాచిత్ర ప్రదర్శన' ఉందని తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు మామిడి హరికృష్ణ అన్నారు. ఈ రోజు నుండి నాలుగురోజులపాటు కొనసాగే ఈ ఛాయాచిత్ర ప్రదర్శనను సోమవారం ఉదయం 11 గంటలకు రవీంద్రభారతి ఆవరణలోని కళాభవన్ ఐసిసిఆర్ ఆర్ట్ గ్యాలరీలో లాంఛనంగా మామిడి హరికృష్ణ ప్రారంభించి మాట్లాడుతూ థామస్ రెడ్డి గత 20 ఏళ్లుగా ఈ ఛాయాచిత్రాలను ఎంతో ఆసక్తితో సేకరించడం ఆయన దేశభక్తిని చాటుతుందని కొనియాడారు. ఈ ప్రదర్శనలోని 70చిత్రాలను క్షుణ్ణంగా పరిశీలిస్తే మన స్వాతంత్ర్య పోరాటాన్ని సులువుగా తెలుసుకొనే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా పాఠశాల విద్యార్థులు ఈ ప్రదర్శనను తిలకిస్తే వారు కేవలం పుస్తకాల్లో స్వాతంత్ర్య పోరాటం గురించి చదువుకొనడమే తప్ప అసలు ఎలా జరిగిందన్నది ఈ ఛాయాచిత్రాల ద్వారా స్పష్టంగా అర్థం చేసుకొనే అవకాశం కలుగుతుందని, విద్యార్థులు తప్పక చూడదగ్గ ప్రదర్శన ఇదన్నారు.

వార్త

ఏమీ చేయకుండానే ఎంతో కొంత పొందాలని ఎదురుచూసే వ్యక్తులు తప్పనిసరిగా నిరాశకు గురవుతారు.

-జియోర్జ్ ఎలైట్


స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందేదెప్పుడు?

పనిచేయాలనుకునే వారికి దారి దొరుకుతుంది. చేయొద్దు అనుకునేవారికి సాకు దొరుకుతుందని అంటారు పెద్దలు. స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్దాలు దాటిపోయాయి. నేడు డెబ్బైఒక స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించుకుంటున్నాం. నగరాలు, పట్టణాల్లోనే కాదు గ్రామగ్రామాలు, వాడవాడలు త్రివర్ణపతాకాన్ని ఎగురవేసుకొని ఆనందోత్సవాలతో జెండాపండుగా చేసుకుంటున్నాం. జరిగిన అభివృద్ధి గూర్చిపాలకులు, అధికారగణం ఉపన్యాసాలు ఇస్తున్నారు. జరగబోయే కార్యక్రమాల గూర్చి వివరిస్తున్నారు. గాంధీ, నెహ్రూ, పటేల్ లాంటి నేతలు ఇచ్చిన సందేశాలను స్మరించుకుంటున్నాం. కానీ ఏమేరకు వారి సలహాలు, సందేశాలను అమలుచేస్తున్నాం? ఆచరిస్తున్నామనేదే ప్రశ్న. ఈ ఏడు దశాబ్దాల్లో స్వాతంత్ర్య ఫలాలు ప్రజలందరికి ప్రధానంగా నిరుపేద బడుగు బలహీనవర్గాలకు ఏమేరకు దక్కాయి? దారిద్ర్యరేఖ నుండి ఎన్నికోట్ల మందిని గట్టెక్కించాం ఆలోచించాల్సిన తరుణమిది. అసలు ఏమీ జరగడం లేదని చెప్పడం లేదు.

దేశవ్యాప్తంగా లక్షలాది కోట్లు వెచ్చించి ప్రాజెక్టులు నిర్మించాం. సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. ఇంకెంతో అభివృద్ధివైపు అడుగులు వేశాం. కొంత మేరకు ఫలితాలు సాధించాం. అయితే ఆశించినమేరకు లక్ష్యాలకు సాధించలేదనే చెప్పొచ్చు. భారత్ తర్వాత స్వాతంత్ర్యం సాధించుకున్న కొన్ని దేశాలు ఎంతో ప్రగతి సాధించాయి. ఆదేశాలతో పోటీ పడలేకపోయినా మనకు ఉన్న పరిధిలో ఆశించిన మేరకు అభివృద్ధివైపు నడవలేకపోయామనేది కన్పిస్తున్న సత్యం. డెబ్బైఏళ్లతర్వాత కూడా దేశంలో కోట్లాది మందికి కనీస సౌకర్యాలు కరువైపోయాయి. రాజ్యాంగం కల్పించిన వైద్యం, విద్య, లాంటివి కూడా వారికి అందించలేకపోతున్నాం. పేదరికం నుండి ఇంకా కోట్లాది మందిని బయటపడవేయాల్సిన పరిస్థితి నేటికీ దేశంలో కోట్లాదిమంది అర్ధాకలితోఅల్లాడుతున్నారు. రోడ్డు సౌకర్యాలు లేని గ్రామాలు వేలల్లో ఉన్నాయి. వైద్య సౌకర్యానికి ఆమడ దూరంలో ఉన్న కోట్లాది మంది గిరిజనుల పరిస్థితి నేటికీ వర్ణనాతీతమే. పేదరిక నిర్మూలనకు చేపట్టే అనేక కార్యక్రమాల్లో దళారుల ప్రమేయం పెరిగి అవినీతి నాట్యం చేస్తున్నది. గ్రామాల్లో నిరుపేదలకు పనికల్పించే పవిత్ర ఆశయంతో ప్రవేశపెట్టిన మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి కూడా తూట్లు పొడిచారు. వాస్తవంగా ఈ పథకం ప్రపంచంలోనే అతి పెద్దదిగా చెప్పొచ్చు. 2006 ఫిబ్రవరి రెండున ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అనంతపూర్ జిల్లాల్లో అట్టహాసంగా కేంద్ర పాలకులు ఈ పథకాన్ని ప్రారంభించారు. దేశంలోని వెనుకబడిన ప్రాంతాల్లోని నిరుపేద కూలీల కొరకు మొదటి దశలో రెండువందల జిల్లాలకు పరిమితం చేసి ఆ తర్వాత ఆరువందల యాభైఎనిమిది జిల్లాలకు విస్తరించారు. గ్రామీణ కుటుంబాల్లో నైపుణ్యం లేని వారికి పనికల్పించడానికి వారికి కనీసం ఏడాదిలో వందరోజులు తగ్గకుండా వేతనం కల్పించే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత కొద్ది రోజుల్లో పని రోజులుపెంచారు. స్వతంత్ర భారత చరిత్రలోనే అదిపెద్ద పని హక్కు కార్యక్రమంగా పేరొందిన ఈ పథకం కొన్ని లొసుగుల కారణంగా వివాదాలకు దారితీసింది. అవినీతి, అక్రమాలకు నిలయమై పోయింది. కాంట్రాక్టర్లే పదికోట్ల బినామీ లబ్ధిదారులను సృష్టించి శ్రామికులకు దక్కాల్సిన వేతనాలను దిగమింగారు. ఈ పథకమే కాదు పేద బలహీన వర్గాల సంక్షేమం కొరకు చేపడుతున్న అనేక కార్యక్రమాల్లో అవకతవకలు చోటు చేసుకోవడం నిబంధనల్లో ఉన్న లొసుగులను ఆసరాగా తీసుకొని దళారులదే ఆధిపత్యం అవుతున్నది. జాతీయ గ్రామీణ ఆరోగ్య పథకం పేరిట ఐదేళ్లలో దాదాపు డెబ్బైవేల కోట్లు ఖర్చు పెడితే అందులో ఏమేరకు క్షేత్రస్థాయిలో చేరాయనే విషయంలో జరిగిన అధ్యయనంలో ఆశ్చర్యకరమైన సంగతులు బయటపడ్డాయి. గ్రామీణాభివృద్ధికి లక్షలాది కోట్లు వెచ్చించి కోట్లాదిమందిని దారిద్ర్యం నుంచి బయటపడేసినట్లు గ్రామీణాభివృద్ధి శాఖ లెక్కలతో సహా వివరిస్తుంటే మరొకపక్క పౌరసరఫరాల శాఖ అందిస్తున్న రేషన్ కార్డులు పెరగడంచూస్తే ఏదిసత్యం, ఏది అసత్యం అనే సంశయం రాక మానదు. రెండూ ప్రభుత్వ విభాగాలే. ఒకపక్క పేదరికం తగ్గుతుందని గ్రామీణాభివృద్ధి శాఖ వివరిస్తుంటే పెరుగుతున్న రేషన్‌కార్డులు పేదరికం ఏ మేరకు పెరుగుతున్నదో చెప్పకనే చెబుతున్నాయి.


గ్రామస్వరాజ్యం అన్న మాటను పదేపదే వల్లెవేస్తున్న మన పాలకులు స్థానిక సంస్థలను పటిష్టంగా తీర్చిదిద్దేందుకు మాత్రం ఎలాంటి కృషి చేయడం లేదు. 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం స్థానిక సంస్థలకు అధికారాలు బదలాయించడంలో దశాబ్దాలుగా జరుగుతున్న జాప్యమే ఇందుకు నిదర్శనంగా చెప్పొచ్చు. రాజ్యాంగంలోని పదకొండవ షెడ్యూల్డ్‌ను అనుసరించి 29రకాల విధులను స్థానిక సంస్థలకు ఇప్పటికీ పూర్తిగా బదిలీ చేయలేదు. గాంధీ మహాత్ముడు ప్రవచించిన గ్రామ స్వరాజ్యం లక్ష్యంలో స్థానిక సంస్థల పటిష్టత కూడా ఒక ముఖ్యాంశం. భారత రాజ్యాంగంలో కూడా స్థానిక సంస్థలకు అవసరమైన నిధులు, అధికారాలు ఇవ్వడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని స్పష్టంగా సూచించారు. గ్రామాభివృద్ధికి ఉద్దేశించిన అనేక పథకాలు స్థానిక సంస్థల ప్రతినిధుల ప్రమేయం లేకుండానే జరిగిపోతున్నాయి. అందుకే లబ్ధిదారుల గుర్తింపులో అవకతవకలు చోటు చేసుకుం టున్నాయి. ప్రజాస్వామ్యానికి పంచాయితీరాజ్ వ్యవస్థ పునాది వంటిదనే పెద్దల మాటలను నేటి పాలకులు పట్టించుకోవడం లేదు. ఏదిఏమైనా స్వాతంత్ర్యఫలాలు క్షేత్రస్థాయిలో ఉన్న నిరుపేద బడుగు వర్గాల వారందరికీ అందిన నాడే నిజమైన స్వాతంత్ర్యం.

"దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ కాశ్మీర్ భారత్‌లో అంతర్భాగమని పాక్‌ఎప్పుడూ అంగీకరించలేదు. సాంప్రదాయ యుద్ధం చేస్తూనే ఉంది."



■ రక్షణ మంత్రి అరుణ్‌జైట్లీ

"కాశ్మీర్ విషయంలో ప్రస్తుతం తీసుకుంటున్న చర్యలన్నీ శాశ్వత పరిష్కారం కోసం ఉద్దేశించినవే. అయితే వాటిని వివరించి చెప్పలేం."



■ హోంమంత్రి రాజ్‌నాథ్‌సింగ్

ప్రజావాక్కు

చిన్నారులపై బ్యాగుల భారం

పాఠశాలస్థాయి విద్యార్థుల బ్యాగ్‌ల బరువుపై పరిమితి విధిస్తూ కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ రాష్ట్రం అమలుకు స్పందించడం లేదు. విద్యార్థుల ఆరోగ్యంతో చెలగాట మాడుతున్న బ్యాగ్‌ల బరువుపై స్పందించాల్సిన ప్రభుత్వం పట్టనట్లుగా వుంటోంది. చిన్నారుల తమ శరీరం కన్నా 45 శాతం మేర ఎక్కువబరువున్న బ్యాగ్‌లను వారు మోసుకెళ్తున్నట్లు గుర్తించారు. విద్యాహక్కు చట్టంలో స్కూల్ బ్యాగ్‌ల బరువుపై పరిమితి విధించారు. అయినప్పటికీ దీనిపై అధికార యంత్రాంగం దృష్టిసారించలేదు. పక్కరాష్ట్రం తెలంగాణ ప్రభుత్వం స్పందించి స్కూల్ బ్యాగ్‌ల బరువు ఐదు కిలోల కంటే మించకూడదంటూ ఉత్తర్వులు జారీ చేసింది. పదో తరగతి విద్యార్థుల బ్యాగ్ బరువు 17 కిలోల వరకూ ఉంటోందని అది ఐదు కిలోల కంటే మించకూడదని ఉత్తర్వులో పేర్కొంది. కానీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం విద్యారంగంలో ఇంకాప్రయోగాలు చేస్తున్నారు. ఇక్కడి విద్యార్థుల బ్యాగ్‌ల మోత నుంచి విముక్తి కల్పించే ప్రయత్నం చేయకపోవడం గమనార్హం.

● వులాపు బాలకేశవులు, గిద్దలూరు, ప్రకాశంజిల్లా

ప్రబలుతున్న అంటువ్యాధులు

రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో అంటు వ్యాధులు ప్రబలుతున్నాయి. పాత ఆదిలాబాద్, ఖమ్మం, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అంటువ్యాధులు ప్రబలుతున్నట్లు వార్తలొస్తున్నాయి. ముఖ్యంగా మంచి నీటికి సంబంధించి రాష్ట్రంలోని పల్లెలు తీవ్రమైన సమస్యను ఎదుర్కొంటున్నాయి. ఏటా వర్షాకాలంలో వ్యాధులు రావడం దురదృష్టవశాత్తు కొందరు ప్రాణాలు కోల్పోవడం ఆనవాయితీగా మారినా ప్రభుత్వాలు ముందుగా స్పందించడం లేదు. జరగబోయే ప్రమాదం కళ్లముందు కనిపిస్తున్నాదాని నిరోధంపై ప్రభుత్వాలు దృష్టిపెట్టకపోవడాన్ని అలసత్వమే అనాలి. ఇప్పుడైనా కేసీఆర్ సర్కారు నిద్రవదులుతుందా అన్నదే అనుమానం.

● జి.అశోక్, గోదూర్,జగిత్యాలజిల్లా

నిబంధనలను పాటించడం లేదు

గుంటూరు పట్టణంలో ఫ్లెక్సీలఏర్పాటు ప్రహసనంగా మారింది. సెలబ్రెటీలు, రాజకీయపార్టీలతో పాటు ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా ప్రచార బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకోవడంతోపాటు వాటినినెలల తరబడి తొలగించడం లేదు. వీటిపై నియంత్రణ చేపట్టాల్సిన పురపాలక సంఘం నిర్లిప్తవైఖరి అవలంబిస్తోంది. పురపాలక సంఘం అనుమతులు లేకుండా బహిరంగ ప్రదేశాలు, మున్సిపల్ స్థలాలలో ఎలాంటి బోర్డులు, ఫ్లెక్సీలు, పోస్టర్లుఏర్పాటు చేయడం నిషిద్ధం కాగా ఈ నిబంధనలను ఎవ్వరూ పాటించడం లేదు. గత కొద్ది రోజులుగా ఆడపాదడపా వస్తున్న ఈదురగాలుల ధాటికి ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేసిన అనధికార ఫ్లెక్సీలు, బోర్డులు విరిగి పడుతున్నాయి. పురపాలక సంఘం నియంత్రణచర్యలు తక్షణం చేపట్టాలి.

● ఎం.కనకదుర్గ,తెనాలి, గుంటూరుజిల్లా

భూముల కబ్జాను నిరోధించాలి

విశాఖనగరం శివార్లలో ఉన్న సింహాచలం దేవస్థానం ఆధీనంలో ఉన్న అనేక భూములు కబ్జాకు గురయ్యాయన్న వార్తలు ప్రజలకు ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా నగరంలో హనుమంతవాక నుండి దీన్‌దయాల్‌పురం వరకు సుమారు మూడు కిలోమీటర్ల పరిధిలో అప్పన్నకొండను అక్రమార్కులు కబ్జాచేసారని ఇటీవలిపత్రికలలో కథనాలు ప్రచురితమయ్యాయి. పక్కాఇళ్ల నిర్మాణం, ఫెన్సింగ్‌లు వేయడంతోపాటు ప్రొక్రెయిన్ల సాయంతో కొండను తవ్వేస్తూ కొందరు ఆ మట్టి రాళ్లను అక్రమంగా తరలించేస్తున్నారు. వర్షాకాలం కావడంతో కొండవాలు మరింత ప్రమాదకరంగా మారింది. గతంలో కూడా ఇక్కడ కొండవాలు కూలిపోయిన ఘటనలు జరిగినా ప్రస్తుతం దేవస్థానం రెవెన్యూ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం. అలాగే తప్పుడు ధృవీకరణ పత్రాలను చూపించి వందలాది ఎకరాలను కబ్జాచేసారన్న వార్తలపై కూడా ప్రభుత్వం స్పందించి తక్షణం విచారణ జరిపించాలి.

● సి.ప్రతాప్, శ్రీకాకుళం

నేరాలకు శిక్షలేవి?

అవినీతికి పాల్పడిన రాజకీయ నాయకులకు, అధికారులకు ప్రభుత్వ ఉద్యోగులకు సత్వరం శిక్షలు పడాలి. ఐ.పి.ఎస్, ఐ.ఎ.ఎస్ అధికారులు అవినీతికి పాల్పడినట్లు నిరూపితమైనప్పటికీ ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో రాష్ట్ర ప్రభుత్వాలు ఉండిపోతున్నాయి. ఇకడ్రగ్స్ మాఫియాలో నెలలకు నెలలు కాలక్షేపమేగాని శిక్షలు పడిన దాఖలాలేవీ? అవినీతికి పాల్పడిన వారు ఎంతటివారైనా సరే వదలబోమన్న పాలకుల మాటలు ఈ రకంగా వ్యర్థమైపోతున్నాయి. భూకుంభకోణంలో ఉన్న రాజకీయ నాయకులకు శిక్షలేవీ?

● మిస్సుల శివరామకృష్ణ, హైదరాబాద్

త్యాగమూర్తులకు బాసటగా నిలవాలి

మనదేశాన్ని అన్నపూర్ణగా మార్చడంలో మనదేశాన్ని కంటికి రెప్పలా కాపాడటంలో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా, విరామమెరుగని కృషి సల్పేవారు రైతులు, జవాన్లు. మరి వారిని కాపాడుకొనే బాధ్యత ప్రభుత్వానిది. రైతుల సమస్యలను పరిష్కరించాలి. నిరుపేద అన్నదాతలను ఆదుకోవాలి. వారికి నెలనెలా జీతం ఇవ్వాలి. వ్యవసాయాన్ని కాపాడటంలో ప్రభుత్వం నిరంతరం శ్రద్ధ వహించాలి. అలాగే సైనికులకు బాసటగా నిలవాలి. వారి సేవలకు తగినంత ప్రోత్సాహకాలు ఇవ్వాలి. ఈ త్యాగమూర్తుల తరువాతే ఏ శాఖవారైనా, ఉద్యోగులైనా అని మరువరాదు.

● సరికొండ శ్రీనివాసరాజు, వనస్థలిపురం

ప్రమాదకర నేలబావిని పూడ్చరా?


శ్రీకాకుళం జిల్లా పొందూరు రైల్వేస్టేషన్ నుండి సిరిపురం, సంతకవిటి పక్కనే రైల్వే గేటుకి 300 కిలోమీటర్ల దూరంలో గల నేలబావి మొక్కల చాటున ప్రమాదకరంగా ఉంది. ఏమాత్రం ఆదమరిచినా చాలాప్రమాదాలు జరుగుతాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. దీనికి రక్షణ గోడ నిర్మించడమో లేదా పూడ్చుయేటమో తక్షణం అధికారులు చేయాలి. గత నెలలో ఈ బావిలో ప్రమాద వశాత్తు ఒక మహిళ, ఇద్దరు పిల్లలు చనిపోయారు.

● టి.సురేష్‌కుమార్, శ్రీకాకుళం

ఎడిట్ పేజీకి... ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

డెబ్భయ్యేళ్లుగా వెంటాడుతున్న మత విద్వేషాలు

జయసూర్య



అఖండ భారతదేశం, ఇండియా పాకిస్థాన్‌లుగా రెండు దేశాలుగా ఆవిర్భవించిన 1946-1947చారిత్రక నేపథ్య సన్నివేశం, ప్రస్తుత 21వ శతాబ్దంలోని రెండవ దశాబ్దంలో కూడా నీలి నీడలుగా వెంటాడుతోంది. అణ్వాస్త్ర సంపద, సమరాయుధాలుగా, ప్రపంచ మానవాళి అనుభవించిన ప్రథమ, ద్వితీయ ప్రపంచ సంగ్రామాల రాజ్యాధిపత్య మారణహోమాన్ని మహాత్ముడు తన జీవిత కాలంలోనే చూడటంతో, 1948 జనవరి 30న లైఫ్ పత్రిక అమెరికన్ జర్నలిస్ట్ మార్గలెట్ బర్కివైట్‌కు ఇచ్చిన ఆఖరి ఇంటర్వ్యూలో అణుబాంబు ఆటవిక విధ్వంసనం కారణంగా నిస్సహాయంగా మృత్యువాతపడిన నిస్సహాయ పౌరులు త్యాగనిరతులని, వారి జీవన పోరాటం వృధా కాదని అహింసావాదులుగా వారి ఆత్మశాంతికి ప్రార్థించాలన్నారు. అదే రోజు మతోన్మాది గాడ్సే తుపాకి కాల్పులకు గాంధీజీ దుర్బల శరీరం నేల కొరిగింది. అదే మహాత్ముని ఆఖరి జీవన సందేశం.

భౌగోళికంగా ఉపఖండమైన అఖండ భారతావని ముస్లిం, బ్రిటిష్ రాజ్యాధిపత్యంలో క్రమేపీ పాలనాపరంగా వివిధ రాజ్యాలు, సంస్థానాలు, జమిందారీలుగా దురాక్రమణలకు గురై హిందుత్వ లేదా స్వదేశీ ఆధిపత్యం కోల్పోయి పరాయిపీడన పాలనలోకి వెళ్లిపోయిందనేది చారిత్రక వాస్తవం. 1947లో స్వతంత్ర ఆవిర్భావం కూడా బ్రిటిష్ వారి రాజకీయ (విభజించే) దుర్నీతి, ముస్లింలీగ్ దృఢ మొండివైఖరి, అనివార్యమైన కాంగ్రెస్ నేతల రాజీ ధోరణులు విభజనకు కారణమైంది. 1947 జూలై 18న బ్రిటన్ పార్లమెంటు ఇండియన్ ఇండిపెండెన్స్ యాక్ట్ ఆమోదించటంతో ఆగస్టు 14 పాకిస్థాన్, ఆగస్టు 15 ఇండియా స్వతంత్ర దేశాలయ్యాయి. 1947 మార్చి 24న వైస్రాయ్, ఇండియా గవర్నర్ జనరల్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మౌంట్‌బాటన్, రెండేళ్ల ముందు ఆగస్టు 15న, రెండవ ప్రపంచ యుద్ధంలో జపాన్ ఘోర పరాజయం గుర్తుండే విధంగా ఆ తేదీని ఇండియా స్వతంత్రదినంగా నిర్ణయించాడు. స్వాతంత్ర్యానికి ముందు తరువాత సంవత్సరాలలో మత విద్వేషం పెచ్చుపెరిగింది. మతకల్లోలాలలో అమానుష హత్యలు, దాడులు దౌర్జన్యాలు రెండు దేశాలలో పరస్పర విద్వేషం అమాయకుల నిస్సహాయులైన పౌరుల ప్రాణాలతో మతోన్మాదం చెలగాటమాడింది. అటువంటి దుర్భర వికృత మృత్యుఛాయలు కమ్ముకొన్నాయి. స్వాతంత్ర్యానంతరం, తూర్పు, పాకిస్థాన్‌లో మతమారణహోమం ద్వేషాగ్నిగా ప్రజ్వరిల్లింది. 1949-50 సంవత్సరంలో మత పిశాచం జడలు విప్పటంతో తూర్పు పాకిస్థాన్‌లోని పెద్ద ఎత్తున అమానుష హత్యాకాండ భారత ప్రభుత్వాన్ని స్పందింపచేసింది. భారత, పాకిస్థాన్ ప్రధాన మంత్రులు శాంతి సామరస్య సుహృద్భావ వాతావరణం నెలకొల్పటానికి మైనారిటీల రక్షణకు జవహర్‌లాల్‌నెహ్రూ, పాకిస్థాన్ ప్రధాని లియాఖత్ అలీఖాన్ ఒక ఒప్పందంపై సంతకాలుచేసారు. ఆ ఒప్పందంలోని క్లాజ్ (సి)(8)లో రెండు దేశాలు ఒకదానితో ఒకటి యుద్ధం చేసుకొంటాయనే మతతత్వ ప్రచారవాదుల వైఖరియుద్ధ దుష్ప్రచారాన్ని నిషేధించాలని తీర్మానించారు. 1950 మార్చిలో నాటి ఒప్పందానికి ముందు నెలలో పాకిస్థాన్‌ను యుద్ధంలో చిత్తుగా ఓడించి మళ్లీ అఖండ భారత్ ఏర్పాటు చేయాలనే ఉద్ధృత ప్రచారం నెహ్రూ ప్రభుత్వాన్ని ఇరుకునపెట్టింది. కాని రాజ్యాంగం ప్రసాదించే ప్రాథమిక హక్కులలో స్వేచ్ఛా ప్రకటన హక్కు ఉండటం వలన ఆ ప్రచారం నిషేధించే అవకాశం లేదని హోంశాఖా మంత్రి సర్దార్ పటేల్ ప్రధా ని నెహ్రూకు స్పష్టం చేశారు. 1950 ఏప్రిల్ హిందు మహాసభ నేత జవహర్‌లాల్ నెహ్రూ కేబినెట్‌లో మంత్రి శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, నెహ్రూ ప్రభుత్వం పాకిస్థాన్‌ను బుజ్జగించే వైఖరి అవలంబించడం నచ్చక మంత్రి పదవికి రాజీనామా చేసారు. కేంద్ర ప్రభుత్వ విదేశీ విధానాలను, విమర్శించే ప్రెస్ లేదా వ్యక్తుల, సంస్థల, స్వేచ్ఛను నియంత్రించడానికి రాజ్యాంగంలోని 19(2) ఆర్టికల్ పరిమిత అవకా శాలున్నందన 1951 జూన్‌లో నాటి స్వతంత్ర భారతదేశంలోని తాత్కాలిక యూనికెమిరల్ పార్లమెంటు ప్రథమ రాజ్యాంగ చట్టసవరణను పాస్ చేసింది. పాకిస్థాన్ వంటి పాశ్చాత్యదేశాలతో మిత్రబాంధవ్యాలు శాంతియుత వాతావరణంలో కొనసాగాలనే నాటి కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి, నాటి నెహ్రూ ప్రభుత్వం చేసిన సవరణకు శ్యామ్ ప్రసాద్‌ముఖర్జీ పార్లమెంటులో తీవ్రంగా ఖండించారు. తదనంతరం శ్యామ్‌ప్రసాద్‌ముఖర్జీ, దీన దయాళ్ ఉపాధ్యాయవంటి మేధావులు భారతీయ జనసంఘ్‌ను స్థాపించారు. స్వతంత్ర భారతచరిత్రలో భారత జాతీయ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ రాజకీయ అధికారశక్తిగా భారతీయ జనసంఘ్ తదనంతరం ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొంటూ 1980 నాటికి భారతీయ జనతాపార్టీ అయింది. వాజ్‌పాయ్ ప్రధానిగా పాక్‌తో స్నేహ సంబంధాలు కొనసాగించారు. కాలగమనంలో ఇండియన్ యూనియన్‌కు క్రమేపీ పాకిస్థాన్, చైనాలు పక్కలో బల్లెంగా పరిణమించాయి. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా శాంతిదూతగా 'హిందీ-చీనీ భాయ్ భాయ్'గా విశ్వసించి ప్రపంచ శాంతికి ప్రతిపాదించిన పంచశీల సిద్ధాంతాన్ని చైనా తూట్లుపొడిచి యుద్ధోన్మాదంతో వ్యవహరిస్తోంది. పాకిస్థాన్ భారతదేశపు ఆగర్భశత్రువుగా కయ్యానికి కాలు దువ్వుతూనే ఉంది. లాల్‌బహదూర్ శాస్త్రిప్రధానిగా జైకిసాన్‌తో సరిసమానంగా జైజవాన్ నినాదం, చిత్తుచేసినా పాకిస్థాన్‌కు బుద్ధిరాలేదు. కాశ్మీర్ సమస్య రావణకాష్టంలా రగులుతూనేఉంది. ఇరుగుపొరుగు దేశాలతో శాంతి, సుహృద్భావం, స్నేహసంబంధాలు దశాబ్దాలుగా క్షీణిస్తూనే ఉన్నాయి. శాంతిభద్రతల అంతర్గత సమస్య మరింత ప్రమాదకరమైంది. చైనా, పాకిస్థాన్‌లపట్ల అప్రమత్తతగా వ్యవహరించే రాజనీతిలో భాగంగాఇండియా అణ్వస్త్రపాటవాన్ని పెంపొందించుకోవలసి వస్తోంది. స్వాతంత్ర్యానంతరం తలెత్తిన అఖండ భారత్ విభజన సృష్టించిన విద్వేషం రెండు దేశాల జనావళిలో కంటే ప్రభుత్వాలు జాగరూకత వహించవలసివస్తోంది. ప్రపంచంలో మత దురహంకార, ఉన్మాద పిశాచి జడలు విప్పి నాట్యం చేస్తున్న విధ్వంస స్థితిగతులు పొంచి ఉన్నాయి. ఇటీవల ఇండియన్ కెప్టెన్ కోహ్లీ అభిమాని పాకిస్థానీయుడైనా ఇండియా క్రికెట్ క్రీడా ప్రతిభను ప్రశంసించటం పాక్ ప్రభుత్వానికి కన్నెర్ర అయి పాక్ ప్రభుత్వ ఆగ్రహానికి గురి అవటం ఇండియాపట్ల పాక్‌ప్రభుత్వ వైఖరిస్పష్టం చేస్తోంది. ❐

(రచయిత: సీనియర్ జర్నలిస్టు)

చరిత్ర విస్మరించిన ఆదర్శ కమ్యూనిస్టు

జంపాల విశ్వ

భూమి-భుక్తి- పీడిత జనవిముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ ప్రజాపోరాటం (తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం) ప్రపంచ చరిత్రకు నెత్తుటి తిలకం దిద్దింది. నాజీలను మించిన నిజాం నిరంకుశ పాలన అంతం ద్వారా ప్రజారాజ్య స్థాపన లక్ష్యంగా జరిగిన ఈ పోరాటం 1946 జూలై 4న మొదలై, 1948 సెప్టెంబర్ 17 వరకు ఉధృతమై, 1951 అక్టోబర్ 21న కమ్యూనిస్టులు విరమించుకునే వరకు కొనసాగింది. నిజాం సైన్యం, పోలీసులు, రజాకార్లు, స్థానిక భూస్వాములుగా పేరొందిన దేశ్‌ముక్‌లు, జాగీర్దార్లు, పటేళ్లు, పట్వారీలు పరిసర గ్రామాల్లో ప్రజలచేత వెట్టి చాకిరి చేయిస్తూ బలవంతపు వసూళ్లకు పూనుకున్నారు. వీరి దాడులు, దౌర్జన్యాలు, ఆగడాలకు అడ్డుఅదుపు లేకుండాపోయింది. ఈ చర్యలను భరించలేని తెలంగాణ ప్రజలు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో గ్రామరక్షణ దళాలను ఏర్పాటు చేసుకొని నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ఉద్యమించారు. ఈ మహత్తర పోరాటంలో ఎందరో వీరులు నేల కొరిగి అమరులైనారు. ఇంకెందరో పోరాట యోధులు నాటి త్యాగాలకు, పోరాటాలకు సజీవ సాక్ష్యాలుగా మిగిలి అవసానదశలో జీవిస్తున్నారు. తెలంగాణ సాయుధ ప్రజాపోరాటంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న పోరాట యోధుల త్యాగాలు చరిత్ర పుటల్లోకెక్కి తరతరాలకు తరగనిస్ఫూర్తిని అందిస్తున్నాయి. వరంగల్‌జిల్లా మానుకోట తాలూకాలో జరిగిన సాయుధ పోరాట ఘట్టాలకు ప్రతినిధిగా ఉండి నిజాం నిర్బంధకాండ జైలు జీవితం గడిపిన మేకల నాగయ్య జీవితం, పోరాట చరిత్ర జైలు గోడల జనజీవన మమేకం. మానుకోట తాలూకాలోని గార్ల, బయ్యారం, డోర్నకల్, దేవుని సంకీస, ఆనందనాలపాడు, పిండిప్రోలు, సీరోలు-కాంపెల్లి తదితర గ్రామాల్లో నిజాం సైన్యం-పోలీసులు, రజాకార్లు, దేశ్‌ముక్‌లు, జాగీర్దార్లు, పటేళ్లు, పట్వారీలు భూస్వాముల దాడులు, దౌర్జన్యాలు, హత్యాకాండలు నిత్యకృత్యమైనాయి.

రజాకార్ల స్థానిక భూస్వాముల ఆగడాలను నిలువరించేందుకు ప్రజలు తిరుగుబాటుకు సిద్ధపడ్డారు. కమ్యూనిస్టులు ప్రజలను సమీకరించి గ్రామరక్షణ దళాలను ఏర్పాటు చేసి సాయుధ శిక్షణ ఇచ్చి గెరిల్లా యుద్ధతంత్రాలను నేర్పించారు. గ్రామరక్షణ సాయుధ దళాలు ప్రజలతో కలిసిసాయుధ పోరాటాన్ని విస్తృతపరిచాయి. రజాకార్లను, భూస్వాములను గ్రామాల్లోకి రాకుం డా అడ్డుకుంటూ తిరుగుబాటు జెండాను గ్రామగ్రామానా రెపరెపలాడించారు. మానుకోట తాలూకా, డోర్నకల్ మండలం, ఆనందనాలపాడు గ్రామంలో మేకల కోటయ్య-చుక్కమ్మ దంపతులకు జన్మించిన మేకల నాగయ్య కమ్యూనిస్టు సాయుధ దళాల్లో చేరి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. నిరక్ష్యరాస్యుడైన మేకల నాగయ్య దళసభ్యుడిగాఉంటూనే చదువు నేర్చుకున్నాడు. సాయుధ రక్షణ, ప్రచార బాధ్యతలను విజయ వంతంగా నిర్వర్తించారు. వ్యూహాత్మక దాడులకు నాగయ్య ప్రసిద్ధి. నిజాం ప్రభుత్వం ప్రజల నుండి బలవంతంగా అక్రమంగా వసూలు చేసిన ధాన్యరాశులపై ఆకస్మిక దాడులు జరిపి ప్రజలకు పంచిపెట్టారు. రవాణా, ప్రచార, సమాచార వ్యవస్థలను నిర్వీర్యంచేసి దళాలను దాడులకు సమయాత్తం చేసేవారు. పుచ్చలపల్లి సుందరయ్య, తుమ్మశేషయ్య, మంచికంటి రాంకిషన్‌రావు, బోజడ్లవెంకటనారాయణ, రాయల వెంకటనారాయణలతో కలిసి మేకలనాగయ్య ఉద్య మించారు. నాగయ్య చర్యలకు భీతిల్లిన నిజాం పోలీసులు మేకల నాగయ్యతోపాటు ఆయన సోదరులు మేకలదుర్గయ్య, గోపయ్య రామయ్యలనుపట్టుకొనిజాల్నా, గుల్బర్గ జైళ్లల్లో 3 సంవత్సరాలు నిర్బంధించారు. నిజాం పోలీసుల చిత్రహింసలకు తాళలేక మేకల దుర్గయ్య జైల్లోనే మరణించారు. మేకల నాగయ్య నిజాం పోలీసుల చిత్రహింసలను భరించారు తప్ప నోరువిప్పి దళాలరహస్యాలను మాత్రంచెప్పలేదు. జైలు నుండి విడుదలైనతర్వాత మేకలనాగయ్య తన స్వగ్రామంలో సాధారణ జీవితం గడుపుతూ గ్రామంలోని యువకులను కులమతాలకు అతీతంగా విద్యాబుద్ధులు నేర్చుకునేలా ప్రోత్సహించారు. మేకలనాగయ్య తొమ్మిది పదుల వయస్సులో మరణించారు. ఆయన లాంటి ఎందరో పోరాటయోధులను చరిత్రకారులు, కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విస్మరించినప్పటికి ప్రజలెప్పటికి మరిచిపోరన్నది వాస్తవం. నిజాం పోలీసులు గుల్బర్గ జైల్లోనిర్బంధించినప్పుడు జైలు అధికారులు ఉర్దూలో రాసిచ్చిన కొన్నికాగితాలు మాత్రమేలిఖితపూర్వక ఆధారాలుగా లభ్యమవుతున్నాయి. ఆయనజీవితం నేటితరానికి స్ఫూర్తిదాయకం. ❐

(రచయిత:న్యాయవాది)

స్వాతంత్ర్యం సాధించినా పేదరికం, అసమానతలు తగ్గలేదు

వి.జయరాముడు

బ్రిటిష్ తెల్లదొరల నుండి భారతదేశం నల్లదొరలకు అధికార మార్పిడి జరిగి 2017 ఆగస్టు నాటికి 70 సంవత్సరాలు పూర్తి అయ్యాయి. ఈ అధికార మార్పిడినే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని భారత పాలకవర్గాలు 70 సంవత్సరాలు పూర్తిఅయిన సందర్భంగా దేశవ్యాప్తంగా ఘనంగా సంబరాలు జరపనున్నారు. అయితే ఆధునిక యుగంలో 70 సంవత్సరాలు ఎక్కువ సమయమే. మనదేశం కంటే వెనుకబడిన దేశాలు, మన తర్వాత స్వాతంత్ర్యం సంపాదించుకొన్న దేశాలుఅభివృద్ధిలో మనకంటే ముందంజలో ఉన్నాయి. మనదేశంలో 1947లో ఎక్కడవేసిన గొంగళి అక్కడే ఉంది. వలస దోపిడీ ఉన్నప్పటికీ తెల్లదొరల పాలననే బాగుండేదని నేటికీ సీనియర్ సిటిజన్స్ చెప్పుకోవడంకద్దు. అందువల్ల 70సంవత్సరాల స్వాతంత్ర్యాన్నిసమీక్షించుకోవాల్సిన సందర్భంఇది.

ఐక్యరాజ్యసమితి ఏటా ప్రకటిస్తున్న మానవాభివృద్ధి సూచికలో భారతదేశం నేటికీ ఇంకా 135వ ర్యాంక్‌లో ఉన్నది. ఆరోగ్య సూచికలో 154వస్థానంలో ఉన్నది. పోషకాహార లోపంతో బాధపడుతున్న అయిదేళ్లలోపు చిన్నారులు భారతదేశంలో ఐదుకోట్లమంది ఉన్నారు. అలాగే శిశుమరణాల రేటు దాదాపు 48ఉన్నది. ప్రపంచంలో ఉన్న పేద పిల్లల్లో 31 శాతంతో 69 కోట్ల పేద పిల్లలు భారతదేశంలోనే ఉన్నారు. భారతదేశం జనాభా 2017లో 130కోట్లమంది ఉన్నారు. ఆటోమేషన్‌వల్ల ప్రతిఏటా కొన్నిలక్షల ఉద్యోగాలు గల్ల ంతవుతున్నాయి. రాబోయే మూడేళ్లలో ఒక కోటి ఉద్యోగాలు గల్లంతవుతాయని పారిశ్రామికవేత్తల సంఘం 'అసోచామ్' అంచనా వేసింది. పెట్టుబడిదారీ వ్యవస్థలో నిరుద్యోగం తాండవిస్తుంది. నిరుద్యోగుల ఆర్మీ తయారవుతది. అందువల్ల పేదరికంకూడా పెరుగుతుంది. భాగస్వామ్య పెట్టు బడిదారీ దోపిడీ వ్యవస్థను నిర్మూలించడం తప్ప దీనికి వేరే పరిష్కా రమార్గం లేదు. దానిస్థానంలో సోషలిస్టు వ్యవస్థ విప్లవం ద్వారా ఏర్పడితేనే పరిష్కారం లభిస్తుంది. భారతదేశ జనాభా నేడు 130 కోట్లుకాగా, అందులో 60కోట్లమంది పేదలుండటం సిగ్గుచేటు. 1947లో భారతదేశం మొత్తం జనాభా 35 కోట్లు ఉండగా, నేడు 60కోట్ల మందిపేదలు, నాటి మొత్తం జనాభాను మించి ఉన్నారన్న వాస్తవాన్ని విస్మరించరాదు. భారతదేశంలో నేడు భయంకరమైన పేదరికం చోటు చేసుకున్నది. పత్రికలలో వచ్చిన రెండుమూడు సంఘటనలను ఉటంకిస్తేతప్ప పేదరికం ఏస్థాయిలోఉందో అర్థంకాదు. దేశంలో శ్రామికుల శ్రమశక్తి చాలా కారుచౌకగా లభ్యమవుతుంది. ఇక్కడ రోజు కూలీ సరాసరిన రూ. 500 కాగా, నెలకు రూ. 15 వేలు. జర్మనీలో రోజు కూలీ రూ. 6,344కాగా నెలకూలి రూ. 1,90,320చొప్పున చెల్లించడం జరుగుతున్నది. అమెరికాలో కూడా జర్మనీ కంటే కొంచెం తక్కువగా అదే కూలి లభ్యమ వుతున్నది. భారతదేశంలో పేదలకు జరుగుబాటులేకపోవడం వల్ల తమతమ పసిపిల్లలను అమ్ముకుంటున్నారు. మిగతా పేదజనం పేద రైతులతో సహా నిత్యం ఆత్మహత్యలు చేసుకోవడం మనం చూస్తున్నాం. ఒడిశా రాష్ట్రంలో కలహండి జిల్లా ఆస్పత్రిలో అంబులెన్స్ వాహనం లేక ప్రైవేట్ వాహనంలో తీసుకొని వెళ్లడానికి డబ్బులు లేక దానా మజ్జీ అనే పేదవాడు తన భార్యశవాన్ని 10 కిలోమీటర్ల దూరం మోసుకుంటూ 2016 ఆగస్టు 26న తన గ్రామానికి వెళ్లవలసి వచ్చింది. మన తెలంగాణ రాష్ట్రంలో హైదరాబాద్ ఆస్పత్రి నుండి రాములు అనే బిచ్చగాడు తన భార్య కవిత శవాన్ని తోపుడు బండి మీద తీసుకొని 2016 నవంబర్ 6న వెళ్లుతూ మెదక్ జిల్లాలోని తన స్వగ్రామం మన్నూర్‌కు పోవడానికి బదులుగా దారి తప్పి 603 కిలోమీటర్ల దూరంలో ఉన్న వికారాబాద్‌కు తీసుకొని వెళ్లాడు. విషయం తెలుసుకున్న పోలీసులు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసి ఆశవాన్ని ఆయన స్వగ్రామానికి చేర్చారు. హైదరాబాద్ సిటీ వనస్థలిపురంలో కూరగాయలు అమ్ముకొని జీవనం సాగించే ఓ మహిళ మంచినీటి కోసం రోజూ ఒక కిలోమీటరు దూరం తోపుడు బండిలో వెళ్లి వస్తుంటుంది. హుడాపార్క్ ఏరియాకు వెళ్లివచ్చేటప్పుడు తన ఇద్దరు బిడ్డలను కూడా తోపుడు బండి మీద కూర్చోబెట్టుకొని వెంట తీసుకెళ్తూంటుందని 2017మార్చి10న జరిగిన సంఘటన ఫొటోతో సహా ఒక దినపత్రిలో వచ్చింది. భారతదేశంలో నేటికి ఐదు కోట్ల గ్రామీణ కుటుంబాలకు విద్యుత్‌సౌకర్యం లేక 24 కోట్లమంది ప్రజలు చీకట్లో మగ్గుతున్నారు. భారతదేశంలో సంపదకొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతున్నది. 2016సంవత్సరం ప్రపంచ కుబేరులలో ముఖేష్ అంబానీ 3,520కోట్లడాలర్లతో 19వస్థానంలో, లక్ష్మీమిట్టల్ 1680 కోట్లడాలర్లతో 56వస్థానం లో, అజీమ్ ప్రేమ్‌జీ 1580 కోట్ల డాలర్లతో 68వస్థానంలో, మిస్త్రీ1560కోట్ల డాలర్లతో 71వస్థానంలో, శివనాడార 1350 కోట్ల డాలర్లతో 89వస్థానంలో, దిలీప్ సింఘ్వీ 1170 కోట్ల డాలర్లతో 119వస్థానంలో, ఉదయ్‌కోటక్ 1030 కోట్ల డాలర్లతో 134వస్థానంలోఉన్నారు. అలాగే మిగతా గుత్తపెట్టుబడిదారులు 200లోపు స్థానాలలో ఉన్నారు. ముంబై నగరంలో 2015లో సైరస్ పునా వాలా లింకన్ హౌస్‌ను రూ. 750 కోట్లకుకొన్నాడు. కుమార్ మంగళంబిర్లా రూ.425కోట్లకు జతియాహౌస్‌ను కొన్నాడు. గోద్రెజ్ కుటుంబానికి చెందిన వ్యక్తులు ఒక హౌస్‌ను రూ. 372 కోట్లకు కొన్నారు. 2012లో సజ్జన్‌జిందాల్ ఒక హౌస్‌ను రూ. 400కోట్లకు కొన్నాడు. లక్ష్మీమిట్టల్ 30 సంవత్సరాల క్రితం లండన్‌లో ఒక హౌస్‌ను రూ.500 కోట్లకు కొన్నాడు. ఇక్కడ దోచుకున్నది అక్కడ పెట్టాడు. 2011లో ముఖేష్ అంబానీ 27అంతస్థుల్లో ఉన్న ఒక హౌస్‌ను రూ. 6700 కోట్లకు కొన్నాడు. భారతదేశంలో 70 శాతం సంపద కేవలం 57 మంది బిలియనీర్ల చేతుల్లో చిక్కుకొని ఉంది. అలాగే 84 మంది బిలియనీర్ల చేతుల్లో రూ. 18 లక్షల కోట్ల సంపద కేంద్రీకృతమై ఉంది. నేడు దేశంలో మొత్తం సంపద రూ. 211 లక్షల కోట్లు (నల్లధనం కాకుండా) ధనికుల సంపద గత 20ఏళ్లలో 15 శాతం పెరగగా, అట్టడుగున ఉన్న 10 శాతం ప్రజల సంపద 15శాతం పడిపోయింది. అంటే ఒకవైపు సంపన్నుల సంపద మరింత పెరుగుతుండగా పేదల సంపాదన దారుణంగా పడిపోతోందని చెప్పడానికి ఈ వ్యాసంలోని పై ఉదాహరణలే సాక్ష్యం.

అంతేగాక పెట్టుబడిదారులు తీసుకునే వార్షిక జీతాలు కూడా చాలా ఎక్కువగానే ఉన్నాయి. ఉదాహరణకు కుమార మంగళం బిర్లా వార్షిక జీతం రూ. 22.5 కోట్లు, టెక్‌మహీంద్ర కంపెనీ సిఈవో జీతం రూ. 151కోట్లు, టాటాగ్రూప్ సంస్థల ఛైర్మన్ చంద్రశేఖరన్ జీతం రూ. 26 కోట్లు. వీళ్లందరివి వ్యక్తిగత జీతాలు కాబట్టి ప్రతి ఏటా జీతాలను పెంచుకుంటారు. భారతదేశం 70 సంవత్సరాలలో స్వావలంబనకు, స్వయంసాధనకు స్వస్తిచెప్పింది. నేటికి విదేశీ పెట్టుబడులు, విదేశీ అప్పులు, విదేశీ సాంకేతిక పరిజ్ఞానంపై ఆధారపడుతున్నది. విదేశీపెట్టుబడులు దేశంలోకి దాదాపు రూ.20లక్షల కోట్లు రాగా, పరోక్ష పెట్టుబడులు దాదాపు రూ. 30లక్షల కోట్లు వచ్చి చేరాయి. అంటే విదేశీ దోపిడీ 41 శాతానికి పెరిగిందని లెక్కతేలింది. ఇందులో విదేశీ బీమా కంపెనీలు, విదేశీ బ్యాంకుల చొరబాటు కూడా ఎక్కువైంది. 2017-18 ఆర్థికసంవత్సరంలో బడ్జెట్‌లో ద్రవ్యలోటు రూ. 5,46,532కోట్లు ఉండగలదని అంచనా వేయగా అది మొదటి మూడుమాసాలకే రూ.4,42,000కోట్లకు చేరింది సుమా! అంటే 81శాతం ద్రవ్యలోటు మొదటి మూడుమాసాలకే ఎలా సంభవించింది? ప్రభుత్వరంగ బ్యాంకులకు పెట్టుబడిదారులు, వాణిజ్య, వ్యాపారవేత్తలు, భూస్వాములు, రాజకీయనాయకుల నుండి సుమారు రూ.12 లక్షల కోట్లు రుణబకాయిలు రావలసి ఉండగా, పాలకులు వాటిని మొండిబకాయిలుగా మార్చి రూ. 2.50 లక్షల కోట్లను గత ఐదేళ్లలో రహస్యంగా రుణమాఫీ చేశారు. మిగతా రూ. 9.50లక్షల కోట్లను ఎప్పుడు వసూలుచేస్తారు? అలాగే రూ. 6.11 లక్షల కోట్ల మేరకు పన్నుల బకాయిలు రావల్సి ఉన్నది. వీటిని ఎప్పుడు వసూలు చేస్తారు? ఈ దేశంలో దొంగలుపడ్డారు. 2015-16 సంవత్సరంలో వాణిజ్యలోటు రూ. 8,58,660 కోట్లుకాగా, 2016-17 సంవత్సరంలో రూ. 7,30,600 కోట్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2017-18లో మొదటి మూడు నెలల్లో వాణిజ్యలోటు రూ. 2,59,935 కోట్లకు చేరింది. ఎగుమతుల కంటే దిగుమతులు ఎక్కువ కావడంతో వాణిజ్యలోటు ఏర్పడుతోంది. 2016-17 సంవత్సరంలో భారతదేశం 215 మిలియన్ టన్నుల ముడి చమురును దిగుమతి చేసుకొంది. వీటి విలువరూ. 4,61,500 కోట్లు. ఈ పరాధీన బతుకు ఎన్నాళ్లు? 180 టన్నుల బంగారాన్ని దిగుమతి చేసుకోవడం వల్ల ఏటాసుమారు రూ.2.00లక్షల కోట్లు చెల్లించాల్సి వస్తున్నది. బంగారాన్ని పూర్తిగానూ, ముడిచమురును సగం దిగుమతి చేసుకోవడం మానేస్తే, వాణిజ్యలోటు సగానికి తగ్గుతుంది. విలాస వస్తువుల దిగుమతులను పూర్తిగా నిషేధించాలి.

భారతదేశ వ్యాప్తంగా 32 లక్షలకుపైగానే ఉన్న అసాంఘిక అక్రమ కార్యకలాపాలను సాగిస్తున్న విదేశీ విరాళాలను పొందుతున్న స్వచ్ఛంద సంస్థలను (ఎన్‌జీవోలను) విదేశ విరాళాల (నియంత్రణ) చట్టాన్ని తక్షణం రద్దు చేయాలి. ఈ సంస్థలు లెక్కలను చూపడం లేదు. ఆదాయం పన్ను రిటర్న్‌లను ప్రభుత్వానికి ఇవ్వడం లేదు. పన్నులను కట్టడంలేదు. కొన్నిసంస్థల అడ్రసులు ప్రభుత్వం దగ్గర లేవు. అయినా తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. ఇటీవల కాలంలో వీటి ద్వారా ఏటా దాదాపు 70 బిలియన్ డాలర్ల నిధులు భారతదేశంలోకి వస్తున్నాయని విదేశీమారకం ద్రవ్యనిల్వలు సమకూరుతున్నాయని పాలకులు సంబరపడుతున్నారు. కానీ దేశభద్రతకు ఈ నిధులు పెనుముప్పుగా దాపురించాయనే విషయాన్ని విస్మ రిస్తున్నారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకోవడం పాలకుల కు పరిపాటే. అలాగే దేశంలో ఆరు టెలికాం కంపెనీలు గత ఐదేళ్లలో ప్రభుత్వానికి ఇవ్వవలసిన రూ. 61,065 కోట్లను ఇవ్వడం లేదు. ఎగొట్టాలనే దురుద్దేశ్యంతో అవి రెవెన్యూ రాబడిని తక్కువగా చూపిస్తున్నాయి. కేజీబేసిన్‌లో ప్రభుత్వ కార్పొరేషన్ ఓఎన్‌జీసీకి చెందిన చమురు బావి నుండి గ్యాస్‌ను తీసుకున్న ముఖేష్ అంబానీ నుండి దాదాపు రూ.15వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు రావాలి. ఎందుకు వసూలు చేయడం లేదు? భారత పాలకులు ప్రజల ప్రయోజనాలను విస్మరించి పాలన చేస్తున్నారు కనుక ప్రజలు ఎదిరించాలి. ❐

(రచయిత: ప్రభుత్వ ఉపకార్యదర్శి(రిటైర్డ్))

స్వాతంత్ర్యోద్యమంలో తెలుగు నేల భాగస్వామ్యం చిరస్మరణీయం

రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త: నాడు మద్రాసు ప్రెసిడెన్సీలో ఉన్న తెలుగు నేల జాతీయోద్యమంలో, స్వాతంత్ర్య పోరాటంలో కీలకపాత్ర పోషించిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గుర్తు చేశారు. ఎందరో వీరుల త్యాగాలు, ఆత్మబలిదానంతో, దేశం స్వాతంత్ర్యం సాధించుకుందన్నారు. రాష్ట్ర ప్రజలకు, దేశ విదేశాల్లోని తెలుగువారికి ఆయన స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిత్తూరు జిల్లాలో పాలెగాళ్లు క్రీ.శ.1800లో తిరుగుబాటు చేశారని, 1943లో కర్నూలు జిల్లాలో ఉయ్యాలవాడ నరసింహారెడ్డి బ్రిటిష్ వారిని ప్రతిఘటించి అమరుడయ్యాడని గుర్తు చేశారు. దేశ చరిత్రలోనే అల్లూరి సీతారామరాజు నేతృత్వంలో సాగిన మన్యం అడవిబిడ్డల పోరాటం చిరస్మరణీయమైనదన్నారు. సైమన్ కమిషన్ రాక సందర్భంలో తూటాలకు భయపడక, టంగుటూరి ప్రకాశం పంతులు చూపిన ధైర్యసాహసాలు కలకాలం స్ఫూర్తిదాయకమన్నారు. ఆకాశంలో సగర్వంగా రెపరెలాడుతున్న జాతీయపతాకాన్ని రూపొందించింది తమ రాష్ట్రానికి చెందిన పింగళి వెంకయ్య అని చెప్పడానికి తామెంతో గర్విస్తున్నామన్నారు. విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ చిత్తూరు జిల్లా మదనపల్లి బీటీ కళాశాలలో 'జనగణమన' గీతాన్ని 1919లో బెంగాలీ భాష నుంచి ఆంగ్లంలోకి అనువదించారని, ఆ కళాశాల ప్రిన్సిపాల్ భార్య మార్గరెట్ క్యూజిన్స్ స్వర కల్పన చేశారని తెలిపారు. అటువంటి చరిత్ర ఉన్న చిత్తూరు జిల్లా తిరుపతిలో శ్రీవారి ఆశీస్సులతో ఈ పర్యాయం రాష్ట్ర ప్రభుత్వం స్వాతంత్ర్య దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వివరించారు. తినడానికి తిండి, ఉండటానికి ఇల్లు, కట్టుకోవడానికి దుస్తులు లేకపోతే స్వాతంత్ర్యానికి అర్థం లేదన్నారు. సంక్షేమ రాజ్య సిద్ధాంతానికి, అభివృద్ధి కార్యక్రమాలతో రాష్ట్ర పురోభివృద్ధికి తమ ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన తరువాత అధికారంలోకి వచ్చిన తరువాత తాము 22.5



మిలియన్ యూనిట్ల విద్యుత్తులోటును అధిగమించామని, రాష్ట్రాన్ని మిగులు విద్యుత్తు ఉత్పత్తి రాష్ట్రంగా తీర్చిదిద్దామని గుర్తు చేశారు. విద్య, పశుగ్రాస, ఉపాధి, సమాచార, వ్యక్తిగత ఆదాయ బధ్రత కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పట్టిసీమను రికార్డు సమయంలో పూర్తి చేసి నదుల అనుసంధానం ద్వారా రెండేళ్లుగా గోదావరి జలాలతో కృష్ణాడెల్టాలో పంటలు కాపాడామని గుర్తు చేశారు. ఈ ఏడాది జూన్‌లోనే డెల్టాకు నీరిచ్చామన్నారు. దిగువన డెల్టాకు వచ్చే కృష్ణానది నికర జలాలతో రాయలసీమకు నీరిస్తున్నట్లు ముఖ్యమంత్రి వివరించారు. పోలవరం ప్రాజెక్టును 2019లో పూర్తిచేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. గడిచిన మూడేళ్లలో 11వేల కిలోమీటర్ల మేర సిసిరోడ్లు గ్రామీణ ప్రాంతాల్లో నిర్మించామన్నారు. పేదరికంలేని, ఆర్థిక అసమానతలులేని సమాజాన్ని సృష్టించడం తమ ధ్యేయమని చంద్రబాబు అన్నారు. రూ.16వేల కోట్ల ఆర్థిక లోటుతో నవ్యాంధ్రప్రదేశ్ ప్రయాణం ప్రారంభమైందని, అయినా తాము రైతు రుణ ఉపశమనం కింద రూ. 24 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. నెలకు 48 లక్షల మందికి పెన్షన్లు ఇస్తున్నామని చెప్పారు.

శ్రీవారి కొలువులో నేడు గోకులాష్టమి

- 16న ఉట్లోత్సవం - పలు ఆర్జిత సేవలు రద్దు

తిరుమల, ఆగస్టు 14, ప్రభాతవార్త: తిరుమలలో వెలసిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం గోకులాష్టమి ఆస్థానం,16వతేదీ బుధవారం ఉట్లోత్సవం అత్యంతవైభవంగా జరగనున్నాయి. గోకులాష్టమి పర్వదినం పురస్కరించుకుని 15వతేదీ రాత్రి 8గంటలనుంచి 10గంటల వరకు శ్రీవారి ఆలయంలోని బంగారువాకిలిచెంత గోకులాష్టమి ఆస్థానాన్ని వైదికులు నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఉగ్రశ్రీనివాసమూర్తి, శ్రీదేవిభూదేవి శ్రీకృష్ణస్వామి ఉత్సవమూర్తులకు ఏకాంతంలో తిరుమంజన కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం ద్వాదశారాధన కార్యక్రమం నివేదిస్తారు. శ్రీకృష్ణస్వామివారికి ప్రబంధ శాత్తుమొరై సమర్పణ చేస్తారు. అనంతరం సర్వభూపాల వాహనంపై ఉపస్థితుడై వున్న శ్రీకృష్ణస్వామివారి ఎదుట పురాణపఠనం చేస్తారు. ఉదయం గోగర్భండ్యామ్ సమీపంలోని ఉద్యానవనంలో కాళీయమర్ధనుడు శ్రీకృష్ణుడికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తారు.

ప్రభుత్వ స్వాతంత్ర్య వేడుకలకు తిరుపతిలో సిఎం చంద్రబాబు

- నేటి ఉదయం జెండా ఆవిష్కరణ

తిరుపతి, ఆగస్టు 14, ప్రభాతవార్త: సిఎం చంద్రబాబునాయుడు తిరుపతిలో మంగళవారం ఉదయం జరిగే 71వ స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు సోమవారం సాయంత్రం తిరుపతికి చేరుకున్నారు. తిరుపతిలో అవిలాల మార్గంలో నిరుపేదలకోసం నిర్మించిన 260 ఇళ్లను ప్రారంభించారు. బహిరంగ సభలో ప్రసంగించారు. అనంతరం ఎంఆర్‌పల్లి సమీపంలోని ఇఎస్ఐ ఆస్పత్రి ప్రాంతంలో అధునాతనంగా నిర్మించిన ఎసిబి, విజిలెన్, ఇంటెలిజెన్స్ కార్యాలయాలను ముఖ్యమంత్రి ప్రారంభించారు. సోమవారం సాయంత్రం తిరుపతిలో చేరుకున్న చంద్రబాబునాయుడు రాత్రికి ఇక్కడే బసచేస్తున్నారు. మంగళవారం ఉదయం 8 గంటలకు ప్రముఖులు స్టేడియం చేరుకుని 8.30-9 గంటల మధ్య జాతీయ పతాకం ఎగురవేస్తారు. 68 మందికి పతకాలు, ఇండియన్ పోలీసు మెడల్, పోలీసు సేవాపతకాలను ప్రభుత్వం తిరుపతి వేడుకల్లోనే ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా సిఎం రాకతో జిల్లా కలెక్టర్ ప్రద్యుమ్న, తిరుపతి అర్బన్ ఎస్పీ అభిషేక్‌మహంతి, అడిషనల్ ఎస్పీలు ఎంవిఎస్‌స్వామి, శ్రీనివాసులు,రేణిగుంట డిఎస్పీ నంజుండప్ప పర్యవేక్షణలో భద్రత కొనసాగుతోంది. మంగళవారం ఉదయం 12గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుని విజయవాడకు వెళతారు.

విజయవాడలో తొలిసారిగా మెగా నర్సరీ ఎక్స్‌పో


-ప్రారంభించనున్న మంత్రులు యనమల, సోమిరెడ్డి
-ఉద్యానవనశాఖ కమిషనర్ చిరంజీవిచౌదరి



విజయవాడలో సోమవారం మీడియాతో మాట్లాడుతున్న ఉద్యానవనశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి

విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త: ఉద్యాన రంగాన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లో ప్రోత్సహించేందుకు తొలిసారిగా విజయవాడలో ఈ నెల 15నుంచి 18వ తేదీ వరకు సేంద్రీయ, నర్సరీ మెగా ఎక్స్‌పో వేదికగా నిలుస్తుందని ఉద్యావనశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి చెప్పారు. సోమవారం విజయవాడలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సేంద్రీయ పంటల ఉత్పత్తి, మార్కెటింగ్, నర్సరీ యాజమన్యాం ఉత్పత్తుల ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సిఐఐ ఐకావా(ఐసిసిఓఏ)ల సౌజన్యంతో ఈ ఎక్స్‌పో నిర్వహిస్తున్నామని తెలిపారు. దీని ద్వారా రైతులు, రైతు సంఘాలు ఉత్పత్తి చేసిన సేంద్రీయ ఉత్పత్తులను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేయుటకు మంచి అవకాశాలకు ఈ ఎక్స్‌పో వేదికగా నిలుస్తుందన్నారు. ఈ ఎక్స్‌పోను రాష్ట్ర ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు, వ్యవసాయశాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ఇతర మంత్రులు ప్రారంభిస్తారని తెలిపారు.ఈ మూడు రోజుల్లో ఒక రోజు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈ ఎక్స్‌పోను సందర్శిస్తారని తెలిపారు. కడియం నర్సరీలో 25నుంచి 35వేల మంది వరకు పనిచేస్తున్నారని, కడప రైల్వే కోడూరులో మామిడి ఎగుమతి తయారికి ప్రసిద్ధి గాంచిందన్నారు. ఇలా రాష్ట్రంలో చాలా చిన్న, మధ్య తరహా నర్సరీలు 106ఉన్నాయని, వీటికి 50శాతం ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో మొత్తం 16లక్షల హెక్టార్లలో ఉద్యాన రంగం పంటలు పండిస్తుండగా, 11లక్షల హెక్టార్లులో పండ్లు పంటలు పండిస్తుండగా, 56లక్షల హెక్టార్లలో కూరగాయలు, స్లైసెస్ పంటలు పండిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యానపంటల సాగును ప్రోత్సహిస్తూ రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడానికి కృషి చేస్తుందని ఇందులో బాగంగా గత 3సంవత్సరాలుగా ఉద్యాన పంటల సాగు, బిందు సేద్యానికి రూ.2,032కోట్లు కేటాయించామని, ఈ ఆర్థిక సంవత్సరానికి 1,463కోట్లు కేటాయించామని తెలిపారు. లక్ష మంది కొబ్బరి రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని కొబ్బరి భీమా పథకాన్ని ప్రవేశపెట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిందు, తుంపర్ల సేద్యాన్ని ప్రోత్సహిస్తుందని, 2017-18సంవత్సరంలో 2,06,700హెకార్ల లక్ష్యంగా నిర్ణయించామన్నారు. మామిడి, జీడి మామిడి, కూరగాయల పంటలలో సేంద్రీయ వ్యవసాయ పద్ధతులు పాటించుటకు ఎకోవా, సిమ్‌ఫెడ్ కంపెనీలు ఒక్కొక్కరికి 4,250హెక్టార్లను లక్ష్యంగా కేటాయించి అమలు చేస్తున్నామన్నారు. ఈ సంవత్సరంలో 21,479హెక్టార్ల విస్తీర్ణంలో మామిడి, అరటి, బొప్పాయి, జీడిమామిడి, కోకోవా మొదలగు పంటల కొత్త తోటల పంటల ఏర్పాటు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందన్నారు. కేంద్ర, రాష్ట్ర పథకాల ద్వారా 1,463,31కోట్లను 2017-18సంవత్సరంలో ఉద్యానశాఖకు కేటాయించగా ఇందులో రూ.1,100కోట్లు మైక్రో ఇరిగేషన్‌కు కేటాయించామన్నారు. ఆంధ్రప్రదేశ్ మైక్రో ఇరిగేషన్‌లో దేశంలో రెండవ స్థానంలో ఉందన్నారు. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఇంత స్థాయిలో మైక్రో ఇరిగేషన్ చేపట్టలేదన్నారు. మైక్రో ఇరిగేషన్‌లో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు అర్జించటానికి అధికంగా అవకాశాలు ఉంటాయన్నారు. సిఐఐ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జ్యోతికుమార్ మాట్లాడుతూ ఈ ఎక్స్‌పోలో 40ఆర్గానిక్ కంపెనీలు, 35నర్సరీలు, ఇంక్యుబేషన్ అయ్యాయని మొత్తం 140వరకు అన్ని రకాల కంపెనీలు పాల్గొంటున్నాయనానరు. ఉద్యానశాఖ డిప్యూటి డైరెక్టర్ హనుమంతురావు మాట్లాడుతూ ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రోత్సహించడంతోపాటు వాటికి సర్టిఫికేషన్ ఇవ్వడానికి ఐకో ద్వారా 500మంది రైతులను ఎపిక చేసినట్లు తెలిపారు. ఈ ఎక్స్‌పోలో రైతులు, నగరవాసులు భాగస్వామ్యం అయ్యి ఉపయోగించుకోవాలని కోరారు.

సత్యవరప్రసాద్‌కు సిఎం చంద్రబాబు పరామర్శ



వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని ఆస్పత్రి డాక్టర్లను అడిగి తెలుసుకుంటున్న సిఎం చంద్రబాబు

విజయవాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త: రోడ్డు ప్రమాదానికి గురైై విజయవాడలోని ఆయూష్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న ముఖ్యమంత్రి సన్నిహితుడు మేకా వీరవెంకటసత్యవరప్రసాద్‌ను సోమవారం సిఎం చంద్రబాబు పరామర్శించారు. చికిత్స అందిస్తున్న వైద్యుల నుండి వరప్రసాద్ ఆరోగ్య పరిస్థితిని ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. ప్రమాదానికిగురై తీవ్రగాయాలతో ఆయూష్ ఆసుపత్రిలో చికిత్సకోసం చేరిన వరప్రసాద్‌కు ఐసియులో నిపుణుల పర్యవేక్షణలో అత్యుత్తమ వైద్య సహాయాన్ని అందిస్తున్నట్లు డాక్టర్లు తెలిపారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని ముఖ్యమంత్రికి వివరించారు. అనంతరం ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ వరప్రసాద్‌కు మెరుగైన వైద్యసహాయంకోసం వేరేఏదైనా ఆసుపత్రిలో లభిస్తుందని భావిస్తే.. తరలించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. వైద్యపరంగా అన్నివిధాలా ఆదుకుంటామనన్నారు. త్వరలో ఆయన కోలుకోవాలనే ఆశాభావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వెంట మంత్రి దేవినేని, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ రామానుజయ, ఎంవివిఎస్ వరప్రసాద్, ఆయూష్ ఆసుపత్రికి చెందిన ఎమ్‌డి కోడూరు గోపాలకృష్ణ, ఛైర్మన్ రమేష్‌బాబు, రాజశేఖర్, పిఎస్ఎస్ చౌదరి, కిషోర్‌బాబు, ప్రసాద్ తదితరులున్నారు.

ట్యాంపరింగ్ కేసులో సర్వే ఇన్‌స్పెక్టర్ అరెస్టు

మాజీ ఎమ్మార్వో శంకరరావు సహకారంతోనే రూ.550 కోట్ల ప్రభుత్వ భూముల రికార్డులు మార్చిన వైనం

విశాఖ క్రైం, ఆగస్టు 14, ప్రభాతవార్త: విశాఖ నగరంలో వందల కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను ట్యాంపరింగ్ చేసిన సర్వే ఇన్‌స్పెక్టర్‌ను పోలీసులు సోమవారం అరెస్టు చేశారు. దీనికి సంబంధించిన వివరాలను పోలీసు సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పోలీసు కమిషనర్ టి.యోగానంద్ తెలియజేశారు. మధురవాడ, కొమ్మాది, పీఎం పాలెం గ్రామాల్లో ప్రభుత్వ భూములు ట్యాంపంగ్ అయినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు దర్యాప్తు గావించాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ తహశీల్దార్ ఎస్.భాస్కర్‌రెడ్డికి ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఆయన రికార్డులలో పేర్లు మార్చబడినట్టు తెలుసుకున్న అనంతరం ఆరిలోవ పోలీసులకు ఈనెల 2వ తేదీన ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమిషనర్ యోగానంద్ ఆదశాలతో ద్వారకా సబ్‌డిజన్ ఏసీపీ రామచంద్రరావు నేతృత్వంలో సీఐ తిరుపతిరావు ఆధ్వర్యంలో భూట్యాంపరింగ్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు గావించారు. ఈ దర్యాప్తులో సర్వేవిభాగంలోనే సర్వేఇన్‌స్పెక్టర్ జీఎన్.గణేశ్వరరావు అప్పటి మాజీ తహశీల్దార్ ఎం.శంకరరావును ప్రలోభపరిచి ఆయనకు మారుతీ సిఫ్ట్‌కారును కోటిరూపాయలు విలువ చేసే త్రీబెడ్‌రూమ్ ప్లాట్‌ను లంచంగా ఇచ్చి పరదేశిపాలెం గ్రామంలోనే సుమారు రూ.550కోట్ల విలువ చేసే 55.35సెంట్ల ప్రభుత్వ భూములను ట్యాంపరింగ్ చేశారు. గణేశ్వరరావుకు సంబంధించిన 30మంది పేరిట రికార్డులను మార్చారు. అంతేకాకుండా ఆభూములు రిజిస్టర్ అవ్వకపోవడంతో కోర్టును తప్పుదోవ పట్టించిన ఉత్తర్వులు తెచ్చి అతనికి సంబంధించిన 30మంది పేరిట భూములను రిజిస్ట్రేషన్ చేయించాడు. ప్రభుత్వ భూములు కబ్జా వ్యవహారాలపై సిట్‌కు అందిన ఫిర్యాదుల మేరకు పరదేశిపాలెంలోనే ప్రభుత్వ భూముల రికార్డుల్లో పేర్లు మారినట్లు సిట్ తెలుసుకొని కలెక్టర్ ప్రవీణ్‌కుమార్‌కు తెలియజేసింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు ఇవ్వడంతో సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావు చేసిన భూట్యాంపరింగ్ వ్యవహారం బయటపడింది. అతనిపై ఆరిలోవ పోలీసులు 406,409,465,466,467,468, 471,477, 477- ఏ, 420, 120బి, ఐపీసీ కింద కేసులు నమోదు చేసారు. అనంతరం గణేశ్వర రావును ఆదివారం హైదరాబాద్‌లో అదుపులోకి తీసుకున్నారు. గణేశ్వరరావు ఇంటితో పాటు అతని డ్రైవర్ ఇంట్లో సోదాలు జరిపారు. ఈ సోదాల్లో 145పట్టాదారు పాసుపుస్తకాలు, 27మంది వ్యక్తుల పేరిట ఐబీ రిజిస్టర్‌లో అక్రమంగా పేర్లు నమోదుచేసిన రికార్డులు విజయనగరం మాన్సాస్ ఓల్డ్ ట్రస్ట్ డీడ్, ఫసలాకి రిజిస్టర్స్‌కు సంబందించిన జెరాక్స్ కాపీలు, డీఫామ్ పట్టాలు, సర్వేఅండ్ సెటిల్‌మెంట్ రిజిస్టర్, 59ఖాళీ మహారాజాస్ పట్టాలు, 98నైన్డీ పట్టాలు, 40 టైటిల్ డీడ్స్, 30ఖాళీ ఇళ్ల మంజూరు పట్టాలు, రెవెన్యూ అధికారుల సంతకాలతో కూడిన ఆల్బమ్, మరికొన్ని డాక్యుమెంట్లను స్వాదీన పరుచుకున్నారు. అనంతరం సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావును అరెస్టుచేసి ప్రత్యేక ఏసీబీ న్యాయస్థానంలో ప్రవేశపెట్టారు. సర్వే ఇన్‌స్పెక్టర్ గణేశ్వరరావుకు ప్రభుత్వ భూముల ట్యాంపరింగ్‌లో సహకరించిన మాజీ తహశీల్దార్ ఎం.శంకరావును ఇప్పటికే సిట్ ట్యాంపరింగ్‌కేసులో అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించింది. ఈ సమావేశంలో డీసీపీ 1 ఫకీరప్ప, ఎస్‌బీ ఏడీసీపీ రవికుమార్, ద్వారకా ఏసీపీ రామచంద్రరావు, ఎస్‌బీ ఏసీపీ ఎం.ఆర్.కే. రాజు, ఎస్‌బీ సిఐ అప్పలనాయుడు పాల్గొన్నారు.



భూ ట్యాంపరింగ్ కేసు అరెస్ట్ వివరాలను వెల్లడిస్తున్న పోలీసు కమిషనర్ టి.యోగానంద్

ఎలక్షన్...టెన్షన్‌తో తలలు పట్టుకుంటున్న 'నేతలు'

- బిజెపి సీట్ల కేటాయింపుపై తెగని ఉత్కంఠ
- కాపు సామాజికవర్గంపై ఎడతెగని చర్చ

కాకినాడ, ఆగస్టు 14, ప్రభాతవార్త ప్రతినిధి: ఏడేళ్ళ తరువాత జరుగుతున్న కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలు ఇప్పుడు రాజకీయ పార్టీలకు పెద్ద తలనొప్పిగా మారాయి. ఒకరకంగా చెప్పాలంటే ఈ ఎన్నికలు అధికార తెలుగుదేశం, ప్రతిపక్ష వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు రెండింటికీ అగ్ని పరీక్ష అనే చెప్పాలి. నగర పాలక సంస్థ పరిధి మొత్తం యాభై డివిజన్లకు గాను, 48 డివిజన్లకు ఎన్నికలు జరుగుతుండటం..ఆపై నామినేషన్, దరఖాస్తుల పరిశీలన ప్రక్రియ పూర్తయిన విషయం తెలిసిందే. నెలరోజుల వ్యవదిలోనే ఎన్నికల తతంగాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు ఎన్నికల కమీషన్ నోటిఫికేషన్ కూడా హుటాహుటీన విడుదల చేసిన విషయం కూడా విధితమే. ఈ నేపద్యం ఎన్నికల సమయం తక్కువగా ఉండటం, అభ్యర్థుల ఎంపిక వ్యవహారం పెద్ద తలనొప్పిగా మారడం వంటి అంశాలు ప్రధానంగా తెదేపా, వైకాపా రెండు పార్టీల నేతలకు తలనొప్పి తెప్పిస్తున్నాయి. పైకి మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నా, ఒకవేళ విజయాన్ని అందుకోలేని పరిస్థితిలో ఆయా పార్టీల అగ్రనాయకత్వాలకు ఏ విధమైన సంకేతాలు వెళతాయోనన్న టెన్షన్ ఆ రెండు పార్టీల నేతలను వెంటాడుతోంది. భాజపాతో పొత్తు కుదిరిన నేపద్యం ఆ పార్టీకి తొమ్మిది డివిజన్లను అధికార తెదేపా కేటాయించాల్సి వుంది. అయితే భాజపా మాత్రం దాదాపుగా 24 డివిజన్లలో తమకు గెలిచే సత్తా ఉందని పార్టీ అభ్యర్ధులు బరిలోకి దిగారు. ఇప్పుడు గట్టి బలమున్న డిజన్లలోనే తమకు సీట్లు కేటాయించాలని భాజపా పట్టుబడుతోంది. భాజపా సూచిస్తున్న డివిజన్లను కేటాయించేందుకు తెదేపా అభ్యర్ధులు సుముఖత వ్యక్తం చేయకపోవడంతో తెదేపా, భాజపా పొత్తుపై ఇంకా ఉత్కంఠ కొనసాగుతూనే ఉంది. తెదేపా గెలిచే డివిజన్లను భాజపాకు కేటాయిస్తే, ఎన్నికల్లో పార్టీ దెబ్బతినే ప్రమాదం ఉందని తెదేపా నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లాకు చెందిన మంత్రులు యనమల రామకృష్ణుడు, చినరాజప్ప ఇద్దరి కోర్టులో పెండింగ్‌లో ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారంలో మాత్రం కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మిసత్యనారాయణమూర్తి, కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు ఇద్దరూ తలలుపట్టుకుంటున్నారు. పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూ ఎన్నో ఏళ్ళుగా పార్టీ అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా డివిజన్లలో పనిచేస్తున్న తమని కాదని భాజపాకు టిక్కెట్లు కేటాయిస్తే తమ రాజకీయ పరిస్థితి ఏమిటన్న ప్రశ్నను ఈ ఇద్దరు ఎమ్మెల్యేల వద్ద కార్పొరేటర్ ఆశావహులు లేవనెత్తుతున్నారు. తలనొప్పులు తెప్పిస్తున్న కొన్ని డివిజన్లలో స్థానిక నేతలకు నచ్చజెప్పేందుకు ఎమ్మెల్యేలు ఇద్దరూ ప్రయత్నిస్తున్నా, అందుకు తగ్గట్టుగా రిజల్ట్ రాకపోవడం ఇప్పుడు ఆ ఇద్దరు ఎమ్మెల్యేలను కలవరపాటుకు గురిచేస్తోంది. పార్టీ అగ్రనాయకత్వం ఆదేశాల మేరకు భాజపాకు ఏఏ డివిజన్లు కేటాయించాలనే దానిపై తెదేపాలో మాత్రం ఇంకా సరైన స్పష్టత కనిపించడం లేదు. కాకినాడ రూరల్ నియోజక వర్గ పరిధిలో ఆరింటిలో మూడింటిని, కాకినాడ సిటీ నియోజక వర్గ పరిధిలో నలభై రెండింటిలో ఆరు డివిజన్లను కేటాయిస్తారన్న గట్టి నమ్మకంతో భాజాపా ఉంది. అయితే కాకినాడ రూరల్‌లో ఒక డివిజన్‌ను, కాకినాడ సిటీలో ఎనిమిది డివిజన్లను కేటాయించేందుకు తెదేపా సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం ఆదివారం ఒక కొలిక్కి వచ్చే అవకాశం ఉందని భాజపా నేతలు చెబుతున్నారు. అధికార పార్టీ నుంచి ఒకొక్క డివిజన్‌లో నలుగురైదుగులు అభ్యర్ధులు కార్పొరేటర్ టిక్కెట్‌ను ఆశిస్తున్నారు. వీరిలో ఎవరికి కేటాయించాలనే దానిపై ఆ పార్టీ నేతలు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. ఎందుకంటే ఒకొక్క డివిజన్‌లో ఇద్దరు ముగ్గురు సమాన బలమైన అభ్యర్ధులు ఉండటం..ఆపై ఎవరిని కాదంటే వారితో ఏ విధమైన ఇబ్బందులు ఎదురవుతాయనే వ్యవహారం ఇప్పుడు ఆ పార్టీ నేతలకు తలనొప్పిని తెప్పిస్తోంది. ఈ నేపద్యం తలనొప్పిగా ఆన్న డివిజన్లలో స్థానిక క్యాడర్‌తో తెదేపా నేతలు చర్చలు ముమ్మరం చేసి, బుజ్జగించే ప్రయత్నాలకు తెరతీసారు. ఇదే పరిస్థితి ప్రతిపక్ష వైకాపా పార్టీలో కూడా నెలకొంది. ఒకొక్క డివిజన్‌లో నలుగురైదుగురు తక్కువ గాకుండా ఆ పార్టీ కార్పొరేటర్ టిక్కెట్లును ఆశిస్తున్నారు. వీరిలో ఒకరికే భిఫారం ఇవ్వాల్సి ఉండటంతో, ఎవరిని కాదంటే ఎవరితో తలనొప్పులు ఎదురౌతాయోనన్న ఆందోళన ఆ పార్టీ నేతలను వెంటాడుతోంది. వైకాపా సిటీ కో ఆర్డినేటర్లుగా ఉన్న మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ మంత్రి ముత్తా గోపాలకృష్ణ తనయుడు ముత్తా శశిధర్ ఇద్దరూ తమ తమ అనుచరగణాన్ని రంగంలోకి దించారు. ఈ ఇద్దరి మధ్య సయోధ్య కుదిర్చి, సీట్లు కేటాయింపులో ఏకాభిప్రాయానికి రావల్సి వుంది. ఈ వ్యవహారం ఇప్పుడు జిల్లా పార్టీ అద్యక్షుడు కురసాల కన్నబాబు, పార్టీ ముఖ్యనేతలు ధర్మాన ప్రసాదరావు, విజయసాయిరెడ్డి, బొత్స సత్యనారాయణ కోర్టులో తేలాల్సి వుంది. సమయం దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్ధుల ఎంపిక వ్యవహారం ఆ పార్టీ నేతల్లో ఉత్కంఠను రేపుతోంది. వైకాపా నుంచి కూడా కొన్ని డివిజన్లలో సమాన బలమైన ఇద్దరేసి హేమాహేమీలు నామినేషన్లు వేశారు. ఇప్పుడు ఇటువంటి డివిజన్లలో ఎవరికి భిఫారం ఇవ్వాలనే దానిపై ఎడతెగని ఉత్కంఠ ఆ పార్టీలో కొనసాగుతోంది. ఇప్పుడు నగరంలో బలమైన కాపు సామాజిక వర్గం ఏ పార్టీవైపు మొగ్గు చూపనుందనే దానిపై సుదీర్ఘ చర్చ కొనసాగుతోంది. కాపులను బిసిల్లో చేర్చి రిజర్వేషన్లు కల్పించాలని మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం పోరాటం చేస్తుండటం..ఆ పోరాటానికి చంద్రబాబు ప్రభుత్వం నుంచి అనుమతి లభించకపోవడం ఇప్పుడు కాకినాడ నగర పాలక సంస్థ ఎన్నికలపై ఆ ప్రభావం ఎంత మేర ఉంటుందనే దానిపై చర్చ నడుస్తోంది. ముద్రగడ వ్యవహారాన్ని క్యాష్ చేసుకుని మెజార్టీ కాపు ఓటర్లను తమ వైపుకు తిప్పుకునేందుకు ప్రతిపక్ష వైకాపా వ్యూహాలను సిద్ధం చేస్తుండగా, వాటిని తిప్పికొట్టేందుకు మేయర్ పీఠాన్ని కాపు సామాజిక వర్గానికి ఇస్తామని..కాపులకు మేలు జరిగిందంటే అది కేవలం తెదేపా పాలనలోనే అంటూ విస్తృత స్థాయిలో ప్రచారం చేపట్టి ప్రతిపక్ష వైకాపాకు చెక్ పెట్టేందుకు అధికార తెదేపా వ్యూహాలకు పదునుపెడుతోంది. బలమైన కాపు సామాజిక వర్గం ఎటువైపు మొగ్గుచూపితే అటువైపు నగర పాలక సంస్థపై ఆ పార్టీ జెండా రెపరెపలాడనుందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ నేపద్యం తెదేపా, వైకాపా రెండు పార్టీలు కూడా కాపు సామాజిక వర్గం ఓట్లుపైనే ప్రధానంగా కన్నేసాయి. ఎన్నిఎలా వున్నా ఎన్నికల్లో పార్టీని గట్టెక్కిచ్చకపోతే స్థానికంగా ఉన్న తెదేపా ముఖ్య నేతలు, ప్రతిపక్ష వైకాపా నేతలు మాత్రం రాజకీయంగా అప్రతిష్టను మూటగట్టుకోవల్సి వస్తోంది.

మావుళ్లమ్మకు బంగారు వడ్డాణం

కేజీ 349 గ్రాములు బంగారంతో చేయించిన అజ్ఞాత భక్తుడు



బంగారు వడ్డాణంను ఈవో చక్రధరరావుకు అందిస్తున్న ఎమ్మెల్యే రామాంజనేయులు

భీమవరం టౌన్, ఆగస్టు 14, ప్రభాతవార్త: భీమవరంలో వేంచేసివున్న మావుళ్ళమ్మకు అలంకరించేందుకు హైదరాబాద్‌కు చెందిన ఒక అజ్ఞాత భక్తుడు రూ. 40లక్షలు విలువైన 1కేజి 349 గ్రాముల బంగారంతో చేయించిన వడ్డాణంను బహుకరించారు. సోమవారం భీమవరం ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా వడ్డాణంను అమ్మవారికి అందించినట్లు ఆలయ ఈవో, సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు చెప్పారు. ప్రత్యేక పూజలు అనంతరం బంగారు వడ్డాణంను అమ్మవారికి అలంకరించారు. కార్యక్రమంలో ఎయంసి ఛైర్మన్ కోళ్ళ నాగేశ్వరరావు, సహాయ కమీషనర్ నల్లం సూర్యచక్రధరరావు, ధర్మకర్తల మండలి ఛైర్మన్ కార్మూరి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తలు అడ్డగర్ల ప్రభాకరగాంధీ, దేవరపల్లి వెంకటేశ్వరరావు, శిరిగినీడి చంద్రశేఖర్, అడ్డాల సత్యనారాయణ, కట్టా వెంకటేశ్వరరావు, లంకి శ్రీనువాసురావు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

కేజ్ కల్చర్ ద్వారా మత్స్య పరిశ్రమను ప్రోత్సహిస్తాం

మత్స్యశాఖ, ఇఫ్లూపై కేంద్రమంత్రి దత్తాత్రేయ సమీక్ష



సోమవారం మత్స్య, ఇఫ్లూ అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న కేంద్రమంత్రి దత్తాత్రేయ

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: రాష్ట్రంలో 70కోట్ల చేపల సీడ్ వేసినా ఉత్పత్తి తక్కువగా వస్తోందని, కొత్త పరిజ్ఞానం ఉపయోగించి కేజ్ కల్చర్‌ద్వారా చేపల ఉత్పత్తిని పెంచేందుకు చర్యలు తీసుకుటామని కేంద్ర కార్మిక, ఉపాధి కల్పన శాఖ మంత్రి బండారు దత్తాత్రేయ ప్రకటించారు. సోమవారం దిల్‌కుషా అతిథిగృహంలో కేంద్ర మత్స్య శాఖ, ఇఫ్లూ యూనివర్సిటీలపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో 100 కేజ్ కల్చర్ కేంద్రాల అభివృద్ధికి కేంద్రం నుంచి నిధులు ఇస్తామన్నారు. కూకట్‌పల్లి, నాచారం, బేగంబజార్, దోమల్‌గూడలో చేపల మార్కెట్ల ఏర్పాటుకు 9కోట్లుమంజూరైతే, 4 కోట్లు విడుదలయ్యాయన్నారు. కానీ రాష్ట్రం పనులు ప్రారంభించలేదని, విడుదలైన నిధులు సద్వినియోగం చేస్తే మిగిలిన నిధులు కూడా విడుదల చేస్తామన్నారు. ఈ సమీక్షకు మత్స్య అభివృద్ధి మండలి సిఇఒ రాణి కుముదిని, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఇక ఇఫ్లూను మోడల్ అంతర్జాతీయ విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటామని దత్తాత్రేయ హామీచ్చారు. పోచంపల్లిలో 100 ఎకరాలు రాష్ట్రం ప్రభుత్వం ఇచ్చిందని, ఇక్కడ ఫ్లోరైడ్ సమస్య ఉందని, దీనికి బదులు మరోచోట 200 ఎకరాలు ఇస్తే మూడూళ్లలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధికి సహకరిస్తామని ఆయన పేర్కొన్నారు. 9 భాషాల్లో ఆన్‌లైన్‌లో ఉచిత కోర్సులు నేర్పించేందుకు ఇఫ్లూ ఏర్పాట్లు చేస్తోందన్నారు. ఫిర్జాదిగూడలోని 5 గ్రామాలు దత్తత తీసుకుని పాఠశాలల్లో ఆంగ్ల భాష నేర్పిస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 10 వేల పాఠశాలల్లో ఇంగ్లీష్ విద్య అభివృద్ధికి సహకరించేందుకు ఇఫ్లూ సిద్ధంగా ఉందన్నారు. మల్లేపల్లి ఐటిఐని మోడల్ ఐటిఐగా అభివృద్ధి చేసేందుకు నూతనంగా 10 కొత్త కోర్సులు ప్రవేశపెడుతున్నామని దత్తాత్రేయ పేర్కొన్నారు. మల్లేపల్లి ఐటిఐని మోడల్ ఐటిఐగా కేంద్రం ఎంపిక చేసిందని, మారుతి సుజుకితో ఎంఓయూ ప్రతిపాదనకు 10 కోట్లను కేటాయించామన్నారు ముషీరాబాద్‌లో కూడా ఐటిఐని అభివృద్ధి చేస్తామని కేంద్రమంత్రి దత్తాత్రేయ ప్రకటించారు. ఈ సమావేశంలో ఇఫ్లూ విసి సురేష్‌కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

దత్తన్నతో కోదండరామ్ భేటీ!

ఈ సమీక్ష సమావేశాల అనంతరం తెలంగాణ జేఎసి ఛైర్మన్ ప్రొఫెసర్ కోదండరామ్ సోమవారం సాయంత్రం కేంద్రమంత్రి దత్తాత్రేయతో సమావేశమైనారు. ఈసందర్భంగా ఈనెల 21, 22 తేదీల్లో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద తాము చేస్తున్న ధర్నా విషయంపై ఆయన దత్తన్నతో చర్చించారు. ఆలాగే నేరెళ్ల సంఘటనపై స్పందించాలని కోరగా, జాతీయ ఎస్సీ కమిషన్ పంపించామని దాని నివేదికను పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని కోదండరామ్‌కు దత్తాత్రేయ హామీ ఇచ్చారు.

నల్లగొండ జిల్లాలో రోడ్డు ప్రమాదం

ట్యాంకరును ఢీకొన్న కారు: ఇద్దరు మృతి

మృతులలో ఎంసిపిఐ నేత ఓంకార్ తనయుడు విజయ్‌కుమార్



మృతుడు విజయ్‌కుమార్ (ఫైల్)



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

నల్లగొండ,ఆగస్టు 14 ప్రభాతవార్త : నల్లగొండ జిల్లా కట్టంగూరు మండలంలోని ముత్యాలమ్మగూడెం గ్రామ శివారులో 65వ నెంబర్ జాతీయ రహదారిపై సోమవారం ఆయిల్ ట్యాంకర్‌ను కారు వెనుకనుంచి ఢీకొన్న ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి చెందారు.కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న కారు ముందు వెళుతున్న ఆయిల్ ట్యాంకర్‌ను వెనుక నుంచి ఢీకొనటంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వరంగల్ జిల్లా నర్సమ్‌పేట మాజీ శాసనసభ్యుడు ఓంకార్ కుమారుడు మద్దికాయల విజయ్‌కుమార్ (54)అక్కడికక్కడే మృతి చెందగా కారులో ప్రయాణిస్తున్న విజయ్‌కుమార్‌భార్య మద్దికాయల ఝాన్సీలక్ష్మి, అతని అత్త కాసరాజు సావిత్రిబాయ్ పెంపుడు కూతురు శోభలకు తీవ్ర గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం నార్కెట్‌పల్లి సమీపంలోని కామినేని ఆస్పత్రికి తరలించగా సావిత్రిభాయ్ (70) చికిత్స పొందుతూ మృతి చెందారు. విజయ్‌కుమార్ భార్య ఝాన్సీలక్ష్మి పరిస్థితి విషమించటంతో ఆమెను చికిత్స నిమిత్తం హైదరాబాద్‌కు తరలించారు. కాగా విజయ్‌కుమార్ అతిని భార్య ఝాన్సీలక్ష్మిలు కొత్తగూడెంలో డాక్టర్ వృత్తిని కొనసాగిస్తున్నారు. ప్రమాదంలో కారణంగా కొద్ది సేపు ట్రాఫిక్ అంతరాయం కలిగింది. విషయం తెలియగానే నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం,కట్టంగూరు జడ్‌పిటిసి మద్ద యాదగిరిలు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించారు. కట్టంగూరు ఎస్ఐ రంజిత్ శవాలను పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా అవార్డుల ప్రదానం

హైదరాబాద్,ఆగస్టు 14 ప్రభాతవార్త: ఈనెల 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటోగ్రఫీ కాంపి టేషన్‌లో విజేతలుగా ఎంపికైన వారికి అవార్డులు బహూకరించనున్నారు. సమాచార,పౌర సంబంధాల కమిషనర్ కార్యాలయంలో సోమవారం న్యాయ నిర్ణేతలు సమావేశమై విజేతలను ఎంపిక చేశారు. ఇన్‌చార్జి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎస్.ప్రదీప్‌కుమార్, జవహర్‌లాల్ నెహ్రూ అర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీకి చెందిన ఎఆర్ కమల్ రాయ్,జెఎన్ఎ అండ్ ఎఫ్ఎయు డి రవిందర్‌రెడ్డి తదితరులు పాల్గొని ఈ ఎంపిక కార్యక్రమాన్ని నిర్వహించారు.వివిధ విభాగాలకుగాను 93 మందిఫొటోజర్నలిస్టులు 820ఎంట్రీలను పంపారు. మొదట కేటగిరిగా బంగారు తెలంగాణలో భాగంగా హరితహారం,మిషన్ భగీరథ,ఆరోగ్య లక్ష్మి, టూరిజం, కల్చర్,హెరిటేజ్ ఇక రెండవ కేటగిరిలో తెలంగాణ పండుగల్లో భాగంగా బోనాలు, బతుకమ్మ,కృష్ణ పుష్కరాలు,మూడవ కేటగిరి మూడులో ఫొటో జర్నలిజంలో భాగంగా బెస్ట్ న్యూస్ ఫిక్చర్లుగా నిర్ధేశించారు.కాగా మొదటి కెటగిరిలో 389 ఎంట్రీలు,రెండవ కేటగిరిలో 236 ఎంట్రీలు,మూడవ కేటగిరిలో195ఎంట్రీలు వచ్చాయి. విజేతలకు మాధాపూర్‌లోని ఫైన్ ఆర్ట్సుకు చెందిన ఆర్ట్ గ్యాలరీలో సాయంత్రం 4గంటలకు బహుమతి ప్రదానం 19న ఉంటుంది. మొదటి, ద్వితీయ,తృతీయ బహుమతులతోపాటు 5 కన్సోలేషన్ బహుమతులు ఇవ్వనున్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఎర్ర వెంకటే శం,అసిస్టెంట్ డైరెక్టర్ ఎస్ఎ హాషీమ్ తదితరులు పాల్గొంటారు.

నూతన సామాజిక ఐక్యఫ్రంట్‌ను కోదండరామ్ ఏర్పాటు చేయాలి

తెలంగాణ ఇంటి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ పిలుపు



సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ చెరుకు సుధాకర్

హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 14 ప్రభాతవార్త: తెలంగాణ జెఎసి పేరుతో రా ష్ట్రంలో ఉద్యమాన్ని కొనసాగిస్తున్న ప్రొఫెసర్ ఎం.కోదండరామ్ సామాజిక శక్తులకు రాజ్యాధికారాన్ని అందించడానికి ప్రయత్నించాలని తెలంగాణ ఇంటి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ చెరుకు సుధాకర్ సూచించారు. అన్ని పార్టీలు, ఉద్యమ శక్తులను కలుపుకుని నూతన సామాజిక ఐక్యఫ్రంట్‌ను ఏర్పాటు చేయవలిసిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సోమవారం పార్టీ కార్యాయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ అధికార ప్రతినిధి గౌని నర్సింహ్మాగౌడ్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు కందూరు దేవేందర్‌రెడ్డి కలిసి చెరకు సుధాకర్ మాట్లాడుతూ గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్.చంద్రబాబునాయుడును అధికార పీఠం నుంచి దించడానికి సామాజిక శక్తులు చేసిన ప్రయత్నం సఫలం చేసిన వారే తిరిగి ఆయనకి అధికారం కట్టబెట్టడానికి ప్రయత్నించాయని, ఆదే విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆవే సామాజిక శక్తులుగా ఉన్న వారిని తప్పించి మరొకరికి అధికారాన్ని అందించడానికి కృషి చేస్తున్నాయని ఆరోపించారు. నూతన ఐక్యఫ్రంట్‌కు కోదండరామ్ నాయకత్వం వహించాలని, విశాల వేదికను ఏర్పాటు చేయవలిసిన బాధ్యత ఆయనపైన ఉందని సుధాకర్ చెప్పారు. ఒకరిని కూర్చోబెట్టి మరొకరిని దించడానికి ఉద్యమం ఊతం కారాదని, నేటి రాజకీయాల్లో ఆటగాళ్లు మారుతున్నారే తప్పా ఆట, మాట మాత్రం పాత పద్ధతిలోనే కొనసాగుతున్నదని విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ బరితెగింపుతో కోదండరామ్‌ను వేరు చేయడానికి ప్రయత్నిస్తున్నారని ఈ విషయంపై కోదండరామ్ గుర్తించాలని అందరిని కలుపుకుని పోవాలని డాక్టర్ సూచించారు. కెసిఆర్ బరితెంగించి చేస్తున్న వ్యాఖ్యలు సభ్యసమాజం తలదించుకునే విధంగాఉన్నాయని,అప్రజాస్వామికంగా ఉన్నాయని, నేరళ్ల ఘటనలో దళితుడిను దుట బోర్డు రాసిఉందా? అని వ్యాఖ్యానించడం 70వేల గ్రంథాలను పఠనంచేసిన కెసిఆర్‌కు పౌర హక్కుల గురించితెలియదా?అని సుధాకర్ ప్రశ్నించారు.15సంవత్సరాల క్రితం తెలంగాణ ఉద్యమంలో ఏ ఒక్కనాకొడుకులేరని కెసిఆర్ అన్నారని, అంతకు ముందు ఎంతోమంది తెలంగాణ ఉద్యమంచేసినప్పుడు ఆయన ఎక్కడ పడుకున్నారో వెతుక్కోవాలని డాక్టర్ హెచ్చరించారు.

పేదల బతుకులు దుర్భరం:చాడ

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: పాలకులు మారుతున్నారే తప్ప వారి విధానాలు మాత్రం మారడం లేదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి ఆరోపించారు. సొంత రాష్ట్ర పాలకులైనా పరాయి రాష్ట్ర పాలకులైనా ఇందులో తేడాలుండడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తమ బతుకులు మారుతాయని, జీవన విధానం మెరుగుపడతుందని భావించిన ప్రజలకు తీవ్ర నిరాశనే మిగిలిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడేళ్ళ టీఆర్ఎస్ పాలనలో పేద,మధ్యతరగతి జీవితాల్లో ఎలాంటి మార్పులు లేవన్నారు. గతం కంటే మరింత దుర్భరమైన జీవితాన్ని గడుపుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సీపీఐ హైదరాబాద్ నగర సమితి కార్యవర్గ సమావేశం సోమవారం నగరంలోని హిమాయత్‌నగర్ సత్యనారాయణరెడ్డి భవన్‌లో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అథితిగా హాజరైన చాడ వెంకట్‌రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కూడా ప్రభుత్వ భూములు యధేచ్ఛగా కబ్జాలకు గురవుతున్నాయని తెలిపారు. నగర శివారు ప్రాంతాల్లో వేలాది ఎకరాలు భూములు ఆక్రమణకు గురవుతున్న ప్రభుత్వం తనకే మాత్రం పట్టనట్లు వ్యవహరిస్తుందని ఆరోపించారు. భూముల పరిరక్షణకు ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. రాష్ట్రంలో భూమిలేని నిరుపేదలు ఎంతో మంది ఉన్నారన్నారు. వీరికి భూములను అందజేయాలని డిమాండ్ చేశారు. గతంలో అనేక సార్లు ప్రభుత్వ భూముల్లో సీపీఐ ఎర్రజెండాలు పాతి పేదలకు భూములు పంచడం జరిగిందన్నారు. ఇప్పుడు కూడా భూ పోరాటాలు నిర్వహించి పేదలకు భూములను పంచుతామని చెప్పారు. నగరంలో డ్రైనేజీ సమస్య అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో సర్కార్ పూర్తిగా విఫలమైందన్నారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. ఈ సందర్భంగా నగర కార్యదర్శి ఇటీ.నర్సింహా మాట్లాడుతూ నగరంలో పోలీసులు అమలు చేస్తున్న పాయింట్ల విధానం వల్ల వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. విదేశాల్లోని రోడ్ల సౌకర్యం మన దేశంలో లేదన్నారు. ఇక్కడ గతుకుల రోడ్లు, వర్షం వస్తే రహ దారులు మరింత ఘోరంగా మారుతాయన్నారు. ఇలాంటి రోడ్లపై వాహనాలను నడపాలంటనే భయపడే పరిస్థితుల్లో పాయింట్ల విధానం సరికాదన్నారు. ఆటోడ్రైవర్లకు వచ్చిన చాలిచాలనీ డబ్బులతో వారి కుటుంబాలు గడవడం కష్టంగా ఉంటే పాయింట్ల విధానంతో లైసెన్స్‌లను రద్దు చేయడమంటే వారి కుటుంబాలను వీధిన పడేయడమేన్నారు. సమావేశంలో సీపీఐ నాయకులు బి.వెంకటేశం, చాయదేవి, యాదయ్య, గెల్వయ్య, సలీంఖాన్, రాజేందర్, చంద్రమోహన్, రాకేష్‌సింగ్ పాల్గొన్నారు.

విజయ్‌కుమార్ మృతికి సిపిఐ సంతాపం

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: ఎంసీపీఐ వ్యవస్థాపకులు, తెలంగాణ సాయుధపోరాట యోధులు ఎం. ఓంకార్ కుమారుడు విజయ్‌కుమార్, విజయ్‌కుమార్ అత్త మృతి పట్ల సీపీఐ తీవ్ర సంతాపాన్ని ప్రకటించింది. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసింది. విజయ్ కుమార్ తన కుటుంబసభ్యులతో కలిసి సోమవారం ఖమ్మంనుంచి హైదరాబాద్ వస్తుండగా కట్టం గూర్ వద్ద ప్రమాదంజరిగింది. ప్రమాద స్థలం లోనే విజయ్‌కుమార్, ఆయన అత్త మృతి చెందగా భార్య పరిస్థితి ఆందోళనకరంగా ఉంది. విజయ్‌కుమార్ వామపక్ష భావజాలంతో ఉండి డాక్టర్‌గా ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారని తెలిపారు.ఆయన మృతితీరని లోటన్నారు.

తమ్మినేని సంతాపం

డాక్టర్ విజయ్‌కుమార్ మృతి పట్ల సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సంతాపాన్ని ప్రకటించారు. ఈ ఘటనలో మరణించిన వారికి పార్టీతరుపున ఆయన సంతాపాన్ని ప్రకటించారు.

8977 కాదు, 40వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

- కొత్త జిల్లాల ప్రకారమే టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- ఈపోస్టుల భర్తీ వాయిదా సాకులు మానుకొని వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలి
- సిఎం కెసిఆర్‌కు ఆర్.కృష్ణయ్య లేఖ

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: టీచర్ పోస్టులు 8972 కాదని, 40వేల ఖాళీలు ఉన్నాయని, కొత్త జిల్లాల ప్రకారమే ఈటీచర్ పోస్టులను భర్తీ చేయాలనీ, ఈ పోస్టుల భర్తీ వాయిదా వేయాలనే సాకులు మానుకొని వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని సిఎం కెసిఆర్‌ను, ఎమ్మెల్యే, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య విజ్ఞప్తి చేశారు. ఈమేరకు సోమవారం సిఎంకు ఆయన లేఖ రాశారు. అందులో ప్రధానంగా టీచర్ పోస్టుల భర్తీకి టెట్ ఫలితాలు ప్రకటించగానే నోటఫికేషన్ జారీ చేస్తామని విద్యాశాఖ మంత్రి నెల రోజుల క్రితం ప్రకటించారన్నారు. ఇటీవల వారం రోజుల క్రితమే టెట్ ఫలితాలు ప్రకటించారు కానీ ఇంకా టీచర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయకుండా ఇదిగో, అదిగో అని జాప్యం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సమావేశాలు జరిపి నిర్ణయాలు తీసుకోకుండా పెండింగ్‌లో పెడుతున్నారనీ ఇది సరికాదన్నారు. ఇప్పటికే గత మూడేళ్ల మూడునెలలుగా 6సార్లు వివిధ కారణాలు చూపుతూ టీచర్ పోస్టుల భర్తీకి వాయిదాలపై వాయిదాలు వేశారనీ, ఇప్పుడు తాజాగా పాత జిల్లా ప్రకారం భర్తీ చేయాలా? కొత్త జిల్లాల ప్రకారం భర్తీ చేయాలా? అంటూ కొత్త వివాదాన్ని తెరమీదకు తెచ్చారని ఇది సరైందికాదని కృష్ణయ్య తెలిపారు. కొత్త జిల్లాల ప్రకారమే నోటిఫికేషన్ జారీ చేయాలనీ, పాత జిల్లాల ప్రకారం జారీచేస్తే న్యాయ, సాంకేతికపరమైన అవరోధాలు వచ్చి రిక్రూట్‌మెంట్ ఆగిపోతుందన్నారు. అభ్యర్థులకు కోర్టులకెళ్లి స్టే తెచ్చి ప్రమాదముందని అందువల్ల కొత్త జిల్లాలను యూనిట్‌గా తీసుకొని నోటిఫికేషన్ జారీ చేయాలని సిఎంకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. టీచర్ పోస్టుల భర్తీ చేయాలనే చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉన్నట్లు కనిపించడంలేదని ఎందుకంటే కొందరు ప్రభుత్వంలోని పెద్దలు టీచర్స్ రిక్రూట్‌మెంట్ వాయిదా వేయాలని కోరుతూ ప్రభుత్వానికి లేఖలు ఇవ్వమంటూ టీచర్ యూనియన్లపై ఒత్తిడి తెస్తున్నారనీ ఆయన చెప్పారు. ఇప్పటికే రెండు యూనియన్స్ రహస్యంగా లేఖలు ఇచ్చారనీ, మిగతా టీచర్స్‌యూనియన్స్ కూడా కోరుతున్నారనీ ఇది సరికాదన్నారు. సుప్రీంకోర్టు సెప్టెంబర్ 13లోగా టీచర్స్ రిక్రూట్‌మెంట్ నోటిఫికేషన్ జారీ చేయాలని ఆదేశాలు జారీ చేసిందని, కానీ ప్రభుత్వం వాటిని అమలు చేయకుండా సాకులు వెతుకుతోందని అదిగో డీఎస్సీ, ఇదిగో డీఎస్సీ అంటూ విద్యాశాఖ ఇప్పటికే 22సార్లు ప్రకటనలు ఇచ్చారు కానీ, ఇప్పుడు కూడా ఎలాంటి అవరోధాలు లేకున్నా నోటిఫికేషన్ జారీ చేయకుండా జాప్యం చేయడం తగదన్నారు. ఇప్పటికే మూడేళ్ల 3నెలలుగా అనేకకారణాలతో వాయిదాలు వేశారని, మొదటిసారి కోర్టుకేసుల కారణంతో వాయిదావేశారనీ, మరోసారి టెట్ పేరు మీద సాగదీశారని, ఇలా అనేక సాకులతో వాయిదాలు వేసూనే వచ్చారని ఆయన మండిపడ్డారు. టీచర్ పోస్టుల సంఖ్యపై కూడా ప్రభుత్వం తప్పుడు లెక్కలు చూపుతోందని, వాస్తవంగా ప్రస్తుతం 40 వేలకుపైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే కేవలం 8972 మాత్రమే భర్తీ చేస్తామనడం సరికాదన్నారు. తెలంగాణ వచ్చిన మొదటినెలలో ఆర్థికశాఖ మంత్రి అసెంబ్లీలో మాట్లాడుతూ 25,600 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయనీ ప్రకటించారనీ ఒక ఏడాది తర్వాత మంత్రివర్గ సమావేశంలో 16 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని నిర్ణయం తీసుకున్నారనీ కృష్ణయ్య గుర్తు చేశారు. ఆతర్వాత 6 నెలలకు 10,600 పోస్టులు ఖాళీగా ఉన్నాయని ప్రకటించారనీ, ఇప్పుడు 8972 మాత్రమే భర్తీ చేస్తామని ప్రకటిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ వచ్చినప్పుడు 25 వేలకుపైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు ఈ మూడేళ్ల 3 నెలల్లో ఇంకో 15 వేల మంది టీచర్లు రిటైర్ అయ్యారనీ ,దీంతో మొత్తం 40 వేలు భర్తీ చేయాలన్నారు. కానీ ఇందుకు భిన్నంగా తగ్గించడం సరికాదని, టీచర్ పోస్టుల భర్తీకి బిఈటీ, డిఎడ్, పీఈటి, భాష పండితుల కోర్సులు చదివిన వారు 5 లక్షలకు పైగా ఉంటారని మొత్తం భర్తీ చేస్తే తప్ప నిరుద్యోగుల అసంతృప్తి తీర్చలేరన్నారు.ఈదశలో సిఎంజోక్యం చేసుకొని మొత్తం 40వేల టీచర్‌పోస్టుల భర్తీకివెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

గిరిజన గురుకులాల్లో గెస్ట్ ఫ్యాకల్టీ

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త : తెలంగాణ గిరిజన గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని గురుకుల డిగ్రీ కళాశాలల్లో పార్ట్‌టైమ్, గెస్ట్‌ఫ్యాకల్టీ పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానించారు. గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి ఎంఎ, ఎమ్మెస్సీ, ఎంకాం, ఎంసీఎ, ఎమ్మెస్సీ (కంప్యూటర్ సైన్స్)లో 55 శాతం (ఎస్సి,ఎస్టీ అభ్యర్థులకు 50శాతం) మార్కులతో ఉత్తీర్ణులైన వారు అర్హులు. డీగ్రీ,జూనియర్ కాలేజీల్లో పదవీవిరమణ పొందినవారు కూడా దరఖాస్తుచేసుకోవచ్చు నెట్/సెట్, ఎంఫిల్, పీహెచ్‌డి ఉన్నవారికి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. తెలుగు, ఇంగ్లీష్, హిస్టరి, ఎకనామిక్స్, పొలిటికల్ సైన్స్, మ్యాథమెటిక్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, స్టాటిస్టిక్స్, కంప్యూటర్ సైన్స్, ఎలక్ట్రానిక్స్, బాటని, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, కామర్స్ సబ్జెలకు, ఎంపీసీ, ఎంపీసీఎస్, బిజెడ్‌సీ, బిజెడ్ మైక్రోబయాలజీ, బిజెడ్ బయోటెక్నాలజీ, బికాం (జనరల్), బికాం (కంప్యూటర్స్), బిఎ (హెచ్ఈపీ), బీఎ (హెచ్ఈ జాగ్రఫి) గ్రూపుల్లో బోధించాల్సి ఉంటుంది. ఎంపికైన వారికి 20 వేల పే స్కేల్ ఉంటుంది. అకడమిక్ మార్కులు, డెమో, ఇంటర్వ్యూ ఆధారంగా ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్‌లో ద్వారా వినియోగంలో ఉన్న ఈ మెయిల్ ఐడి, మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. ఆగస్టు18 లోగా దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. ఇంటర్వ్యూ కాల్‌లెటర్స్ ఆగస్టు 22 నుంచి పంపించడం జరుగుతుందని సంస్థ తెలిపింది.

విహెచ్‌ని పరామర్శించిన కుంతియా



సోమవారం విహెచ్‌ను పరామర్శిస్తున్న కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ కుంతియా

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: ఎఐసిసి కార్యదర్శి,మాజీ ఎంపి వి.హనుమంతరావును రాష్ట్ర రాజకీయ వ్యవహారాల ఇంచార్జీ రామచంద్ర కుంతియా సోమవారం పరామర్శించారు. హనుమంతరావు గత మూడురోజులుగా తీవ్రమైన జ్వరంతో అస్వస్థతకుగురయ్యారు. ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. కాగా ఆదివారం జరిగిన సమావేశాలకు కూడా విహెచ్ హాజరు కాలేదు. కాగా సోమవారం విహెచ్ నివాసానికి వెళ్లి ఆయన బాగోగులు తెలుసుకున్న కుంతియా ఆయన వెంటనే కోలుకోవాలని ఆకాంక్షించారు.కుంతియా వెంట టిపిసిసిప్రధానకార్యదర్శులువేణుగోపాల్,బొల్లు కిషన్ తదితరులున్నారు.

రెవెన్యూ వ్యవస్థను వ్యవసాయశాఖలో విలీనయోచన తగదు: సిపిఎం

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: గ్రామ రెవెన్యూ వ్యవస్థను రద్దుచేసి వ్యవసాయశాఖలో విలీనం చేయాలనే యోచనను ప్రభుత్వం తక్షణమే విరమించుకోవాలని సీపీఎం డిమాండ్ చేసింది. దేశంలో రెవెన్యూ వ్యవస్థను వేరేశాఖలో ఏ రాష్ట్రం విలీనం చేయలేదని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. కానీ తెలంగాణ ప్రభుత్వం మాత్రం ఆ దిశగా ప్రయత్నాలు చేయడం ఆందోళన కలిగించే విషయమన్నారు. నేటి పరి స్థితుల్లో రెవెన్యూ వ్యవస్థను పటిష్టం చేసి భూ హక్కుదారులకు మరిన్ని ప్రయోజనాలు కలిగే విధంగా ప్రభుత్వాలు చూడాలన్నారు. రెవెన్యూశాఖను ప్రక్షాళ చేసి సమస్యలను పరిష్కరించే బదులు, ఈ శాఖను ఇప్పటికే అసమర్థంగా ఉన్న వ్యవసాయశాఖలో విలీనం చేస్తామనడం నష్టదాయకమన్నారు. శాఖలోని పనులనే సమర్థవంతంగా నిర్వహించలేని శాఖలోకి రెవెన్యూ శాఖను విలీనం చేయగం తగదన్నారు. రెవెన్యూశాఖను మరింత బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం వెంటనే అఃలపక్ష సమావే శాన్ని ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని పార్టీలు ఇచ్చిన సలహాలు, సూచనల ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. వ్యవసాయశాఖలో విలీనం చేసే ప్రతిపాద నను విరమించుకొని ఆ శాఖను మరింత పటిష్టం చేసేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రియల్టర్‌ను బెదిరించిన కేసులో అదనపు డిసిపి, మరో ముగ్గురు విధుల నుంచి తొలగింపు

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రబాతవార్త: సివిల్ వివాదంలో తలదూర్చి ఓ రియల్టర్‌ను బెదిరించి తన కూతురి ఆర్థిక ప్రయోజనాల కోసం అతని నుంచి బలవంతంగా 60 లక్షల రూపాయల చెక్కులను రాయించుకున్న ఘటనలో రాచకొండ హెడ్ క్వార్టర్స్ అదనపు డిసిపి పులిందర్ రెడ్డి, సైబరాబాద్‌లోని రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణలను ఉన్నతాధికారులు విధుల నుంచి తొలగించారు. అబూబకర్ అనే రియల్టర్‌ను వీరు బెదిరించడం తెలిసిం దే. ఈ ఘటనపై తీవ్రంగా స్పందించిన సైబ రాబాద్ కమిషనర్ సందీప్ శాండిల్యా అదనపు డిసిపితో పాటు మిగతా ముగ్గురిపై ఐపిసి 448, 365, 342,384, 147, 506, రెడ్‌విత్ 149 సెక్షన్ల కింద కేసులు నమోదు చేయడం తెలిసిందే. రాయదుర్గం పోలీసు స్టేషన్‌లో వీరిపై ఈ నెల 12వ తేదీన కేసులు నమోదవగా ఆదివారం ఈ విషయం బట్టబయలైంది. కాగా ఈ ఘట నను తీవ్రంగా పరిగణించిన ఉన్నతాధికారులు అదనపు డిసిపి పులిందర్ రెడ్డితో పాటు రాయదుర్గం ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, ఎస్ఐ రాజశేఖర్, కానిస్టేబుల్ లక్ష్మీ నారాయణలను విధుల నుంచి తొలగించారు. వీరి స్థానాల్లో కొత్త వారికి విధులు అప్పగించారు. వీరిపై ఒకటి రెండు రోజుల్లో సస్పెండ్ వేటు వేయనున్నారు. అనంతరం ఇదే కేసులో వీరిని అరెస్టు చేసే అవకాశాలు కూడా వున్నాయని తెలుస్తోంది.

మసీదులపై మీకు హక్కెక్కడిది: ఒవైసీ

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త : అయోధ్యలో మసీదు నిర్మాణానికి సంబంధించిన అంశంపై ఎంఐఎం అధినేత ఎంపి అసదుద్దీన్ ఓవైసి ట్విట్టర్‌లో స్పందించారు. కేవలం ఏదో ఒకమత పెద్ద చెప్పాడన్న కారణంతో మసీదు నిర్మాణం చేపట్టడం జరుగదని ఆయన స్పష్టం చేశారు. మసీదులన్నింటికి పెద్ద అల్లా (భగవంతుడు)నే నని షియా, సున్నీ, బర్వెలీ,సూఫీ, దియోబంది, బొహ్రా, సలఫై ఇలాంటి ఎన్ని బోర్డులున్నా వాటి బాధ్యత నిర్వహణ మాత్రమేనని అన్నారు. ఆధిపత్యం చెల్లాయించటం సరికాదంటూ ట్వీట్ చేశారు.అల్లాను, ఆయనిచ్చే తీర్పును నమ్మేవాళ్ళు మాత్రమే మసీదును నిర్మిస్తారు,వాళ్ళ రక్షణకోసం అందులో నమాజ్‌లు నిర్వహిస్తారు.అంతేకాని వాటిపై పూర్తిహక్కుమాత్రం అల్లాదేనని ఓవైసీ స్పష్టం చేశారు.

మూతపడ్డ పరిశ్రమలు తెరుస్తామన్నారు, కానీ నడుస్తున్నవి మూతపడుతున్నా పట్టించుకోవడం లేదు!

నాయిని యాజమాన్య తొత్తుగా పనిచేస్తున్నారు: ఎల్.రమణ

హైదరాబాద్, ఆగస్టు14 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే మూతపడ్డ పరిశ్రమలను తెరిచి కార్మికుల శ్రేయస్సు కోసం టిఆర్ఎస్ పార్టీ పని చేస్తుందని కెసిఆర్‌చెప్పారనీ, కార్మికులకు న్యాయం జరుగుతుందని నాయిని నర్సింహారెడ్డిని కార్మిక శాఖమంత్రిగా చేశారనీ కానీ, టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లైనా మూత పడ్డ పరిశ్రమలను తెరువుడు అటుంచి, నడు స్తున్న పరిశ్రమలే మూతపడుతున్నా పట్టించుకునే పరిస్థితిలేదని టి.టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు ఎల్. రమణ మండిపడ్డారు. నాయిని యాజమాన్యాలకు తొత్తుగా పనిచేస్తున్నాడని ఆయన ఆరోపించారు. అందువల్లే సూపర్‌మాక్స్ కంపెనీ కార్మికులు నాయినికి బుద్ధిచెప్పి, పెద్దిరెడ్డిని రెండుసార్లు గెలిపించారని ఇది కార్మికులు తీసుకున్న మంచి నిర్ణయమని, నిజాయతీ నిబద్ధత గల పెద్దిరెడ్డిని గెలిపించుకుంటే కార్మికులకు మేలు జరుగుతుందని గెలిపించుకున్నారని రమణ పేర్కొన్నారు. సోమవారం ఎన్టీఆర్‌భవన్‌లో టిఎన్‌టియుసి ఆధ్వర్యంలో టి.టిడిపి రాష్ట్రపార్టీ, లేబర్, సూపర్ మాక్స్ కంపెనీ కార్మిక నాయకునిగా టిఎన్‌టియుసి తరుపున ఎన్నికైన మాజీమంత్రి, టిడిపి జాతీయ పార్టీ అధికార ప్రతినిధి పెద్దిరెడ్డికి సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి టిఎన్‌టియుసి అధ్యక్షుడు బిఎన్‌రెడ్డి అధ్యక్షత వహించారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి నాయకులు పూలమాలవేసి నివాళులర్పించారు. తర్వాత పెద్దిరెడ్డిని గజమాలతో సన్మానించారు. ఈసందర్భంగా ఎల్. రమణ మాట్లాడుతూ ఎన్టీఆర్ కార్మికరత్న బిరుదును పొందిన కార్మికుల అభిమాన నాయకుడు ఇ.పెద్దిరెడ్డి సూపర్‌మాక్స్ కంపెనీలో టిఎన్‌టియుసి తరుపున కార్మిక నాయకుడిగా గెలిపించినందుకు అందరికీ అభినందనలు తెలిపారు. కనీస వేతచట్టాన్ని అమలు చేయకపోతే టిఎన్‌టియుసి చేసే పోరాటాల్లో టిడిపి పాలుపంచుకుంటుందని, కార్మికులకు అండగా ఉంటుందని రమణ హామీ ఇచ్చారు. ఇంకా ఈసమావేశంలో పార్టీ పోలిట్‌బ్యూరో సభ్యులు మోత్కుపల్లి నర్సింహులు, రావుల చంద్రశేఖర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్‌బాబు, కార్యక్రమాల కమిటీ కన్వీనర్ బుచ్చిలింగం, టిఎన్‌టియుసి అధ్యక్షుడు బిఎన్‌రెడ్డిలు మాట్లాడగా పార్టీ నాయకులు ఎంఎన్. శ్రీనివాస్, సారంగపాణి, బోస్, కార్మిక సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, జగదీష్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పొదుపా! అది మాకు చాలా దూరం

'వదినగారూ! ఒక్క వెయ్యి రూపాయలుంటే ఇస్తారా! మొదటి తారీఖు రాగానే సరిచేస్తాను' అంటూ వచ్చింది ఎదురింటి వసుంధర. కాదనలేక ఏమి ఇబ్బందో ఏమో పాపం అనుకుని ఇచ్చాను. మూడు నెలల వరకూ ముఖం చూపలేదు.

'అక్కా! ఇంట్లోనే ఉన్నావా? మరేమనుకోకు ఒక్క వెయ్యి రూపాయలు కావాలి. మా ఆయన రాగానే ఇచ్చేస్తాను, షాపింగ్‌కు వెళ్తున్నాను. తక్కువ పడుతుందేమోనని అడుగుతున్నాను' అంది పక్కింటి వల్లీశ్వరి. కాదనలేకపోవడం నా బలహీనత. ఇచ్చాక నెలైంది తిరిగి రాలేదు. ఎదురు కాకుండా, అయితే ఆమె పక్క కెళుతూ తప్పించుకోవడం నాకు బాధగానే అనిపించింది. అప్పిచ్చి విరోధం కొని తెచ్చుకోవడమంటే ఇదేనేమో అనిపిస్తుంటుంది.

'రావ్‌గారూ! మా అమ్మాయి పెళ్లికి కొత్తకారు కొనాలనుకుంటున్నాం. ఒక లక్ష సర్దగలరా! వడ్డీ ఇస్తానయ్యా! ఊరికే వద్దు' అంటూ వచ్చాడు వారి ఆఫీసులో పని చేసే చలపతి రావ్. వెయ్యో, ఐదొందలో అయితే సరే, లక్ష ఇస్తే ఎలా వస్తుంది మళ్లా? మనమేం అంత బ్యాంకులో దాచుకుని లేదా వడ్డీలకు మార్చుకునేవాళ్లమా! ఇలాంటి వాటికి 'అంత్యనిష్ఠూరం కంటే ఆది నిష్ఠూరం మేల'ని లేదని చెప్పడమే మంచిదని, మావారు, 'అబ్బే అంత సొమ్ము నా దగ్గర ఎక్కడిది చలపతా! ఏమనుకోకు' అని



చెప్పిన మావారితో చలపతిగారు కటీఫ్ చేశారు స్నేహం. ఇదేం చిత్రమండీ! అప్పులేదంటే కోపమా! కొత్త కారు కోసం అప్పు చేయడమేంటి? అసలు అప్పెందుకు చేయాలి? గొప్పల కోసం అప్పులా! ఉన్నంతలో సర్దుకోవడం మనమెప్పుడు నేర్చుకుంటాం? అనారోగ్యం వంటివైతే తప్పదు. కార్లకూ, నగలకూ, చీరలకూ అప్పులు చేయడం మంచిదా!

'అమ్మగారండీ! మావోడికి జ్వరమండీ! డాక్టర్ వద్దకు తీసుకెళ్లాలంటే ఐదొందలుంటే ఇస్తారామ్మా! జీతంలో కోసుకోండమామ!' అంది దీనంగా మొహం పెట్టి యాదమ్మ. ఏమంటాను! కాదనలేక ఇచ్చాను. ప్రతీనెల 'వచ్చే నెలకొయ్యండమ్మా! ఈనెల్లో శానా అప్పులుండాయ్' అని బ్రతిమలుతూ ఆరునెలలు చేసింది. గతంలో మా ఇంట్లో పని చేసి మాలక్ష్మి తన పిల్లాడి పుట్టిన రోజుకు రెండువేలు ఖర్చుపెట్టింది' అందరూ చేసుకుంటున్నాడని సంబరపడుతున్నాడమ్మా!' అంటూ కేకు, పార్టీ అంటూ దానికీ నావద్ద చేబదులే. పదినెల్లైనా చెల్లెయ్యలేదు. గట్టిగా అడిగానని చెప్పాచెయ్యకుండా పనిమానేసింది. ఇలాంటి చేబదుళ్లన్నీ గాలికిపోయిన పేలపిండి కృష్ణార్పణమని వదులుకోవాల్సిందే. తిరిగి అడిగితే పిసినారని, గట్టిదనీ, సాయం చేసే గుణం లేదని ప్రచారం చేస్తారు. అసలు మంచమున్నంతలో కాళ్లు ముడుచుకోవడం మనం నేర్చుకుంటూ మన పిల్లలకూ నేర్పాలి. మన రాబడి ఎంత? ఏఏ ఖర్చులున్నాయి? అనుకోకుండా వచ్చేవి ఏముంటాయి? తప్పని సరైనవి ఏముంటాయి, తప్పించుకోలేనివి ఏముంటాయి?



అని లెక్కవేసుకుని మన సాధారణ ఖర్చుల్లో కొన్ని తగ్గించుకుంటూ నెలాఖరు వరకూ చేతిలో కాస్తంత సొమ్ముండేట్లు చూసుకోవాలి. ధరలు ఆకాశాన్నంటుతున్నాయి, పిల్లలు ఎదుగుతుంటారు. వారి దినసరి, నెలసరి ఖర్చు పెరుగుతుంటుంది. మధ్య తరగతి కుటుంబాల్లో జీతాలూ ఖర్చులూ బేరీజేసుకోవడం ఎంతో కష్టం, రాష్ట్ర హోం మినిస్టర్ కంటే ఎక్కువ గృహిణి కష్టపడాల్సి వుంటుంది. బడ్జెట్ అడ్జెస్ట్‌మెంట్‌కు. అందుకే మధ్యతరగతి గృహిణి మరింత తెలివిగా వ్యవహరించాల్సిన రోజులివి. వేణ్ణీళ్లకు చన్నీళ్లలా తానూ ఏదో విధంగా పొదుపో, కిచెన్ గార్డనో, మరెదో పొదుపు చేసే మార్గం వెతకాలి. అనవసర ఖర్చులు తగ్గించుకోవడం నేర్చుకోవాలి. పిల్లలకు తమ ఆర్థిక స్తోమత గురించీ తెలీనపుడు అవీఇవీ కావాలని గొడవ చేస్తుంటారు. ముందుగా పెద్దలే ఇతరులతో పోటీ పడటం, పోల్చుకోవడం, వారు కొన్నారు గనుక మనమూ కొనాలనుకోవడం, చీరలు, నగలు, సోఫాలూ, కార్లూ ఇలా ఎరి స్థాయికి తగినవి వారు కాక పోటీపడి కొనడం అప్పులు చేయడం, ముందుగా పెద్దలు తగ్గించుకుని, కోర్కెలను అదుపులో పెట్టుకుని మదుపు చేయడం నేర్చుకోవాలి. అప్పుడే అప్పుటు ఎవరిస్తారాని వెంపర్లాడటం తప్పుతుంది.

- ఆదూరి హైమావతి

వార్ధక్యం దరిచేరకుండా...



ముసలివారుగా కనిపించకూడదని చాలామంది చాలా అవస్థలు పడుతుంటారు. కాని వార్ధక్యం వచ్చాక జాగ్రత్తలు తీసుకునేకంటే, రాక ముందే కొన్ని ఆహార జాగ్రత్తలు తీసు కుంటే వార్ధక్యాన్ని నివారించవచ్చని అంటున్నారు ఆహార నిపుణులు. అదెలాగో తెలుసుకుందాం.

★ పకోడీలు, బజ్జీలూ, సమోసాలు, వడాపావ్, వేపుళ్లూ, పూరీలూ మొదలైనవి తినకూడదు. కానీ మీకు అవి మరీ ఇష్టం అనుకుంటే, వారానికి ఒకసారి తినండి. కానీ వేయించే నూనెలో ట్రాన్స్ ఫ్యాట్లు లేకుండా చూసుకోండి.

★ మైదా, బ్రెడ్డూ, పేస్ట్రీ, ప్యాట్టీలూ, పాస్తా, పీజా, కుల్చా, భటూరా మొదలైనవి. అవి ఎంత రుచికరమైనవి అయినప్పటికీ వీలైనంత వరకూ తినకుండా ఉంటే మంచిది. కావాలంటే వారానికి రెండుసార్లు, అది కూడా వ్యాయామం చేసిన రోజు మాత్రమే తినండి.

★ నల్లని రంగు కోలాలని తీసుకోవద్దు. అవి మీ ఎముకలనీ, శరీరం లోపలి అవయవాలనీ నాశనం చేస్తాయి.


★ మీరు తినే బ్రొకోలీకి, పుచ్చకాయలికీ, బెండకాయలికీ ఆకుపచ్చ రంగు వెయ్యలేదని రూఢీ చేసుకోండి. వండే ముందు కూరలని శుభ్రంగా కడగండి. ❐

శిరోజ చందనాలు

జడకట్టో, ముడికట్టో చేసుకునే కేశాలంకరణలో పిన్నులు, పూవులు చోటు చేసుకోవడం పాత అలవాటు. ఇపుడు ఎగిరిపోని సీతాకోక చిలుకలు కూడా కేశాలంకరణలో ఓ భాగమయ్యాయి. ఎంతందంగా శిరోజాలంకరణ చేసుకున్నా వాటికి కొత్తగా అలంకారాలు ఈ రోజుల్లో తప్పనిసరి. అలా అలంకారంగా సీతాకోక చిలుకల్నే మీ జుట్టుపై అలంకరిస్తే ఎంత బాగుంటుందో అనుకుంటున్నారా! మీకోసమే నన్నట్లు డిజైనర్లు ఈ సీతాకోకచిలుకల్ని క్లాత్, ప్లాస్టిక్, మెటల్, స్టోన్స్‌తో రకరకాల డిజైన్లలో తయారుచేసారు. అలాంటి కొన్ని సీతాకోక చిలుకల క్లిప్ డిజైన్స్ మీకోసం.














పోషకాహారంతోనే శిశువు ఆరోగ్యం

గర్భిణిగా ఉన్నప్పుడు ఇద్దరికి సరిపోయే ఆహారాన్ని తీసుకోవాలి కాబట్టి ఆకలి అధికంగానే ఉంటుంది. అయితే గర్భంలోని శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ఆహారపదార్థాలు తీసుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు పాటించాల్సి ఉంటుంది. కొన్ని రకాల ఆహారపదార్థాల ప్రభావం తల్లిమీదకంటే గర్భస్థ శిశువు మీదనే అధికంగా ఉంటుందంటున్నారు గైనకాలజిస్టులు. ఈ సమయంలో ఎలాంటి ఆహారపదార్థాలకు దూరంగా ఉండాలో కొన్ని వివరాలు చెబుతున్నారు. అవి...



◆ సరిగా ఉడకని, సగం ఉడికిన మాంసాహారం మంచిదికాదు. ఇలాంటి ఆహారపదార్థంలో ఉండే క్రిములు తల్లిమీద కంటే కడుపులోని శిశువుమీద ఎక్కువ ప్రభావాన్ని చూపిస్తాయి.

◆ చేపలు, రొయ్యలులాంటి జలచర ఆహారానికీ దూరంగా ఉండాలి.

◆ సరిగా కడగని లేదా అసలు కడగని పండ్లు తినకూడదు. పచ్చికూరగాయలకూ దూరంగానే ఉండండి. లేకపోతే వీటిమీద ఉండే పురుగుల మందుల అవశేషాలు కడుపులోని లేతప్రాణం మీద విపరీత ప్రభావాన్ని చూపించే అవకాశం ఉంది.

◆ సరిగా కడగని, ఉడికించని ఆహార పదార్థాలమీద ఉండే పురుగుగుడ్లు ఇన్ఫెక్షన్లకు, రక్తలేమికి దారితీస్తాయి.

◆ అలాగే సరిగా మూతపెట్టని, నిలువ ఆహార పదార్థాలను తీసుకోకపోవడమే ఉత్తమం. పండ్లరసాలను కూడా వీలయినంత వరకు ఎప్పటికప్పుడు తాజాగా ఇంట్లో చేసుకుని తాగాలి. తయారుచేసిన తరువాత ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా తాగడం ఉత్తమం.

◆ పండ్లు రసం తీసుకుని తాగడం కంటే పండుగానే తినడం వల్ల దాంట్లో ఉండే ఫైబర్ జీర్ణక్రియ ఇతర జీవక్రియలు సక్రమంగా జరగడానికి దోహదపడుతుంది.

◆ పాలుకానీ, జున్నుకానీ ఎక్కువసేపు మరి గించిన తరువాతే తీసుకోవాలి. సరిగా మరిగించని పాలు, జున్నుల్లో ఉండే బ్యాక్టీరియా వల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది.

◆ తాగేనీటి విషయంలోనూ చాలా జాగ్రత్తగా ఉండాలి. స్వచ్ఛమైన నీటిని తీసుకోవడానికే ఎక్కువ ప్రాధాన్యతనివ్వాలి. ❐

స్వయంకృతాపరాధమే!

ఆధ్యాత్మికం

ఏదైనా మంచి జరిగి లోకులు పొగిడితే ఆ ఘనత మాదేనంటాము. అనుకొన్నట్టు కాక ఇంకొక రకంగా జరిగితే తప్పంతా ఇతరులపై వేస్తాము. కష్టనష్టాలకు కారణం, దైవమనో, సైతాన్ అనో అంటాము. మన తప్పేమీ లేదని వాదిస్తాం. సరిగ్గా అలాగే జరిగింది. ధృతరాష్ట్రుని విషయంలో. ఐదురోజుల ఘోర యుద్ధంలో తనవారు ఎంతో దెబ్బతినటం, పాండవులు విజయపథంలో పరుగులు తీయటాన్ని గూర్చి సంజయుని ద్వారా వినిన ధృతరాష్ట్రుడు సంజయునితో ఇలా అన్నాడు–"మన సైన్యము పెక్కు సుగుణ ములు కలదియు, బహువిధములయినదియునైయున్నది. మనవారి వ్యూహమును యథాశాస్త్రీయమగుట నమోఘమై గానవచ్చెడివి. యోధులు మన యెడ ప్రీతి కలిగియున్నవారు. వినయము కలిగి, యెట్టి వ్యస నములు లేక దృఢ పరాక్రమములు కలిగియున్నవారు. ఇందు కేవలం వృద్ధులు గాని, బాలురు గాని, కృశించిన వారు గాని, మెడలు త్రిప్పికొనలేనివారు గాని లేరు గదా! అందరును శరీర లాఘవము గలిగి సారము గల అవయవములతో నారోగ్యవంతులై యున్నవారు. పలువిధములగు శస్త్రములను పరిగ్రహించి సన్నాహము కలిగియున్నవారు. కత్తిపోటునందును, గదాయుద్ధమునందును, మల్లయుద్ధమందును ఇంచుకేని వెనుదీయువారు కారు. గజాశ్వరథయానములందారితేరినవారు, మహానదులచే నిండిన మహో దధివలె మన సైన్యము సంపూర్ణమై యున్నది. ద్రోణ, భీష్ములును, కృపకృతవర్మలును, సైంధవ దుశ్శా సనులును, భగదత్తవికర్ణులును, శకున్యశ్వత్థామ బాహ్లికులును మున్నగు వీరులచే రక్షింపబడియున్నది. ఇట్టి మహాత్ములు, ఇట్టి మహాబలులు కలిగియు, మనవారికి పరాజయము కలుగుచుండెననుట చూడగా దైవమే యందులకు నిమిత్తమనవలసి యున్నది. ఓ సంజయా! ఇట్టి ప్రయత్నము మానవులుగానీ, పురాణ పురుషులు గానీ చేసి యున్నట్టు గానరాదు. శస్త్ర సంపదగల ఇట్టి సైన్య సమూహమే సంగ్రామమున వధింపబడుచుండెనేని ఇందులకు దైవము కాక వేఱొం డేమి నిమిత్తము చెప్పగలము? ఓ సంజయా! ఇది యెల్ల విపరీతముగా అగబడుచున్నది. దీనికి పలు మాఱులు విదురుడు హితముపదేశించెను. కాని యవివేకియగు నాకొడుకు దానిని గ్రహింపజాలడయ్యెను. సర్వజ్ఞుడగు నా మహాత్ముని బుద్ధి సత్యమైనది. ఇది యెల్లనతడు కనుగొననదియే. ఓ సంజయా! వీనిననేల! ఎల్లవిధముల నిది యెల్లగాదగియున్నది. అన్నలువమున్న విధించినది వేఱొండు విధముగా నెట్లగును?" (పేజీ 212–భీష్మపర్వము)

దీన్ని జాగ్రత్తగా గమనిస్తే ధృతరాష్ట్రుడు మనలాగే అందులో తన తప్పేమీ లేదన్నాడు, తప్పు ఉంటే దాన్ని తన కొడుకు దుర్యోధనునిపై ముందు వేశాడు. అదీ బాగుండదని చివరకు దైవంపై వేశాడు. దైవనిర్ణయం అట్లుంటే ఎవరేమి చేయగలరు? ఆ నాశనానికి మనమెవ్వరం బాధ్యులు కాము కదా అని అన్నాడు.

కానీ ఎదురుగా నున్న సంజయుడు ధృతరాష్ట్రుడు ఏమి చెబితే దానికి తాళం వేసేవాడు కాడు. తానతందానా అని చెప్పేవాడు కాడు. ప్రభువుకు ముఖస్తుతి చేసే భృత్యుడు కాడతడు. లోన ఒక భావముంటే బయటికి ఇంకొకటి చెప్పే కపటి కాదతడు. నిజాన్ని నిక్కచ్చిగా నిర్మోహమాటంగా చెప్పే సుగుణవంతుడతడు. తన రాజుకు బుద్ధి చెప్పవలసిన, నిందించవలసిన ఏ సందర్భాన్ని వదలుకోలేదతడు. ఇప్పుడు ధృతరాష్ట్రుడు ఇలాగంటే ఊరకే వినలేదతడు. వెంటనే ఇలా అన్నాడు–"ఓ యంబికానందనా! నిజదోషము నుండియే నీకిట్టి యుక్కట్టులు సంభవించెను. ఓ రాజా! ధర్మసాంకర్యమొనరించిన ఇప్పనుల ఫలము నీవు చూతువు గాని నీ కొమరుడు చూడడు. మున్నా దుష్టద్యూతము నీ మూలముననే జరిగి నది. నీ తప్పిదము చేతనే పాండవులతో యుద్ధము సంభవించెను. నీవు మున్నొర్చిన పాపఫలమిపుడను భవింపుము. ఎవ్వడొనర్చిన పాపము వాడేయనుభవింపవలయును. అది ఇహమునగాని పరమమున గాని పొందక తప్పదు. కావున నట్టి పాపఫలము నీకిపుడే మహావ్యసనరూపముగా తటస్థించినది–**"పేజీలు 211-212) భీష్మపర్వము శ్రీమదాంధ్ర వచన మహాభారతము).** సంజయుడు చెప్పింది నిజమేననిపిస్తుంది. పైకి దుర్యోధనుడు తండ్రి మాటను గౌరవించని దుర్మార్గుడుగా కనిపించినా నిజానికి ధృతరాష్ట్రుడు మనస్ఫూర్తిగా ఏ రోజూ అతనికి సరైన బోధ చేసినట్టు అనిపించదు. యుద్ధం జరగాలని, తన కుమారులు గెలిచి అఖండ సామ్రాజ్యాన్ని పాలించాలని లోలోపల కోరుకున్నాడు. దుర్యోధనుడు యుద్ధంలో ప్రాణాలు కోల్పోయినా అతను పడిన బాధ తక్కువే. కుమారులనందరినీ పోగొట్టుకుని ధృతరాష్ట్రుడు అనుభవించిన బాధ అంతులేనిది. ఏ తండ్రికీ రాకూడనిది ఆ బాధ.

- రాచమడుగు శ్రీనివాసులు

మెడకు వ్యాయామం ఇలా...

నేడు ప్రతీ ఒక్కరూ కంప్యూటర్ మీద ఎక్కువ సమయం పనిచేయడం వల్ల తరచుగా ఎదుర్కొనే సమస్య మెడనొప్పి. దీనిని మందులతో కాకుండా చిన్నిపాటి వ్యాయామాల ద్వారా తగ్గించుకోవచ్చు. మెడకు వ్యాయామం చేయడం ద్వారా కేవలం నొప్పి మాత్రమే కాదు ఒత్తిడి నుండి కూడా ఉపశమనం పొందవచ్చు. అదెలాగో తెలుసుకుందాం.


◆ నెక్ ఎక్సర్‌సైజ్‌ని కూర్చుని, నిలబడి కూడా చేయవచ్చు. ప్రతి స్టెప్‌ను మూడుసార్లు రిపీట్ చేయాలి.

◆ ముందుగా శరీరాన్ని రిలాక్స్‌డ్‌గా ఉంచాలి. నెక్ ఎక్సర్‌సైజ్ చేసేటప్పుడు చేతులను కిందకు జారవిడిచినట్లు వదిలేయాలి. ముందుగా మెడను నెమ్మదిగా భుజం వైపుకు తిప్పాలి. అలాగే ఐదు సెకన్లపాటు ఉండాలి. తర్వాత అంతే నిదానంగా మామూలు స్థితికి వచ్చి ఇప్పుడు కుడి భుజం వైపుకు తిప్పి ఈ దశలోనూ ఐదు సెకన్లు ఉంచాక తిరిగి మామూలు స్థితికి రావాలి.

◆ తలను నెమ్మదిగా ఎడమ భుజం మీదకు వంచాలి. ఐదు సెకన్ల తర్వాత తలను పైకి లేపి నిటారుగా ఉంచి తిరిగి కుడి భుజం మీదకు వంచాలి. మరో ఐదు సెకన్లకు మామూలు దశకు రావాలి.

◆ తలను మెల్లగా ముందుకు వంచాలి. ఈ దశలో గడ్డం గొంతుకు ఆనుతుంది. తర్వాత తలను నిటారుగా లేపి అదేవిధంగా వెనక్కు వాల్చాలి. ప్రతి దశలోనూ ఐదు సెకన్లు ఉండాలి.

ఈ మూడు దశల నెక్ ఎక్సర్‌సైజ్‌ను ప్రతిరోజూ ఏదో ఒక సమయంలో చేస్తే మెడనరాలు ఒత్తిడి నుంచి ఉపశమనం పొందుతాయి. ఈ ఎక్సర్‌సైజ్ ఖాళీ కడుపుతో చేయడం వంటి నిబంధనలు పాటించాల్సిన అవసరం లేదు. మెడ నొప్పి, తల బరువు మోయలేనట్లు అనిపించినా ఇలా చేస్తే త్వరగా సాంత్వన పొందవచ్చు. ❐



వారఫలం

మేషం: (మార్చి) గొప్పవారి దర్శనం, వ్యాపారంలో ధనవ్యయం చేస్తారు. అనుకున్నది సాధించలేకపోవుట మిమ్మల్ని బాధిస్తుంది. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. సోదరుల నుండి ధనలాభం పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు.

వృషభం: గొప్పవారి దర్శనం, ధనవ్యయం, ప్రమోషన్స్‌కు అవకాశం. చేపట్టిన పనులలో జాప్యం జరిగినా చివరికి పూర్తిచేస్తారు. బంధువుల సహాయ సహకారాలు అందుకుంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా ఉండడం మంచిది. స్వల్పధనలాభం.

మిథునం: మనోవేదన, వృత్తి ఉద్యోగాలందు వ్యతిరేకతలకు అవకాశం. వ్యాపార ద్వేషాలు పెరిగేందుకు అవకాశం. కుటుంబ సభ్యులతో ఏర్పడిన వివాదాలు తొలగుతాయి. ఉద్యోగాలలో మంచి మార్పులు చేస్తారు. దేవాలయ దర్శనం

కర్కాటకం: కుటుంబ సౌఖ్యాలు, వ్యాపారంలో లాభాలు. వ్యవహారంలో విజయాన్ని పొందుతారు. భాగస్వామ్య వ్యాపారాలలో మంచి లాభాలు పొందుతారు. దూరప్రాంతాల నుండి శుభవార్తలు అందుకుంటారు.

సింహం: ఉమ్మడి వ్యాపారంలో లాభాలు, ఇష్టకార్య సిద్ధి. రాజభయాలు. దూరపు బంధువులను కలిసి ఆనందంగా గడుపుతారు. సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. వృత్తిలో లాభాలు.

కన్య: సామాన్య ఫలాలను అనుభవిస్తారు. ప్రమోషన్స్ మర్యాదలు ఆర్థిక వ్యవహారాలలో తొందరపాటు వద్దు. ముఖ్యమైన పనులలో నిదానం అవసరం. కోపతాపాలకు, విందువినోదాలకు దూరంగా ఉండటం మంచిది.

తుల: రోజంతా ఆనందంగా గడుపుతారు. ఉద్యోగ భంగం. మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. ఆధ్యాత్మిక భావాలు కలిగి ఉంటారు. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపుతారు.

వృశ్చికం: సుఖం, వృద్ధుల దర్శనం, దూరప్రాంతగమనం కుటుంబంలో శుభకార్యాల ప్రస్తావన ఉంటుంది. కొత్త పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఆహ్వానాలు అందుకుంటారు.

ధనుస్సు: సామాన్య జీవన గమనములు కలుగును. ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తిచేస్తారు. దీర్ఘకాలిక సమస్యలు తీరి ప్రశాంతత పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుకుంటారు.


మకరం: బంధు మిత్ర కలహం, సౌఖ్యంతో నుండెదరు. బంధువుల నుండి ఎదురైన సమస్యలను అధిగమిస్తారు. చేపట్టిన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. వృత్తి, వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభం: గుమాస్తాలతో వైరానికి అవకాశం. శత్రువులచే కార్యహానికి అవకాశం. శుభకార్యప్రాప్తి, ధన ప్రాప్తియోగం. కొత్త వ్యక్తులు పరిచయమై కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

మీనం: మీ మాటకు గౌరవం పెరుగుతుంది. స్వల్ప ఆరోగ్య సమస్యలకు అవకాశం. గౌరవాన్ని పొందుతారు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్





జాతి మొత్తానికి ఇదొక్కటే పండుగ

స్టార్ హీరో, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు.. దేశంలోని వ్యక్తులను భిన్నమైన పర్వదినాలు ఉండవచ్చుకానీ జాతి సంబంధించి ఇదొక్కటే పండగని. ఆగస్టు 15 యొక్క గొప్పతనాన్ని తెలిపిన ఆయన ఈ స్వాతంత్ర్యానికి కారణమైన అమరజీవులకు నివాళులర్పి స్తూ నే దేశంలో వేళ్ళూనుకుని ఉన్న అసమా నతలను గుర్తుచేశారు. స్వాతంత్ర్యం వచ్చి 7 దశాబ్దాలు దాటినా దేశంలో సామాజిక, ఆర ఇథక అసమానతలు అలాగే ఉన్నాయని, ఈ సాంఘిక అసమానతలు తొలగిపోయి, పేదరిక అంతమైనపుడే స్వాంత్ర్యానికి నిజమైన అర్థమని, అలాంటి రోజు కోసం అందరం కలిసి కట్టుగా పనిచేయాలని కోరారు.. ప్రస్తుతం త్రివిక్రమ్ దర్శకత్వంలో నటిస్తునన పవన్ కొన్నిరోజులుగా సినిమాలకు తక్కువ సమయం కేటాయిస్తూ రాజకీయ పరమైన కార్యకలాపాల్లో ఎక్కువ నిమగ్న మవుతున్నారు.

మహేష్‌బాబు కొత్త చిత్రం ప్రారంభం



మహేష్‌బాబు కథానాయకుడిగా సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీమతి అనిత సమర్పణలోశ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, వైజయంతీ మూవీస్ పతాకాలపై ప్రముఖ నిర్మాతలు సి. అశ్వనీదత్, దిల్‌రాజు నిర్మిస్తున్న భారీ చిత్రం షూటింగ్ ముహూర్తం సోమవారం అన్నపూర్ణ స్టూడియోస్‌లో వైభవంగా ప్రారంభమైంది.. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, సెన్సే షనల్ డైరెక్టర్ వివి వినాయక్, దర్శకుడు వంశీ పైడిపల్లికి స్క్రిప్టు అందించారు.. సూపర్‌స్టార్ మహేష్‌బాబు తనయుడు ఘట్టమనేని గౌతమ్ క్లాప్ ఇవ్వగా, కుమార్తె ఘట్టమనేని సితార కెమెరా స్విచ్చాన్ చేసింది.. దర్శకుడు వంశీపైడిపల్లి కుమార్తె పైడిపల్లి ఆద్య దేవుని పటాలపై చిత్రీకరించిన తొలిషాట్‌కి దర్శకత్వం వహించారు. శిరీష్, లక్ష్మణ్, అశ్వనీదత్ కుమార్తె స్వప్నదత్, దిల్‌రాజు కుమార్తె శ్రీహన్షితరెడ్డి పూజా కార్యక్రమాలు నిర్వహించారు.. తెలుగు చలనచిత్ర రంగానికి చెందిన అనేక మంది ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి విచ్చేశారు.. నమత్రా మహేష్, ప్రముఖ నిర్మాతలు జెమిని కిరణ్, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, సునీల్‌నారంగ్, ప్రముఖ దర్శకులు సురేందర్‌రెడ్డి, సతీష్ వేగేశ్న, హరీష్‌శంకర్, చిత్ర సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ తదతరులు పాల్గొన్నారు.. ఈచిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేయనున్నారు..





18 నుంచి షూటింగ్‌లో

స్టైలిష్‌స్టార్ అల్లు అర్జున్ హీరోగా అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్‌గా వక్కంతం వంశీ దర్శకత్వలో ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న 'నా పేరు సూర్య- నా ఇల్లు ఇండియా' మొదటి షెడ్యూల్ పూర్తయింది.. రెండవ షెడ్యూల్‌ని ఈనెల 18 నుంచి సెప్టెంబర్ 2 వరకు జరుపుకుంటుంది.. ఈ షెడ్యూల్‌లో స్టైలిష్‌స్టార్ అలు అరు్జన్ పాల్గొంటారు.. యాక్షన్ కింగ్ అర్జున్ ముఖ్య పాత్రలో శరత్‌కుమార్ ప్రతి నాయకుడి పాత్రలో నటిస్తున్న ఈచిత్రాన్ని మెగా బ్రదర్ కె.నాగబాబు సమర్పణలో, రామలక్ష్మి సినీ క్రియేషన్స్ బ్యానర్‌లో శిరీష శ్రీధర్ నిర్మాతగా, బన్నీ వాసుల సహ నిర్మాతగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు.. బాలీవుడ్ సంగీత ద్వయం విశాల్-శేఖర్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.. అన్ని కార్యక్రమాలు పూర్తిచేసుకుని 2018 ఏప్రిల్ 27న చిత్రం విడుదల చేయటానికి సన్నాహాలుచేస్తున్నారు.

ఈ సందర్భంగా చిత్ర నిర్మాత లగడపాటి శ్రీధర్ మాట్లాడుతూ,, ఇటీవలే మాచిత్రం ' నా పేరుసూర్య- నా ఇల్లు ఇండియా' మొదటి షెడ్యూల్ పూర్తయింది.. తదుపరి షెడ్యూల్ స్టైలిష్‌స్టార్ జాయిన్ అవుతారని అన్నారు. ఈ షెడ్యూల్ ఆగస్టు 18 నుంచి సెప్టెంబర్ 2వరకు జరగుతుందన్నారు.. బన్నీఎనర్జీకి తగ్గట్టుగా చేసిన ఈ కథలో అన్ని కమర్షియల్ అంశాలు ఉంటాయన్నారు.. ఇండియా గర్వించదగ్గ నటీనటులు, టెక్నీషియన్స్ టీంతో గ్రాండియర్‌గా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నామన్నారు..

'అమ్మిరాజు ప్యానల్' ఘనవిజయం


తెలుగు సినీ ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్‌కు జరిగిన ఎన్నికల్లో 3 ప్యానల్స్ పోటీ చేయగా అందులో అమ్మిరాజు కానుమిల్లి ప్యానల్ విజయం సాధించింది..ఈ విజయంతో తెలుగు సినీప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ వెంకటేశ్వరరావు, అధ్యక్షుడిగా అమ్మిరాజు కానుమిల్లి, కోశాధికారిగా కె.సతీష్, పదవీ బాధ్యతలు చేపట్టనున్నారు.. సెక్రటరీలుగా బానయ్య ఎం, సిహెచ్. నాగమధు, ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అంజయ్య పి, బివివి సత్యనారాయణ, ఆకుల ఉమాశంకర్, జి.హరినాథ్, కె.రమేష వర్మ, కొర్రపాటి వెంకటరమణ, కె.సత్యశివకుమార్, ఎం.రామా రావు, ఐ.లక్ష్మణరావు ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులుగా విజయం సాధించారు.

అమ్మడు లెట్స్ డూ కుమ్ముడు.. అలా రాసా

దేవిశ్రీ ప్రసాద్ 17ఏళ్లుగా వెండితెరపై సరిగమలు పలికిస్తూనే ఉన్నారు.. తాజాగా ఒక మీడియా ఇంటర్వ్యూలో ఓ విషయం చెపా ్పరు.. 'నేను ఏదైనా ఒక సినిమాకు సంగీతం ఇచ్చేముందు ఈ సినిమా కథను పూర్తిగా అర్థం చేసుకుంటాను.. ఆసినిమా డైరెక్టర్‌తో కూర్చొని కనీసం ఒక ఆరు గంటలు కథను



వింటాను. మన తెలుగు డైరెకర్లు త్రివిక్రమ్, హరీష్‌శంకర్, వివి వినాయక్ నాకు కథ చెప్పటానికి ఎక్కువగా ఇష్టపడతారు.. ఎందుకంటే నేను కథను బాగా వింటాను.. అని వాళ్లకి తెలుసుపైగా వాళ్ల అలా చెబుతూ ఉంటే ఆ పాత్రలు నాకు బాగా అర్థమై మ్యూజిక్ దానికి తగ్గట్టుగా ఇవ్వటానికి అవకాశం ఉంటుంది.. మెగాస్టార్ చిరంజీవి 150వ చిత్రం ఖైదీనెంబర్ 150లో ఫేమస్ పాట 'అమ్మడు లెట్స్ డూ కుమ్ముడు' పాట నేను అలా రాసిందే' అని చెప్పారు దేవిశ్రీ.



యూత్‌స్టార్ నితిన్ నటించిన చిత్రం 'లై' అందాల రాక్షసి, కృష్ణగాడి వీర ప్రేమగాథ, చిత్రాల దర్శకుడు హను రాఘవపూడి దర్శకత్వంలో మేఘా ఆకాష్ హీరోయిన్‌గా వెంకట్ బోయిన్‌పల్లి సమర్పణలో 14 రీల్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై.లి. పతాకంపై రామ్ ఆచంట, గోపీ ఆచంట, అనీల్ సుంకర నిర్మించిన స్టైలిష్ యాక్షన్ ఎంటర్‌టైనర్ చిత్రం లై.. ఈసినిమా ఆగస్టు 11న విడుదలైంది.. ఈ సినిమాలో విలన్ పద్మనాభం పాత్రలో మెప్పించిన సీనియర్ హీరో యాక్షన్‌కింగ్ అర్జున్‌తో ఇంటర్వ్యూ విశేషాలు.ఆయన మాటల్లోనే..

150 సినిమాల్లో నటించిన హీరోగా నాకే ఏదైనా కొత్తగా చేయాలనిపించింది.. ఆ కొత్తదనం కూడ నేను ఇపుడే చేయగలను అన్పించింది.. హీరోగా సినిమాలు వస్తున్నాయి.. చేస్తున్నారు.. ఏదైనా కొత్తగా పాత్రలో నటించినప్పుడే ఏదైనా కొత్తగా చేసి చూపించటానికి అవకాశం ఉంటుంది.. అలు్ల అర్జున్ సినిమాలో కూడ డిఫరెంట్ రోల్ చేస్తున్నాను.. ఇన్ని వేరియేషన్స్‌లో చేయటం బాగుంది.. దేవుడు అవకాశం ఇచ్చినపుడు ఎందుకు ఉపయోగించుకోకూడదని అన్పించింది.

లై సినిమాలో నటించటం కొత్తఅనుభూతి నిచ్చింది..

హను రాఘవపూడి వచ్చి కథ చెప్పగానే నచ్చింది.. కానీ విలన్‌గా చేయటం అంటే నేను ప్రస్తుతం చేస్తున్న సినిమాలకు సంబంధించి వేరియేషన్ మారుతోంది.. అందరూ భిన్నమైన రోల్స్ చేయటానికి ప్రయత్నిస్తున్నారు.. నేను కూడ అంతే, 150 సినిమాల్లో యాక్ట్ చేసిన నేను భిన్నమైన పాత్రలు చేయాలి.. నాతో ఎవరూ సినిమాచేయకపోయినా నేనే నిర్మాతగా, దర్శకుడిగా సినిమా చేసుకుంటాను.

మంచి రాజకీయ నాయకుడైనా, చెడ్డ రాజకీయనాయకుడైనా, ఎవరైనా సరే, రాజకీయాలంటే పూర్తి అవగాహన ఉండాలి. నాకు రాజకీయాలపై అంత నాలెడ్జ్ లేదు.. సినిమాలో ఉన్నా కదా. పాపులారిటీ ఉంది కదా.. అని రాజకీయాల్లోకి వచ్చేస్తాం అని అనకూడదు.. సినిమాల్లో కూడ ఉండి మంచి చేయవచ్చు.. నా

సినిమాల్లోనే ఉంటూ మంచి చేయవచ్చు

చాలా విషయాలు ముడిపడి ఉంటాయి..సినిమాను బిజినెస్ యాంగిల్‌లో కూడ ఆలోచించాలి.. కథ వినగానే నటుడిగా మంచి డైమనషన్ ఉందనిపించింది..అలాంటపుడు ఎందుకు విలన్‌గా నటించకూడదని అన్పించింది.. నితిన్‌తో ఆల్‌రెడీ నటించాను.. నటుడుగా తను మంచి హార్డ్‌వర్కర్ తనంటే చాలా ఇష్టం.. అందుకే 'లై' సినిమా చేశాను..

హీరోగా నటించినపుడు అందరి నుంచి ఎలాంటి స్పందన వచ్చిందో లై క్యారెక్టర్ చేయటం వల్ల అంత మంచి స్పందన వచ్చింది.. సినిమా సక్సెస్ అనేది వన్‌మ్యాన్ షో అనే మాటను నేను నమ్మను.. అలా వెరైనా అన్నారంటే వాళ్ల పిచ్చివాళ్లకిందే లెక్క..ఎందుకంటే సినిమా అనేది ఒక్కరి కష్టం కాదు.. డైరెక్టర్, కెమెరామెన్ సహా ఎందరో టెక్నీషియన్స్ పనిచేయాల్సి ఉంది.. అందరి కష్టమే సినిమా .


సినిమా మేకింగ్ స్టైల్ మారుతోంది..

హాలీవుడ్‌లో ఓ సినిమాలో హీరోగా నటించినవారు మరో సినిమాలో విలన్‌గా నటిస్తాడు.. మరో సినిమాలో చిన్న క్యారెక్టర్ చేస్తాడు.. మన ఇండియన్ సినిమాలోనే ఆ వేరియేషన్ కనపడేది.. కానీ ఇపుడు ఆ గతచిత్రం జైహింద్ 2 సినిమాను తెలుగు, తమిళం, కన్నడంలో విడుదల చేశాం.. కన్నడంలో నా సినిమా స్టేట్ అవార్డు కూడ వచ్చింది.. ఎడ్యుకేషన్ సిస్టమ్‌పై సామాన్యుడి పోరాటమే ఆ చిత్రం..అలాంటి సినిమాలు చేయటం కూడ మంచి పరిణామమే.. దేశభక్తి అంటే సరిహద్దుల్లో కాపలా కాయడమొక్కటి కాదు. దేశానికి ఉపయోగపడే మంచి పని ఏది చేసినా అది దేశభక్తి అవుతుంది.. అన్నలేనివాడికి అన్నం పెట్టం, ఇంటిని, పరిసరాల్ని శుభ్రంగా ఉంచుకోవటం వంటివన్నీ దేశభక్తి కిందకు వస్తాయి.

నా కుమార్తె ఐశ్వర్య ప్రధానపాత్రలో ఒక సినిమా చేస్తున్నాను..షూటింగ్ కూడ అయిపోవచ్చింది.. తమిళం, కన్నడలోచేస్తున్నాను..నా కూతురిని సినిమాల్లోకి తీసుకొచ్చేటపుడు చాలా మంది ఎందుకు అని అన్నారు. 35 ఏళ్లుగా నేనున్న పరిశ్రమనే నేను నమ్మలేకపోతే ఎలా ..ప్రతిదాంట్లో తప్పుంటుంది.. ఒప్పుంటుంది.. అది మన మీదే ఆధాపడి ఉంటుంది.

'ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం'

చంద్రకాంత్-రాధికా మెహరోత్రాలను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ.. థర్డ్ ఐ క్రియేషన్స్ పతాకంపై రఘురాం రొయ్యూరుతో కలిసి గోవర్ధన్. జి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఎమోషనల్ రొమాంటిక్ థ్రిల్లర్ ప్రేమ ఎంత మధుం ప్రియురాలుఅంత కఠినం' ..అధికభాగం అమెరికాలో షూటింగ్ జరుపుకున్న ఈచిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత బెక్కం వేణుగోపాల్ (గోపీ)



విడుదల చేశారు.. ఈచిత్రం రషెస్ తాను చూశానని, చాలా బాగుందన్నారు.. అమెరికాలో సెటిల్ అయిన గోవర్ధన్. అమెరికాలో యాక్టింగ్‌లో శిక్షణ తీసుకుంటున్నవారిని హీరో హీరోయిన్లుగా తీసుకుని రూపొందించిన ఈచిత్రం కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని అన్నారు. ఒక మంచి టీం ఎఫర్ట్‌తో తీసిన ఈచిత్రం తమందరికీ బ్రేక్ ఇస్తుందని ఆశిస్తున్నామని నిర్మాత రఘురాం రొయ్యూరు అన్నారు. తనికెళ్ల భరణి, తులసి, జెమిని సురేష్, పల్లవి డొర, ఇతర ముఖ్యపాత్రలు పోషించిన ఈచిత్రానికి రచన- దర్శకత్వం: గోవర్ధన్.జి.

'అందమైన జీవితం' సెన్సార్ పూర్తి


మేఘవ్న క్రియేషన్స్ పతాకంపై మలయాళంలో సంచలన విజయం సాధించిన జొమోంటే సువిశేషంగాళ్ చిత్రాన్ని అందమైన జీవితం పేరుతో తెలుగు ప్రేక్షకులను అందిస్తున్నారు నిర్మాత పత్తిపాటి శ్రీనివాసరావు.. సత్యన్ అంతిక్కాడ్ ఈచిత్రానికి దర్శకుడు.. దుల్కర్ సల్మాన్, అనుపమ పరమేశ్వరన్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈచిత్రానికి విద్యాసాగర్ సంగీతం అందిస్తున్నారు.. ప్రస్తుతం సెన్సా ర్ కార్యక్రమాలు పూర్తిచేసుకుని విడుదలకు సిద్ధంగా ఉంది. నిర్మాతపత్తిపాటి మాట్లాడుతూ, ఇదొక లవ్ అండ్ ఫ్యామిలీ సెంటిమెంట్ మూవీ అన్నారు. తండ్రీకొడుకుల మధ్య అనుబంధాన్ని, ప్రేమికుల మధ్య ప్రేమని అద్భుతంగా చిత్రీకరించిన చిత్రమన్నారు.. సంగీతంకు ఇంపార్టెన్స్ ఉన్న మ్యూజికల్ హిట్ చిత్రమన్నారు.. మల యాళంలో 50 కోట్ల క్లబ్‌లో నిలిచిందని, ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన సెన్సా ర్ కార్యక్రమాలు పూర్తయ్యాయని తెలిపారు.. ఈనెలాఖరున సినిమా ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చేందుకు ప్లాన్ చేస్తున్నామని తెలిపారు..



సహారా అంబీవ్యాలీ వేలం షురూ!

అధీకృత లిక్విడేటర్ నోటిఫికేషన్

న్యూఢిల్లీ, ఆగస్టు 14: సుబ్రతారాయ్‌కి మరో చుక్కెదురయింది. సహారాగ్రూప్ పరిధిలోని పుణె సమీపంలోని అంబీవ్యాలీని వేలం వేస్తామని బేస్‌ధరను కూడా 37,392కోట్ల రూపాయలుగా నిర్ణయించారు. బాంబేహైకోర్టు సోమవారం నాడే సహారాగ్రూప్ అంబీవ్యాలీని వేలానికి పెట్టింది. అధికారిక లిక్విడేటర్‌లో నావాలాలోని అంబీవ్యాలీ సిటీని రిజర్వుధరగా ప్రకటించారు. వివిద బ్యాంకర్లకు ఉన్న రుణబకాయిలను కూడా రికవరీ చేసుకునేందుకు, సెబీసహార వివాదంలో ధరావతుకు ఈ సొమ్మును జమచేస్తారని అంచనా. సుప్రీంకోర్టు సహారా గ్రూప్ దాఖలుచేసిన వాయిదా పిటిషన్‌ను తిరస్కరించింది. పుణె జిల్లాలోని పశ్చిఘాట్‌ప్రాంతంలోని అత్యంత విలాసవంతమైన వ్యాలీని వేలం వాయిదా వేయాలని, కొంత పెట్టుబడులు వస్తున్నందున ఆ మొత్తం జమచేస్తామని దరఖాస్తుచేసిన సంగతి తెలిసిందే. బాంబే హైకోర్టు అధికారిక లిక్విడేటర్ వినోద్ శర్మ ప్రముఖ దిన పత్రికలకు నోటీసులు జారీచేసారు. సేల్, లీజ్, లేదా ఎలా ఉన్న ఆస్తి అలాగే అన్నట్లు వేలం ప్రక్రియను షురూ చేసారు. భారీ ఆస్తులున్నందున ఈ వేలం రెండు



దశల్లో నిర్వహిస్తారని అంచనా. అలాగే రెండురోజులపాటు జరుగుతుంది. మెగాలోపోలిస్ తరహాలో అత్యంత అధునాతన రీతిలో అభివృద్ధిచేసిన అంబీవ్యాలీసిటీ 6761.64 ఎకరాల్లో విస్తరించింది. 1409.87 ఎకరాలు పరిసరాల్లోఉన్న మొత్తంతోపాటు, సతారా జిల్లాకు ఆనుకుని 321.66 ఎకరాలు అంబీవ్యాలీలో ఉన్నాయి. అధికారిక లిక్విడేటర్ మాట్లాడుతూ గ్రేసహ్యాద్రి పర్వతాలనడుమ అంబీవ్యాలీ అత్యంత ఆహ్లాదకరమైన ప్రాజెక్టు అయినందున బిడ్డర్లు ముందుకువస్తారన్నారు. కలపతోచేసిన ఆవాసాలు నుంచి అత్యాధునిక విల్లాలను కూడా ఏర్పాటుచేస్తారు. ఎయిర్‌పోర్టు, హాస్పిటల్, అడ్వెంచర్ స్పోర్ట్స్, రిటైల్; ఎంటర్‌టైన్‌మెంట్, ఇంటర్నేషనల్ స్కూలు, హాస్పిటాలిటీ వంటివి కూడా ఇక్కడ అందుబాటులో ఉండటంతో అత్యంత విలాసవంతమైన వ్యాలీకి బిడ్డర్లు లెక్కకు మించి రాగలరని అంచనా.

టోకుధరల సూచీపై జిఎస్‌టి ధరల ఒత్తిళ్లు

న్యూఢిల్లీ, ఆగస్టు 14: టోకుధరలసూచి ఆధారిత ద్రవ్యోల్బణం 1.88 శాతానికి పెరిగింది. జులైనెలలో కొన్ని ఉత్పత్తుల ధరలు జిఎస్‌టి కారణంగా కొంత పెరుగుదల ద్రవ్యోల్బణ ప్రభావానికి దారితీసింది. ద్రవ్యోల్బణ ఆధారిత టోకుధరలసూచి 0.90శాతం జూన్‌నెలలో నమోదయింది. జులైలో 0.63శాతంగాఉంది. ఆహార ఉత్పత్తులధరలు 2.15వాతంపెరిగాయి. వార్షికపద్ధతిలో ఈ వృద్ధి ఉందని ప్రభుత్వం గమనించింది. 3.47శాతంగా పెరిగినట్లు అఅంచనా. కూరగాయల ధరలు కూడా 21.16శాతం జూన్‌లో ఉంటే జులైనెలలో 21.95 శాతానికి పెరిగాయి. ఇక తయారీరంగ ఉత్పత్తులు కొంతమేర తగ్గాయి. ద్రవ్యోల్బణం 2.18శాతం జులైలో నమోదయింది. జూన్‌లో 2.27శాతంగా ఉంది. ఇక ఇంధనం, విద్యుత్‌రంగపరంగా ద్రవ్యోల్బణం కొంత తగ్గిందనే చెప్పాలి. 4.37శాతంగాజులైలో ఉంది. అంతకుముందునెలలో 5.28శాతం నుంచిగణనీయంగా తగ్గుముఖం పట్టింది. కూరగాయలతోపాటు ఆహారఉత్పత్తుల ధరలు కూడా కొంత పెరిగాయి. గుడ్లు, మాంసం, చేపలు ద్రవ్యోల్బణం 3.30శాతంగా ఉంది. పండ్లు 2.71శాతం, తృణధాన్యాలు 0.63శాతం, వరి 3.47శాతంగా ఉన్నాయి. ఆలుగడ్డల ధరలు కూడా కొంతమేర పెరిగాయి. 42.45 శాతంగా ఉన్నాయి. పప్పుదినుసులపరంగా చూస్తే 32.56శాతం తగ్గాయి. ఉల్లిధరలు కూడా 9.50శాతంగా ఉన్నాయి. మేనెల టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం స్వల్పంగా పెరిగి 2.26శాతంగా ఉంది. అంతకుముందు అధికారిక అంచనాలు 2.17శాతంతోపోలిస్తే కొంత పెరిగింది. జులైఒకటవ తేదీనుంచి దేశవ్యాప్తంగాఅమలయిన జిఎస్‌టి వల్ల కొంతమేర కేంద్ర రాష్ట్రాల సుంకాలు నాలుగు శ్లాబ్‌ల జిఎస్‌టి పన్నుపరిధిలోకి వెళ్లాయి. 5,12,18,28శాతం పన్నులు వసూలు చేస్తున్న సంగతి తెలిసిందే. గత వారం విడుదలచేసిన పారిశ్రామిక ఉత్పత్తి కూడా నాలుగేళ్ల కనిష్టానికి చేరి జూన్‌లో 0.1శాతంగా ఉంది. కేవలం ఉత్పత్తిరంగం, కేపిటల్‌గూడ్స్‌రంగాల్లో వృద్ధి క్షీణించడమే ఇందుకు కారణం. అంతకుముందు రిజర్వుబ్యాంకు తన పాలసీ



రేట్లను 0.25శాతం తగ్గించి 6శాతానికి తెచ్చింది. ద్రవ్యోల్బణం తగ్గిందన్న అంచనాలే ఇందుకుకీలకం. పదినెలల్లో మొదటిసారిగా ఉన్న ఈ వడ్డీరేట్ల కోతలు ఏడేళ్ల కనిష్టానికి నమోదుచేశాయి. ఆర్‌బిఐ రిటైల్ ద్రవ్యోల్బణ అంచనాలు నాలుగుశాతంగా చెపుతోంది. వేతనసంఘం సిఫారసులు ఉద్యోగులకు జీతభత్యాల చెల్లింపులు, జిఎస్‌టి అమలయిన తర్వాత ధరల సర్దుబాట్లు కూడా ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణం అవుతాయి. జూలై నెల రిటైల్‌ద్రవ్యోల్బణం గణాంకాలు కూడా విడుదలకావాల్సి ఉంది. ప్రత్యేకించి కాయగూరల ధరల పెరుగుదలే ద్రవ్యోల్బణం పెరుగుదలకు కారణం అయిందని చెప్పాలి. రాయిటర్స్ వార్తాసంస్థ అంచనాలను చూస్తే జూలై నెల టోకుధరలసూచి ద్రవ్యోల్బణం 1.3శాతంగా ఉంటుందని అంచనా వేసింది. అయితే అధికారికంగా 2.12శాతంగా ఉంది. అంతకుముందు నెలలో 1.25శాతం ఉన్న ద్రవ్యోల్బణం పెరుగుదల నమోదు చేసుకున్నది. కూరగాయల ధరలు 48.75 శాతం పెరిగాయి. ఆలుగడ్డలే 17.45శాతంపెరిగాయి. ఆర్‌బిఐ అంచనాలు కూడా రిటైల్‌ద్రవ్యోల్బణం 3.5 నుంచి 4.5 శాతానికిపెరిగే అవకాశం ఉందని, అక్టోబరు డిసెంబరు నాటికి ఈపెరుగుదల కనిపిస్తుందని భావిస్తోంది. ద్రవ్యోల్బణం పెరుగుదల, జిఎస్‌టి అమలు వంటి వాటితో ఆర్థికవృద్ధి అంతమాత్రంగానే ఉంటుందని ప్రధాన ఆర్థికసలహాదారు అంచనా వేసారు. 6.75 నుంచి 7.5శాతంగా ఉంటుందని భావించిన అంచనాలు చేరుకోవడం కొంత కష్టమేనని వెల్లడించిన సంగతి తెలిసిందే. అయినప్పటికీ ఆర్‌బిఐ ఈ ఏడాదిలో 25నుంచి 50బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లను తగ్గిస్తుందని ఆర్థికవేత్తలు అంచనాలు వేస్తున్నారు.

లాభాలు / నష్టాలు

రూ.లలో రూ.లలో

కంపెనీ పేరు	ప్రస్తుత ధర రూ.లలో	మార్పు శాతం
డిఎల్ఎఫ్	181.05	16.51
టాటాస్టీల్	621.25	4.21
కోరమండల్	423.40	4.02
టైటాన్	630.35	3.79
బాటాఇండియా	661.00	3.82
హిండాల్కో	229.10	3.76
గ్రాసిమ్	1108.85	4.99
హావెల్స్	474.55	3.43
జెఅండ్‌కెబ్యాంకు	74.80	3.39
సన్‌ఫార్మా	472.50	4.70
రిల్‌ఇన్‌ఫ్రా	488.30	4.04

మార్కెట్ నష్టాలు (బిఎస్ఇ)

డాక్టర్‌రెడ్డీస్	2001.75	-0.48
హెచ్‌సిఎల్	859.65	-1.50
విప్రో	289.00	-0.31
టిసిఎస్	2469.15	-1.00
ఐటిసి	271.15	-0.15
ఇన్ఫోసిస్	979.45	-0.84
టెక్‌మహీంద్ర	400.40	-0.63
ఇన్‌ఫ్రాటెల్	380.00	-0.60
భారతిఎయిర్‌టెల్	410.60	-0.98
బిపిసిఎల్	478.65	-1.16
ఐడిబిఐ	52.30	-0.57

వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

(రూ. కిలోకు) (Rs. Per Kg)

ఫామ్‌గేట్	(Farmgate)	77
డ్రెస్డ్	(Dressed)	91
విత్ స్కిన్	(with skin)	127
స్కిన్‌లెస్	(Skinless)	150

గుడ్ల ధరలు

Ph:040-23234068

నెక్ రేట్లు (15 - 8 - 2017) NECC RATES

వందకు, రూ.లలో Rs.per 100 eggs

హైదరాబాద్	351	Hyderabad
(రిటైల్ ధర రూ.4.10		(Retail Price Rs.4.10)
విజయవాడ	357	Vijayawada
గోదావరి	357	Godavari
విశాఖపట్నం	360	Visakha
వరంగల్	353	Warangal
చిత్తూరు	390	Chittoor
చెన్నై	397	Chennai
ముంబయి	396	Mumbai
న్యూఢిల్లీ	370	New Delhi
కోల్‌కతా	390	Kolkata
బెంగళూరు	375	Bangalore
నమక్కల్	384	Namakkal

బులియన్ ధరలు

	14 న ముగింపు	క్రితం ముగింపు
ఢిల్లీ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29690	29010
22 క్యారెట్లు (10గ్రా)99.5	27810	27130
వెండి .999 (కేజి)	42428	41072
ముంబయి		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29700	28980
22 క్యారెట్లు (10గ్రా)99.5	27820	27100
వెండి .999 (కేజి)	42412	41061
చెన్నయ్		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజి)	42446	41085
హైదరాబాద్		
24 క్యారెట్లు (10గ్రా)	29740	29030
22 క్యారెట్లు (10గ్రా)	27860	27150
వెండి (కేజి)	42462	41083
విజయవాడ		
24 క్యారెట్లు (10గ్రా)99.9	29710	29000
22 క్యారెట్లు (10గ్రా)99.5	27830	27120
వెండి .999 (కేజి)	42428	41072
విశాఖపట్నం		
24 క్యారెట్లు10(గ్రా)	29710	29000
22 క్యారెట్లు	27830	27120
వెండి బార్ (కేజి)	42428	41072

రిలయన్స్‌జియో మరో రికార్డు!

ముంబయి, ఆగస్టు 14: రిలయన్స్ జియో మైలు మైలురాయిని అధిగమించింది. ఒక్క జూన్‌నెలలోనే ఆరు మిలియన్ల కస్టమర్లను అదనంగా రాబట్టింది. మొత్తం కస్టమర్ల సంఖ్య 12.3కోట్లను దాటింది. టెలికాం నియంత్రణ సంస్థ అంచనాలప్రకారం ఈ మొత్తం మరింత పెరిగింది. వైర్‌లెస్ కేటగిరీలో 10.39శాతం వాటాతో ఉంది. ఎయిర్‌టెల్ ఇప్పటికీ మార్కెట్ లీడర్‌గానే ఉంది. 23.65మార్కెట్ వాటాతో ఉంటే వొడాఫోన్ 17.86 శాతం మార్కె వాటాతోను, 16.54శాతం ఐడియా సెల్యులర్లు ఉన్నాయి. భారతి ఎయిర్‌టెల్ రెండుమిలియన్ల కస్టమర్లను జూన్‌నెలలో దనంగా సాధిస్తే బిఎస్ఎన్ఎల్, వొడాఫోన్లు ఒకమిలియన్ చొప్పున సాధించారు. గూగుల్ ఆండ్రాయిడ్ ప్లేస్టోర్‌లో మైజియో యాప్‌ను సుమారు 100 మిలియన్ల మందికిపైగా డౌన్‌లోడ్ చేసుకున్నారు. కేవలం ఒక్క ఏడాది కాలంలోనే జియో ఈ రికార్డు సాధించింది. మైజియో యాప్ తొమ్మిదోస్థానంలో నిలిచింది. జియో కస్టమర్లు ఈయాప్ ద్వారా రీఛార్జ్‌లు చేసుకోవడంతోపాటు బ్యాలెన్స్‌ను సైతం చెక్‌చేసుకోవచ్చు. జియో ఇతర యాప్‌లైన జియో4జి వాయిస్, జియో టివిలు 50మిలియన్ డౌన్‌లోడ్‌ల మార్కును అందుకున్నాయి. ఇక మ్యూజిక్, జియోసినిమా, జియోమనీ



వ్యాలెట్, జియోచాట్‌లు పదిమిలియన్లకుపైగా డౌన్‌లోడ్ రికార్డును నమోదుచేసాయి. దేశంలో రెండో మొబైల్‌యాప్‌గా ఆర్‌జియో రికార్డును సొంతం చేసుకుంది. జియో పాత ఆఫర్లు ముగియడంతో కొత్తగా రూ.309, రూ.399 ప్యాక్‌లను విడుదల చేసింది. ప్రైమ్ సభ్యులకోసం ఒకరోజు కు వన్‌జిబి డేటా చొప్పున 84 రోజులపాటు అమలులో ఉండేటట్లు మళ్లీప్లాన్‌లను ప్రకటించింది. మైజియో యాప్‌ల నుంచి అదేపనిగా కస్టమర్లకు సందేశాలు పంపిస్తోంది. జియోధనాధన్ ఆఫర్ సమ్మర్‌సర్‌ప్రైజ్ ఆఫర్‌లను విడుదలచేసింది. వాటి కాలపరిమితి ముగుస్తుండటంతో ఇక కస్టమర్లు మొత్తం రూ.399 రీఛార్జిపై దృష్టిపెట్టారు 84రోజులపాటు మళ్లీ ఆఫర్లే ఆఫర్లుగా ఆర్‌జియో ప్రకటించింది. రోజుకు కేవలం 4.75 రూపాయలు మాత్రమే ఖర్చవుతుందని జియో వివరాలిచ్చింది. జియో కొత్త రీఛార్జిప్లాన్ 349చొప్పున 20 జిబి 4జి డేటాను 56రోజులకు కూడా విడుదలచేసింది. జియోఫోన్లను రూ.1500 రిఫండ్ డిపాజిట్‌పై ఈనెల 24వ తేదీ నుంచి ప్రీబుకింగ్‌ప్రారంభిస్తున్నది. అలాగే గతనెలలో రెండు సాచెట్లను కూడా ప్రకటించింది. రు.24, రూ.54 చొప్పున జియోఫోన్ యూజర్లు డేటాను కాల్ సదుపాయాలను రెండురోజులు, ఏడురోజుల పాటు వినియోగించుకునే అవకాశం ఉంటుంది.

సౌరవిద్యుత్‌లో భారత్ దూకుడు!

హైదరాబాద్, ఆగస్టు 14: భారత్ సౌరవిద్యుత్ ఉత్పత్తిలో అదనంగా 4.765 మెగావాట్లు వచ్చిచేరింది. 2017 మొదటి అర్ధ సంవత్సరంలో 4313 మెగావాట్ల ఉత్పత్తి సామర్ధ్యంతో ఉంది. ఈ మొత్తంలో 1869 మెగావాట్లు 2017 రెండో త్రైమాసికంలో వచ్చింది. మెర్కామ్ ఇండియారీసెర్చి అంచనాలను చూస్తే భారీ ఎత్తునసౌరవిద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు ఏర్పాటుతో 1639 మెగావాట్లు ఉత్పత్తి అవుతుందని, రూఫ్‌టాప్ సౌరశక్తి యూనిట్లు మరో 230 మెగావాట్లు ఉత్పత్తిచేస్తా యని చెపుతున్నారు. 2017 మొదటి అర్ధసంవత్సరంలో భారీస్థాయి సౌరశక్తి ప్రాజెక్టులు 4290 మెగావాట్ల వరకూ పూర్త య్యాయి. రూఫ్‌టాప్ ప్రాజెక్టులు 475 మెగావాట్లవరకూ విస్తరించినట్లు వెల్లడి అయింది. మొత్తం రూఫ్‌టాప్ ప్రాజెక్టులు ఒక గిగావాట్ ఉత్పత్తికి పూర్తవుతాయని సిఇఒ సహవ్యవస్థాకులు రాజ్‌ప్రభు వెల్లడించారు. భారతీయ సౌరవిద్యుత్‌రంగం లో మరిన్ని పుష్కల అవకాశాలున్నాయని ఆయన అన్నారు. యుటిలిటీ రంగంపై ఉన్న జిఎస్‌టి రేట్లలో అనిశ్చితి కొంత దెబ్బతీస్తోందని, దీనివల్ల ఏ ప్రాజెక్టుల ఏర్పాటులో మందగమనం చోటు చేసుకుందని చెపుతున్నారు. ఆంధ్రప్రదేశ్ రెండు గిగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులు ఏర్పాటుచేసి మొదటి స్థానంలో ఉంది. ప్రస్తుతం ఏడు రాష్ట్రాలు మాత్రమే ఒక గిగావాట్ సౌరవిద్యుత్ ఏర్పాట్లు కలిగి ఉన్నాయి. యుటిలిటీ స్కేల్ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నవి 12.2 గిగావాట్ల వరకూ ఉన్నా యి. వీటిలో 6.3 గిగావాట్లకు టెండర్లు పెండింగ్‌లో ఉన్నాయి, వీటిని వేలం వేస్తారన్నారు. రెండోత్రైమాసికంలో 3.4 గిగావాట్ల సౌరవిద్యుత్ ప్రాజెక్టులకు టెండర్లు వేస్తారన్నారు. వీటిలో 2.5 గిగావాట్ల సౌర ప్రాజెక్టులకు వేలం జరిగిందని సిఇఒ వెల్లడించారు. రెండో త్రైమాసికంలో అతితక్కువ ట్యారిఫ్ 2.44 యూనిట్‌కు పలికింది. 500 మెగావాట్ల భాండ్లా మూడోదశ సోలార్‌పార్క్ వేలంలో ఈ ధరలు పలికాయి. డిస్కమ్‌లు తక్కువ ట్యారిఫ్‌కే ప్రాధాన్యతనిస్తున్నాయి. దేశీయ ఉత్పత్తిదారులు చైనా నుంచి తక్కువ ధరలకే వస్తున్న దిగుమతులపై యాంటిడంపింగ్ సుంకం వేయాలని కోరుతు న్నారు. చైనా, తైవాన్, మలేసియా దేశాలనుంచి దిగుమతులు పెరుగుతున్నందున దేశీయ ఉత్పత్తులకు మార్కెట్ తగ్గు తుందని, వెంటనే యాంటిడంపింగ్ సుంకంవిధించాలని డైరెక్టరేట్ జనరల్‌కు పిటిషన్ దాఖలుచేసింది. యాంటిడంపిం గ్ ట్యారిఫ్‌ను విధిస్తే తుదివిడత ట్యారిఫ్‌ల ఆధారంగా భారత్‌లో సౌరవిద్యుత్ వృద్ధి ఉంటుందని మెర్కామ్ అంచనా వేసింది.

81లక్షల ఆధార్‌లను నిలిపివేశాం

న్యూఢిల్లీ, ఆగస్టు 14: 81 లక్షల ఆధార్ నంబర్లను ప్రస్తుతం చెలామణినుంచి తొలగించినట్లు యుఐడిఎఐ వెల్లడించింది. ఆధార్ వెబ్‌సైట్‌ను పరిశీలించుకుని వెరిఫై ఆధార్‌నంబరును చూసుకుంటే తొలగించారా లేక కొనసాగుతున్నదా వివరాలు తెలుసుకోవచ్చు. విశిష్టగుర్తింపుప్రాధికార సంస్థ, ఎలక్ట్రానిక్స్ శాఖ సహాయ మంత్రి పిపిచౌదరి ఈసమాచారం క్రపటించారు. ఇప్పటివరకూ 81 లక్షల ఆధార్‌నంబర్లను చెలామణి నుంచి నిలిపివేసినట్లు మంత్రి రాజ్యసభలోప్రకటించారు. 12అంకెల గుర్తింపుసంఖ్యతో డిజిటల్‌బయోమెట్రిక్ ఆధారిత గుర్తింపు సంఖ్యగా యుఐడిఎఐ జారీచేసిందని అన్నారు. మొత్తం 115 కోట్ల మందికి దేశంలో ఆధార్ జారీచేసామని మంత్రి వివరించారు. ప్రభుత్వం ఆధార్‌ను అనేక ప్రభుత్వ లావాదేవీలకు తప్పనిసరిచేసింది. ఆదాయపు పన్ను రిటర్నులు, పాన్ కార్డులకు అనుసంధానంచేసింది. ఆధార్



వెబ్‌సైట్‌లో వెరిఫై ఆధార్‌నెంబర్ టూల్‌ను ఏర్పాటుచేసారని వాటినుంచి తమాధార్ నంబరును పూరించి అమలులో ఉన్నదీ లేనిదీ తెలుసుకోవచ్చని మంత్రి వివరించారు. ప్రస్తుతం క్రియాశీలకంగా ఉన్న ఆధార్‌నంబర్లకు తదుపరిపేజీలో ఒక సందేశం వస్తుందని, దరఖాస్తులో పూరించిన ఆధార్‌నంబరు ఆధారంగా కార్డు అమలులో ఉన్నట్లు చెపుతుంది. ఆధార్ తనిఖీ ప్రాసెస్ పూర్తిచేసిన తర్వాత ఈ టూల్‌లోనే ప్రాథమిక సమాచారం కూడా అందిస్తుందని, వయసు, దరఖాస్తుదారు మొబైల్ నంబరులోని చివరి మూడు అంకెలను కూడా తెలియజేస్తూ సందేశాలు పంపిస్తుందని మంత్రి వివరించారు.

51హెచ్‌పిలో సోనాలికా టాప్!

న్యూఢిల్లీ, ఆగస్టు 14: సోనాలికా ట్రాక్టర్లు 51హెచ్‌పి విబాగంలో భారత్‌లో నంబర్‌వన్ స్థానంలో నిలిచింది. అంతర్జాతీయ మార్కెట్లకు సైతం ఏటికేడాది వృద్ధిని నమోదుచేస్తోంది. ట్రాక్టర్ ఉత్పత్తిదారులసంఘం విడుదలచేసిన నివేదికలతో సోనాలిక ఐటిఎల్ 33శాతం మొత్తం విక్రయాల్లో వాటాగా సాధించింది. మహీంద్ర, జాన్‌డీర్, న్యూహాలెండ్‌లతో పోలిస్తే మరింతగా దూసుకుపోతున్నది. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రమణ్ మిట్టల్



మాట్లాడుతూ భారత్, అంతర్జాతీయ మార్కెట్లలోనూ రైతులకు అత్యంత విశ్వసనీయమైన ట్రాక్టర్‌గా సోనాలిక నిలిచింది. ఆరోగ్యకరమైన రుతుపవనాలు, వ్యవసాయ రుణమాఫీలు వంటివి భారీ యంత్రపరికరాలకు డిమాండ్ పెంచాయని అన్నారు. భారత్‌తోపాటు మొత్తం 80 దేశాల్లో సోనాలిక ట్రాక్టర్లు విక్రయిస్తున్నారు. వీటిలో 25 యూరోపియన్ దేశాలు ఉన్నాయి. 20హెచ్‌పి నుంచి 120 హెచ్‌పి వరకూ ట్రాక్టర్లను భారత్‌లోనే ఉత్పత్తిచేసి ఎగుమతులు చేస్తోంది. పంజాబ్‌లోని హోసియార్‌పూర్‌లో అతిపెద్ద ఉత్పత్తి ప్లాంట్‌ఉందని భారత్, అంతర్జాతీయ మార్కెట్ల డిమాండ్‌ను భర్తీచేస్తుందని రమణ్‌మిట్టల్ వెల్లడించారు.

పన్నులచెల్లింపులోను రిలయన్స్ దిగ్గజమే!

ముంబయి, ఆగస్టు 14: రిలయన్స్ ఇండస్ట్రీస్ దేశంలోనే అత్యధికంగా పన్నులు చెల్లించిన సంస్థగా నిలిచింది. గడచిన పదేళ్లుగా కంపెనీ రూ.2.88 లక్షలకోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాకు సమకూరుస్తున్నది. ముఖేష్ అంబానీ ఆధ్వర్యంలోని రిలయన్స్ గడచిన ఐదేళ్లలో



3.30లక్షల కోట్లను పెట్టుబడులుపెట్టింది. ఒక్క జియో ఇన్ఫోకామ్‌లోనే రూ.2 లక్షలకోట్లు పెట్టుబడులు పెట్టింది. రిలయన్స్ అంతేకాకుండా 1.30లక్షల కోట్లు ఇంధన, మెటీరియల్స్ బిజినెస్‌లలో పెట్టుబడులు పెట్టింది. 5.7 బిలియన్ డాలర్లు అమెరికా షేల్‌గ్యాస్‌లో పెట్టుబడులుపెట్టింది. రిలయన్స్ గ్రూప్ మొత్తంగా 2.5 లక్షలమంది ఉద్యోగులను నియమించుకుంది. అంతేకాకుండా సుమారు 50 లక్షలమందికి ప్రత్యక్షంగాను పరోక్షంగాను జియోద్వారా ఉపాధి కల్పిస్తున్నది. రిలయన్స్ ఎగుమతి ఉత్పత్తులు రూ.16.8లక్షల కోట్లుగా ఉన్నాయి. గడచిన పదేళ్లలో ఈమొత్తం 262 బిలియన్ డాలర్లుగా అంచనా వేస్తున్నారు. రిలయన్స్ ఫౌండేషన్ పరంగా దేశంలో అతిపెద్ద కార్పొరేట్ సామాజిక విభాగంలో వ్యయం చేస్తున్న కంపెనీగా నిలిచింది. గడచిన ఐదేళ్లలో రిలయన్స్ ఫౌండేషన్ 3150 కోట్ల రూపాయలను సిఎస్‌ఆర్ కార్యకలాపాలకు వెచ్చించింది. అంటే నికరలాభాల్లో రెండుశాతం వెచ్చించినట్లు కంపెనీ వర్గాలు చెపుతున్నాయి.

సుజుకి నుంచి జిక్సర్ ఎస్ఎఫ్

హైదరాబాద్,ఆగస్టు 14: జపాన్ ఆటోమొబైల్‌సంస్థ సుజుకి కొత్త జిక్సర్‌ఎస్ఎఫ్‌ను ప్రవేశపెట్టింది. 4స్ట్రోక్ సింగిల్ సిలిండర్ ఎయిర్‌కూల్డ్, వాల్వ్ఎస్ఒహెచ్‌సి, 2వాల్వ్ ఏర్పాటుచేసామని వివరించింది. ఎఫ్ఐ కార్బరేటర్ ఇంధన వ్యవస్థ, ఎలక్ట్రిక్ స్టార్టర్ వ్యవస్థను కూడా జోడించింది. 12వోల్ట్ బ్యాటరీ, 3ఎహెచ్, 12వోల్టులు, 35/35వాట్స్ హెడ్‌లైట్, వెనుక లెడ్ బల్బులు ఏర్పాటుచేసింది. 12లీటర్ల ఇందన ట్యాంకు, పొడవు 2050



మిల్లీమీటర్లు, వెడల్పు 785 మిల్లీమీటర్లు ఉంటుంది.టెలిస్కోపిక్ సస్పెన్షన్‌వెనుకమోనో సస్పెన్షన్, డిస్క్ బ్రేకులతో వస్తోంది. ట్యూబ్‌లెస్ టైర్లు, వెనుకవైపు రేడియల్ ట్యూబ్‌లెస్‌టైర్లు ఏర్పాటుచేసింది. మెటాలిక్‌ట్రిటాన్‌బ్లూరంగతోను, గ్లాస్ స్పార్కిల్ బ్లాక్, మాట్ బ్లాక్ రంగుల్లో లభిస్తుందనిసుజుకి వివరించింది.

ప్రపంచ మార్కెట్ల మద్దతు

లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి, ఆగస్టు 14: ప్రపంచ వ్యాప్తంగా మెరుగుపడ్డ సెంటిమెంట్‌తో దేశీయ స్టాక్ మార్కెట్లు లాభపడ్డాయి. ఐదురోజుల వరుస నష్టాలకు చెక్‌పడింది. అమెరికా ఆసియా మార్కెట్ల సానుకూలతల నేపథ్యంలో లాభాలతో మొదలైన మార్కెట్లు చివరివరకూ పటిష్టంగా ఉన్నాయి. ట్రేడింగ్ ముగిసేసరికి సెన్సెక్స్ 235 పాయింట్లు జంప్‌చేసి 31,449వద్ద నిలిచింది. ఒకదశలో 31,500 పాయింట్ల కీలకస్థాయికి సైతం చేరింది. ఇదేబాటలో ఎన్ఎస్ఇ నిఫ్టీ 83 పాయింట్లు పురోగమించి 9794వద్ద ముగిసింది. ఇంట్రాడేలో పలుమార్లు సాంకేతికంగా కీలకమైన 9800 స్థాయిని అధిగమించింది కూడా యూరప్ మార్కెట్లు సానుకూలంగా మొదలుకావడంతో ఇంట్రాడే తర్వాత నుంచి కొంత కొనుగోళ్లు ఊపందుకుని మార్కెట్లను లాభాలవైపు నడిపించాయి. రియాల్టీ రంగం భారీ ర్యాలీ తీసింది. తొలిత్రైమాసిక ఫలితాలతో డిఎల్ఎఫ్ 16శాతం దైసుకెళ్లడంతో ఎన్ఎస్ఇలో రియాల్టీ అత్యధికంగా 5.8శాతం జంప్‌చేసింది. ఇతర రంగాల్లో మెటల్, ఫార్మా, ఆటో 1.4నుంచి 3.4శాతం మధ్య ఎగిసి పడ్డాయి. అలాగే ఐటి సూచి మాత్రం 0.శాతం బలహీనపడింది. నిఫ్టీ దిగ్గజాల్లో సిప్లా, సన్‌ఫార్మా, టాటాపవర్, టాటాస్టీల్, హిందాల్కో, వేదాంత, హీరోమోటో, అదానిపోర్టులు, ఐషర్, లూపిన్ 2-5శాతం మధ్య పురోగమించాయి.



బిపిఎల్, బోష్, భారతి, హెచ్‌సిఎల్‌టెక్, బిపిసిఎల్, టిసిఎస్, కోటక్‌బ్యాంకు, ఎస్‌బిఐ, విప్రో, ఇన్ఫోసిస్, డాక్టర్ రెడ్డీస్0.5 నుంచి 2శాతం మధ్య బలహీనపడ్డాయి. అంతర్జాతీయ స్థాయిలో బలపడ్డ సెంటిమెంట్ నేపథ్యంలోమార్కెట్లను మించుతూ చిన్నషేర్లకు భారీ డిమాండ్ కనిపించింది. బిఎస్ఇలో మిడ్, స్మాల్ క్యాప్ సూచీలు ఏకంగా 2.5శాతం చొప్పున జంప్ చేసాయి. ట్రేడ్ అయిన మొత్తం షేర్లలో 1859 లాభాలతో ముగిస్తే 707మాత్రమే నష్టపోయాయి. విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు మరోసారి భారీస్థాయిలో అమ్మకాలు నిర్వహించారు. నగదువిభాగంలో 1944కోట్లు విలువైన స్టాక్స్ విక్రయించారు. దేశీయ ఫండ్స్, ఎఫ్‌పిఐలకు ధీటుగా సుమారు రూ.2017 కోట్ల విలువైన స్టాక్స్‌లో పెట్టుబడులు పెట్టారు. సెన్సెక్స్‌లో లాభాలు పొందినవాటిలో సిప్లా 4.98 శాతం, సన్‌ఫార్మా 4.32శాతం, టాటాస్టీల్ 4.22 శాతం, అదానిపోర్టులు3.05శాతం, హీరోమోటోకార్ప్ 3.02శాతం లాభపడ్డాయి. కోటక్‌బ్యాంకు 0.98 శాతం, టిసిఎస్ 0.88శాతం, భారతి ఎయిర్‌టెల్ 0.86శాతం, భారతీయస్టేట్‌బ్యాంకు 0.68శాతం, ఇన్ఫోసిస్ 0.66శాతం నష్టపోయాయి. సన్‌ఫార్మా, బిపిసిఎల్‌సంస్థలు త్రైమాసిక ఫలితాలు నిరాశకల్పించడంతో భారీగా నష్టపోయాయి. బ్యాంక్ నిఫ్టీ, హెచ్‌డిఎఫ్‌సి వంటివి అమ్మకాల ఒత్తిడిలో కొనసాగాయి.

అపోలో రాబడులు రూ.1684 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 14: అపోలోఏకీకృత రాబడులు 15శాతంపెరిగి రూ.1684 కోట్ల రూపాయలుగా నిలిచాయి. అపోలో ఆసుపత్రుల గ్రూప్ తన తొలిత్రైమాసిక ఫలితాలను సోమవారం ప్రకటించింది. నిర్వహణ లాభాలు రూ.174 కోట్లుగా ఉంటే నికరలాభం రూ.35 కోట్లుఆర్జించినట్లు వెల్లడించింది. ఆరోగ్య సేవల రాబడులు 10శాతం పెరిగితే, శాప్ రాబడులు 21శాతం పెరిగినట్లు వివరించింది. ఇక మేచర్ హెల్త్‌కేర్ మార్జిన్లు 20.1శాతంగా పెరిగాయని కంపెనీ వివరించింది. శాప్ నిర్వహణ లాభాలు 46శాతం కంటేమెరుగుపడినట్లు వివరించింది. వడ్డీరేట్ల రాబడులు 15శాతం, మార్జిన్లు 4.2శాతంగా ఉన్నాయని అంచనా. ఇక కొత్తగా తొలిత్రైమాసికంలో 87 స్టోర్లను ప్రారంభించామని, దేశవ్యాప్తంగా మొత్తం 2643 స్టోర్లకు పెంచినట్లుఅపోలో వెల్లడించింది. గత ఏడాది రాబడులు 1465 కోట్లతోపోలిస్తే భారీగా వృద్ధిని సాధించామని వివరించింది.గడచిన మూడు,నాలుగు త్రైమాసికాల్లో పెద్దనోట్ల రద్దు ప్రభావంతో కొంతమేర మాంద్యం ఉన్నప్పటికీ క్రమేపీ పెరిగినట్లు వెల్లడించారు. చెన్నైమెయిన్, హైదరాబాద్,మైసూర్, భువనేశ్వర్‌లలో మరింతగారాబడులు వచ్చినట్లు తెలిపారు. అదనంగా నవీముంబై, వైజాగ్ కొత్త యూనిట్లు ప్రారంభించి వెంటనే మంచి వృద్ధిలోకి వచ్చినట్లు అపోలోయాజమాన్యం వెల్లడించింది. మొత్తంగ్రూప్‌లో 4278 పడకల సంఖ్య ఉందని, 62శాతంగా భర్తీ అయినట్లు వెల్లడించింది. మేచర్ ఆసుపత్రుల్లో బెడ్స్ భర్తీ 63శాతంగా ఉందని, కొత్త ఆసుపత్రుల్లో కూడా 55శాతంగా ఆక్యుపెన్సీ ఉందని అపోలో వివరించింది. ఆరోగ్యరంగంలో మౌలికవనరులు సమకూర్చడం ద్వారా తమగ్రూప్ ఏకీకృత సేవల్లో దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందిందని, అందుకు త్రైమాసిక పలితాలే కీలకమని ఛైర్మన్ డా.ప్రతాప్ సిరెడ్డి వెల్లడించారు. గడచిన మూడేళ్లలోనే 2400 కొత్త పడకలు ఏర్పాటుచేసామని, దేశంలోనే అత్యధికంగా ప్రత్యేక వసతులు ఆంకాలజీ, న్యూరోసైన్సెస్, ఆర్థోపెడిక్స్, అవయవాలమార్పిడిలో మంచి వృద్ధిని నైపుణ్యాలను చూపిస్తున్నట్లు వివరించారు.



వచ్చే రెండేళ్లకు ఇదే ప్రగతి కొనసాగిస్తామని ఆయన ధీమా వ్యక్తంచేశారు. తొలిత్రైమాసికంలో సహజంగానే తరుగుదల, వడ్డీ ఖర్చులు, కొత్త బెడ్‌ల ఏర్పాటు వల్ల కొంతమేర నికరలాభాలు తగ్గాయని రానున్నరోజుల్లో భర్తీ అవుతుందని అన్నారు. ప్రతి వాటాకు రాబడులు 2.53రూపాయలుగా ఉన్నాయి. ఫార్మసీరంగంలో కొత్తగా 88 స్టోర్లు ఏర్పాటుచేసామని, మొత్తం దేశంలోనే ఫార్మసీ నెట్‌వర్క్ 2643గా నిలిచాయన్నారు. రాబడులు 20.8 శాతం పెరిగి 764.2కోట్లకు చేరాయి. నిర్వహణలాభాలు 21.9 కోట్లుగా ఉందన్నారు. ప్రతి స్టోర్‌కు రాబడి 8శాతంగా ఉంది. కంపెనీ గ్రూప్లఓని అపోలో మునిచ్ హెల్త్‌ఇన్సూరెన్స్ పనితీరు కూడా మెరుగుపడింది. కొత్తగా ఈ త్రైమాసికంలో నిర్వహణ ఆస్తులు 969.3 కోట్లుగా ఉందని కంపెనీ వివరించింది.

ఇ-కామర్స్‌సంస్థలకు అటవీశాఖ నోటీసులు!

ముంబయి,ఆగస్టు 14: ఇ-కామర్స్ దిగ్గజాలు స్నాప్ డీల్, ఇండియామార్ట్‌లకు మధ్యప్రదేశ్ టైగర్‌స్ట్రైక్ ఫోర్స్ నోటీసులు జారీచేసి సంజాయిషీలు కోరింది. ఈ సంస్థల్లో నిబంధనలకు విరుద్ధంగా వన్యమృగాల ఉత్పత్తులను తమతమపోర్టళ్లలో విక్రయిస్తున్నందున చట్టవిరుద్ధమని సంస్థ ప్రకటించింది. ఇ-కామర్స్ కంపెనీలకు గత వారంలోనే నోటీసులు జారీచేసింది. ఇండోర్‌లోని ఒక సంస్థనుంచి ఇప్పటికే వన్యమృగాలకు చెందిన భాగాల ఉత్పత్తులను స్వాధీనంచేసుకుంది. ఎంపి టైగర్‌స్రైక్‌ఫోర్స్ స్నాప్ డీల్, ఇండియామార్ట్, విష్ అండ్ బై, క్రాఫ్ట్ కంపేరిజన్ సంస్థలు మొత్తంగా వన్యమృగాల చర్మాలు, ఇతర కీలకమైన విలువైన ఉత్పత్తులను విక్రయిస్తున్నట్లు ధృవీకరించింది. వెంటనే ఈ ఉత్పత్తులను తమవెబ్‌సైట్లనుంచి తొలగించాలని ఈవిక్రయాలపై ఎందుకు చర్యలు తీసుకోరాదో వెంటనే తెలియజేయాలని కోరింది. హత్తాజోడి, సియార్ సింఘి



వంటి ఉత్పత్తులు వన్యమృగాలనుంచే తయారవుతాయని, వాటి ఎముకలు, చర్మాలు ఇతరత్రా వీటి తయారీకి వినియోగిస్తారని అటవీశాఖ వెల్లడించింది. ఇండోర్‌లోని శుభ్ భక్తి సంస్థ నుంచి కొన్ని అటవీ జంతువుల విడిభాగాలను స్వాధీనం చేసుకున్నట్లు వన్యమృగ సంరక్షణ విభాగం ప్రకటించింది. కంపెనీ యజమానులను అరెస్టుచేసి వన్యమృగ సంరక్షణ చట్టంపరిధిలో కేసులు నమోదుచేశారు. విచారణలో నిందితులు తాము ఈ ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు అంగీకరించారని వెల్లడించారు వెబ్‌సైట్ల ద్వారా మాత్రమే విక్రయిస్తున్నట్లు తెలిపారు. అందువల్లనే ఈసైట్లకు నోటీసులు జారీచేసామని అటవీ అధికారులు వెల్లడించారు. ముందు వన్యమృగ ఉత్పత్తులుకావని, కొన్ని ఆయుర్వేద వనమూలికలని బుకాయించారు. ఫోరెన్సిక్ పరిశీలనలో ఇవన్నీ కూడా వన్యమృగాల ఎముకలు విడిభాగాలుగా అటవీశాఖఅధికారులు ధృవీకరించారు.

పాత బంగారు ఆభరణాలు,వాహనాలకు

జిఎస్‌టి మినహాయింపు

హైదరాబాద్,ఆగస్టు 14 ప్రభాతవార్త: జిఎస్‌టితో వివిధ వ్యాపార వర్గాలు గగ్గోలు పడుతుంటే పాత బంగారు ఆభరణాలు,వాహనాల విక్రయదారులకు కొంత వెసలుబాటు కలిగింది.వ్యాపారస్థులు కాకుండా సామాన్య ప్రజలు తమ ఆభరణాలను, వాహనాలను విక్రయిస్తే దానికి సంబంధించి ఎటువంటి జిఎస్‌టి ఉండదని రెవెన్యూశాఖ స్పష్టం చేసింది. బంగారు ఆభరణాల వ్యాపారి నుంచి పాత బంగారాన్ని కొనుగోలు చేస్తే మాత్రం దానికి సంబంధించి 3శాతం జిఎస్‌టి అమలవుతుందని జిఎస్‌టి చట్టంలోని నిబంధనలు పేర్కొంటున్నాయి. జిఎస్‌టి చట్టంలోని బంగారు విక్రయాలకు సంబంధించి ఉన్న సెక్షన్ 9 (4)లో ఉన్న దాన్ని మరోదానితో కలుపుకుని చూడాలని రెవిన్యూశాఖ నోటిఫికేషన్‌లో ఇటీవల పేర్కొంది. దాని ప్రకారం వ్యక్తులుగా జరిపే బంగారం కొనుగోలు, అమ్మకాలు సరఫరా కిందకు రావని అందుకే వాటికి జిఎస్‌టి వర్తించదని తెలిపారు. ఇక్కడ రివరన్స్ చార్జి మెకానిజం వర్తించదని రెవిన్యూ శాఖ వెల్లడించింది.అంతేకాకుండా పాత కార్లు,ద్విచక్ర వాహనాలను దాని సొంత దారులు మరోకరికి అమ్మితే వారికి సైతం జిఎఎస్‌టి ఉండదని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. నమోదు కాని సరఫరాదారు నుంచి నమోదిత వ్యక్తికి అనగా బంగారు వ్యాపారస్తునికి జరిగే వస్తు సరఫరాపై పన్ను అమలవతుంది.ఈ సందర్భంలో బంగారు వ్యాపారికి పన్ను కట్టాల్సి ఉంటంది.ఇది రివర్స్ చార్జి మోకానిజం ప్రకారం జరగాలి.అంటే మొత్తం వ్యక్తి వ్యాపారికి అమ్మితే పన్ను ఉండదు. అదే సమయంలో నమోదు కాని వ్యాపారి అయినా సరే నమోదిత వ్యాపారికి బంగారం అమ్మినట్లయితే జిఎస్‌టి ప్రకారం పన్ను చెల్లించక తప్పదని గుర్తుంచుకోవాలి. ఇది బంగారం విషయంలోనైనా, వాహనం విషయంలో నైన వర్తిస్తుంది. ఇక ఉద్యోగులకు ఆయా సంస్థల యాజమాన్యం అందించే బహుమతులకు సంబంధించి విధించే జిఎస్‌టిపై ప్రభుత్వం స్పష్టత నిచ్చింది.బహుమతి విలువ 50 వేల లోపు ఉంటే,ఏడాదికి ఒకసారి ఇస్తే దానిపై ఎటువంటి జిఎస్‌టి ఉండదు.అంటే యాజమాన్యాలు ఇన్సెంటివ్‌లు, ఇతర ప్రొత్సాహకాలు, బహుమతులను ఎటువంటి పన్ను లేకుండా తమ ఉద్యోగులకు బహుమతి రూపంలో ఇవ్వవచ్చు. అయితే దీనికి సంబంధించి కొన్ని మార్గదర్శకాలు కూడా ఉన్నాయి.అంతేకాకుండా క్లబ్, పిట్‌నెస్ కేంద్రాలు,జిమ్‌ల్లో సభ్యత్వం కోసం కంపెనీలు ఇచ్చే ప్రొత్సహకానికి కూడా ఎటువంటి జిఎస్‌టి ఉండకుండా చేశారు.అయితే ఉద్యోగి, యాజమాన్యం మొదట్లో చేసుకున్న ఒప్పందంలో భాగంగా ఇది ఉండాలి,ఉద్యోగి ఈ విధమైన సేవలు అందకున్నప్పుడు కంపెనీలు దానికి తగ్గట్లు జిఎస్‌టి చెల్లించాలి.బహుమతులు ఎటువంటి షరతు లేకుండా ఇచ్చి ఉండాలి.బహుమతి అనేది స్వచ్ఛందంగా ఇచ్చిందై ఉండాలి.అప్పుడప్పుడు ఇవ్వవచ్చు.తరచూ ఇవ్వకూడదు.ఉద్యోగి బహుమతిని తన హక్కులా డిమాండ్ చేయరాదనే నిబంధన ఉంది.

20 వరకు జిఎస్‌టి రిటర్న్‌లు

వ్యాపారులకు ఈనెల 20 వరకు జిఎస్‌టిలో మొదటి సారి రిటర్నులు ఫైల్ చేసేందుకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది.జిఎస్‌టి అమలులోకి వచ్చిన తరువాత మొదటిసారి ఈనెల 5 నుంచి 20వరకులోపు పన్ను రిటర్నులను సమర్పించేందుకు అవకాశం ఇచ్చినట్లు జిఎస్‌టి నెట్‌వర్క్ సిఇఓ వెల్లడించారు.వ్యాపారస్తుందరికి సులువుగా ఉండేందుకు మొదటి రెండునెలల్లో స్వయం మదింపు ఆధారంగా పన్ను రిటర్నులను చేసేందుకు వీలుకల్పించారు.జిఎస్‌టిఎస్ పోర్టల్‌లో జిఎస్‌టిఆర్ 3బి పారం నింపాల్సి ఉంటుంది.జులై నెలలో చేసిన వ్యాపారానికి సంబంధించి వచ్చిన ఆదాయ వివరాలను పన్ను రిటర్నుల్లో వెల్లడించాలి. వారంతా ఆగస్టు 20 లోపు రిటర్న్ వివరాలు తెలియజేయాలి.

ఆఫ్ లైన్‌లోను జిఎస్‌టి చెల్లింపులు

జిఎస్‌టికి విపరీతంగా ప్రచారం కల్పించినందున జిఎస్‌టిఅంటే మొత్తం ఆన్‌లైన్ అనే అపోహ వచ్చింది. జిఎస్‌టి పన్ను చెల్లింపును ఆఫ్ లైన్‌లో సైతం చేయవచ్చుననే విషయం కొంతమందికే తెలుసు.దీన్నే ఆసరాగా చేసుకుని ఎస్‌బిఐ పెద్ద ఎత్తున ముందుకెళ్తుంది.పన్ను చెల్లింపుదార్లు ఎస్‌బిఐ వద్ద ఇంటర్నెట్ బ్యాంకింగ్ లేదా డెబిట్, క్రెడిట్ కార్డు ద్వారా ఆన్‌లైన్ జిఎస్‌టి చెల్లింపులు చేయవచ్చని మొదటి నుంచే ప్రకటనలిస్తుంది. దీనికి అదనంగా నగదు ద్వారా చెల్లింపులు చేసేందుకు అవకాశం కల్పిస్తుంది.

అసోం, బీహార్‌లలో వరద బీభత్సం



అసోం వరదలలో చిక్కుకున్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్న సైన్యం

న్యూఢిల్లీ, ఆగస్టు 14: వరదలు అసోం, బీహార్ రాష్ట్రాల్లో బీభత్సాన్ని సృష్టిస్తున్నాయి. జనజీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. అసోంలోని 33 జిల్లాల్లో 21జిల్లాలపై వరద ప్రభావం ఉంది. ఒక్క రోజే వరదలకు 10మంది ప్రాణాలు కోల్పోయారు. బ్రహ్మపుత్ర నది చాలా చోట్ల ప్రమాదస్థాయిని మించి ప్రవహిస్తోంది. గ్రామాలు, పట్టణాలు జల దిగ్బంధంలో మునిగిపోయాయి. దీంతో సైన్యం సహాయక చర్యలకు ఉపక్రమించింది. వరద ప్రభావిత ప్రాంతాల వారిని సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. ప్రధానమంత్రి మోడి అసోం ముఖ్యమంత్రి శర్వానందతో ఫోన్‌లో మాట్లాడి తాజా పరిస్థితిని తెలుసుకున్నారు. కేంద్రం నుంచి అవసరమైన సహాయాన్ని అందిస్తామని తెలిపారు. వరదల కారణంగా దూర ప్రాంత రైళ్లన్నింటిని రద్దు చేశారు. బీహార్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. నదులన్నీ పొంగి ప్రవహిస్తున్నాయి. బీహార్‌లో 12జిల్లాలు వరదల తాకిడికి గురయ్యాయి. గ్రామాలను, నగరాలు నీట మునిగాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైల్వే ట్రాక్‌లు, రోడ్లు నీట మునిగిపోవడంతో రాకపోకలకు తీవ్ర అంరాయం కలుగుతోంది. వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టేందుకు 10 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రాష్ట్రానికి చేరుకున్నాయి.

యుపి ప్రభుత్వానికి ఎన్‌హెచ్‌ఆర్‌సి నోటీసులు

గోరఖ్‌పూర్ ఘటనపై నాలుగు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఆదేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 14, ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గోరఖ్‌పూర్ చిన్నారుల మృత్తి ఘటనపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్‌ఆర్‌సి) స్పందించింది. ఈ ఘటనకు సంబంధించి ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ఈ మేరకు యూపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రాజీవ్ కుమార్‌కు నోటీసులు పంపించింది. మృతుల కుటుంబాలకు ఎలాంటి పునరావాస చర్యలు చేపట్టారు ? ఘటనకు బాధ్యులపై ఎలాంటి చర్యలు తీసుకున్నారు? అన్న దానిపై సమగ్ర నివేదికను నాలుగు వారాల్లోగా సమర్పించాలని ఆదేశించింది. బకాయిలు చెల్లింపులో జాప్యం కారణంగా ఆక్సిజన్ సరఫరా సంస్థ ఆక్సిజన్ సరఫరాను నిలిపివేయడంతో గోరఖ్‌పూర్ బీఆర్డీ ప్రభుత్వ ఆసుపత్రిలో అనేక మంది చికిత్స పొందుతూ చిన్నారులు మృతి చెందిన విషయం తెలిసిందే. దీనిపై మీడియాలో వచ్చిన వరుస కథనాలపై స్పందించిన కమిషన్ ఈ కేసును సుమోటోగా స్వీకరించి రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

కాగా ఆసుపత్రిలో ఆక్సిజన్ కొరత కారణంగా గత మూడు రోజుల్లో 70 మంది పిల్లలు మృత్యువాత పడ్డారు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆక్సిజన్ కొరత కారణంగా 124 మంది చనిపోయారు. 2016లో 621 మంది, 2015లో 491 మంది చిన్నారులు ఆక్సిజన్ కొరత కారణంగా మృతి చెందినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఆక్సిజన్ సరఫరా దారులకు రూ.70 లక్షలు బకాయి చెల్లించక పోవడంతో ఆక్సిజన్ కొరత ఏర్పడింది. నిధులు విడుదల చేయక పోవడం వల్ల ఆక్సిజన్ సిలిండర్ల కొరత ఎదుర్కొంటున్నట్లు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి మూడు లేఖలు పంపించినా స్పందన లేదని ఆసుపత్రి సూపరింటెండెంట్ మీడియా ముందు వెల్లడించడం గమనార్హం. మెదడువాపు వ్యాధి ఉత్తరప్రదేశ్ రాష్ట్రాన్ని 1970 వ దశకం నుంచి పట్టి పీడిస్తోంది. ఆనాటి నుండి నేటి వరకు ఒక్క గోరఖ్‌పూర్ ఆసుపత్రిలోనే ఒక్క పడకకు సరాసరి 200 మంది పిల్లలు మరణించారని బ్రూకింగ్ ఇండియా అంచనా వేసింది. ఈ ఆసుపత్రిలో 900 పడకలు ఉన్నాయి. రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు అందించడంలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మొదటి నుండి బాగా వెనుకబడి ఉంది. ఆసుపత్రులకు నిధులను సక్రమంగా విడుదల చేయరు. విడుదల చేసిన నిధులను కూడా సక్రమంగా ఖర్చు చేసిన దాఖలాలు లేవు. సిబ్బంది కొరత, సాంకేతిక పరికరాల కొరత ఎప్పుడు వేదిస్తూనే ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన ఆరోగ్య కేంద్రాల్లో 46 శాతం మాత్రమే ఆరోగ్య కేంద్రాలు ఉన్నాయి. అంటే ఇంకా 54 ప్రాథిమిక ఆరోగ్య కేంద్రాలు కొరత ఉంది. ఒక్క గోరఖ్‌పూర్ జిల్లాలోనే 3,319 గ్రామాలకు గాను 1,114 గ్రామాలకు మాత్రమే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లో ప్రతి వెయ్యిమంది పిల్లల్లో 64 మంది పిల్లలు మరణిస్తున్నారని, ప్రతి వెయ్యి మంది ఐదేళ్ళలోపు పిల్లల్లో 78 మంది మరణిస్తున్నారని జాతీయ కుటుంబ ఆరోగ్య సంస్థ జరిపిన ఓ అధ్యయనంలో తేలింది. ప్రసవం సందర్భంగా ప్రతి లక్ష మంది తల్లుల్లో 258 మంది మరణిస్తున్నారని ఆ సంస్థ వెల్లడించింది.


కేంద్ర వైద్య మండలి మార్గదర్శకాల ప్రకారం గోరఖ్‌పూర్ ప్రభుత్వాసుపత్రిలో 27 శాతం సాంకేతిక పరికరాల కొరత ఉంది, గర్భస్థ పిండాలకు సంబంధించి వివిధ దశల్లో పరీక్షలు నిర్వహించేందుకు ఉపయోగించే ఎన్‌డి-లేజర్, ఎన్ఎస్‌టి మెషిన్లు , అల్ట్రాసౌండ్ మెషిన్లు గత ఐదు సంవత్సరాలుగా పనిచేయడం లేదు. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వాసుపత్రుల్లో డాక్టర్లు, సిబ్బంది కొరత తీవ్రంగా ఉంది. ఇటు ప్రభుత్వం, అటు ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం కారణంగా పసిపిల్లల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి.

యోగి రాజీనామా చేయనక్కర్లేదు

గోరఖ్‌పూర్ ఘటనపై స్పందించిన బిజెపి అధినేత అమిత్‌షా

ఆ మృత్యుఘోష సామాజిక హత్యలే: శివసేన విమర్శలు

గోరఖ్‌పూర్, ఆగస్టు 14 : ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ ఆసుపత్రిలో 70 మంది చిన్నారులు మరణించిన ఘటన దేశంలో తొలిదికాదని బిజెపి జాతీయ అధ్యక్షుడు అమిత్ షా వ్యాఖ్యానించారు. సోమవారం ఆయన గోరఖ్‌పూర్‌లోని బిఆర్‌డి మెడికల్ కళాశాల ఆసుపత్రిలో విషాదంపై మీడియాలో మాట్లాడుతూ దేశంలో ఇలాంటి విషాదకర పరిణామాలు గతంలో చాలా జరిగాయని, ఆయా సందర్భాలలో కాంగ్రెస్ పార్టీనేతలు ఎందరు రాజీనామా చేసారని ప్రశ్నించారు. చిన్నారుల మరణాలకు యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ బాధ్యత వహించి రాజీనామా చేయాలంటూ కాంగ్రెస్ డిమాండ్ తిరస్కరించారాయన. కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తిగా నిర్వీర్యమైపోయిన సందరాభాలు ఈ దేశ చరిత్రలో చాలా ఉన్నాయని వీటిపై నేతలు ఎందుకు స్పందించాలేదని నిలదీసారు. మోడీ, యోగీలపై ఉన్న ధ్వేషమే కాంగ్రెస్ నేతలతో బీరాలు పలికిస్తోందని, ప్రజలు వీటన్నింటినీ గమనిస్తున్నారని అన్నారు.



సిఎం రాజీనామా చేయాల్సిందే..

ఉత్తర ప్రదేశ్‌లో వరుసగా పిల్లలు చనిపోతున్న ఘటనలపై భారతీయ జనతాపార్టీ మిత్రపక్షమైన శివసేన ఘాటుగా స్పందించింది. యుపిలో జరిగిన చిన్నారుల మృత్యుఘోష సమాజం చేసిన హత్యలేనంటూ తన సామ్నా పత్రిక సంపాదకీయంలో పేర్కొంది. ఇందుకు ప్రధాన బాధ్యత ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రులే వహించాలని, ఇప్పటికే వారిద్దరూ రాజీనామా చేసి ఉంటే బాగుండేదని వ్యాఖ్యలు చేసింది. చిన్నారులు ఆక్సిజన్ అందక మరణిస్తున్నా, ఆరోగ్యమంత్రి సిద్ధార్థ ఇతర కారణాలను సాకుగా చూపడంపై మండిపడుతూ ఓ వేళ విపక్షమే ఆ రాష్ట్రంలో అధికారంలో ఉండి ఉంటే కేంద్ర ప్రభుత్వం నానాయాగీ చేసేదంటూ ఎద్దేవా చేసింది.

నేతల నిర్వాకానికి మేం బలి

ప్రభుత్వ ఆసుపత్రులకు కేటాయించాల్సిన నిధులు సక్రమంగా అందించక పోవటంవల్లే గోరఖ్‌పూర్‌లో చిన్నారులు మృత్యువాత పడినట్లు ఎయిమ్స్ వైద్యుడు డాక్టర్ హర్జిత్‌సింగ్‌భట్ వ్యాఖ్యానించారు. గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యాన్ని నిర్లక్ష్యం చేసి నిధులను విడుదల చేయకపోవటంతో ఆసుపత్రిలలో కనీసం ఆక్సిజన్ కొనేందుకు కూడా డబ్బులు లేని పరిస్థితి నెలకొందని అన్నారు. నేతలు ఆసుపత్రులను సందర్శించి హామీలు గుప్పించి వెళ్తున్నారు మినహా తగినచర్యలు తీసుకోకపోవటంవల్లే దుర్ఘటనలు సంభవిస్తున్నాయని, తాజాగా బిఆర్‌డి ఆస్పత్రిలో ఘటనకు అక్కడి ప్రిన్సిపాల్‌ను బాధ్యులుగా చేసి పదవి నుంచి తప్పించడంపై మండిపడ్డారాయన. నిధులు, మౌలిక వసతులు, వైద్య పరికరాల లోటుకు కారకులు ఎవరో వారిని సస్పెండ్ చేయాలి మినహా అధికారులను, క్రిందిస్థాయి ఉద్యోగులను బలిపశువుల్ని చేయటం సరికాదని అన్నారు హర్జిత్.

మియాపూర్ చెత్త డంపింగ్ యార్డులో పేలుడు

పేలుడు పదార్థాన్ని నమలడంతో ఛిద్రమైన గేదె తల

భారీ శబ్దంతో భయాందోళనలకు గురైన స్థానికులు

హైదరాబాద్ (సైబరాబాద్ ప్రతినిధి), ఆగస్టు 14 ప్రభాతవార్త: మియాపూర్ మెట్రోస్టేషన్ డిపో సమీపంలోని చెత్త డంపింగ్ యార్డులో భారీ పేలుడు ఘటన సోమవారం తీవ్ర కలకలానికి దారితీసింది. డంపింగ్‌యార్డులో పారబోసిన ఆహార పదార్థాలను తింటున్న ఓ గేదె క్యారీబాగును కొరకడంతో అందులోని పదార్థం పెద్ద శబ్దంతో పేలిపోయింది. పేలుడు ధాటికి గేదె తల ఛిద్రమై చుట్టుపక్కల ప్రాంతాల్లో చిన్నచిన్న మాంసపు ముద్దలుగా పడిపోయింది. పేలుడు శబ్దానికి చుట్టుపక్కన గుడిసెల్లో నివాసముంటే కూలీలు సైతం తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సోమవారం మధ్యాహ్నం చోటుచేసుకున్న ఈఘటన వివరాలు ప్రత్యక్షసాక్షులు, పోలీసులు తెలపిన ప్రకారం ఇలావున్నాయి.

మియాపూర్ న్యూకాలనీ ఓంకార్‌నగర్ సమీపంలోని ప్రభుత్వ భూమిలో గతకొంత కాలంగా చెత్తను డంపింగ్ చేస్తున్నారు. అయితే స్థానికంగా నివాసముండే శ్రీనివాస్ అనే వ్యక్తి సోమవారం ఉదయం 11:30 గంటల ప్రాంతంలో తన గేదెలను డంపింగ్ యార్డు సమీపానికి తోలుకుపోయాడు. అందులో ఒక గేదె పాడైపోయిన ఆహార పదార్థాలను తింటున్న క్రమంలోనే అక్కడేవున్న గుర్తు తెలియని పేలుడు పదార్థం గేదె నోట్లోకి వెళ్లింది. దాన్ని గేదె నమలడంతో ఒక్కసారిగా పెద్దశబ్దంతో అది గేదె నోట్లోనే పేలి తల పూర్తిగా ఛిద్రమై దూరంగా మాంసపు ముద్దలుగా పడిపోయింది. ఉన్నట్టుండి పేలుడు సంభవించడంతో శ్రీనివాస్ అక్కడకు చేరుకోగా గేదె తలలేకుండా మొండెం మాత్రం రక్తపు మడుగులో కొట్టు కుంటుండడాన్ని గమనించాడు. ఈలోగా సమీపాన గుడిసెల్లో నివాసముంటున్న వారు సతైం అక్కడకు చేరుకొని పోలీసులకు సమాచారమందించారు. విషయం తెలుసుకున్న మియాపూర్ ఇన్‌స్పెక్టర్ హరిశ్చంద్రారెడ్డితో పాటు ఎసిపి రవికుమార్ వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్నారు. సైబరాబాద్ బాంబ్ డిస్పోజల్ టీమ్, డాగ్‌స్క్వాడ్, క్లూస్‌టీమ్‌ను రప్పించి ఆధారాలను సేకరించారు. సంఘటన స్థలంలో లభించిన పేలుడు పదార్థాలను సేకరించి ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించారు. అయితే గతం లోనూ చెత్త డంపింగ్ యార్డుల్లో ఇలాంటి సంఘ టనలు జరిగాయని, ముఖ్యంగా స్టోన్ బ్లాస్టిం గ్‌లో ఉపయోగించగా మిగిలిపోయిన జిలెటిన్ స్టిక్స్ గాని, ఇతర కెమికల్ మెటీరియల్స్‌ను గాని అజాగ్రత్తగా పారవేసిన సమయంలో ఇలాంటి ఘటనలు చోటుచేసుకుం టాయని తెలిపారు. ఫోరెన్సిక్ నివేదిక ఆధారంగా పూర్తి వివరాలు తెలియవస్తాయని ఎసిపి తెలిపారు. ఘటనా స్థలాన్ని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూ డిగాంధి, స్థానిక కార్పొరేటర్ మేకా రమేష్ సందర్శించి పోలీసుల ద్వారా వివరాలు తెలుసుకున్నారు. పదిరోజుల్లోగా ఇక్కడ డంప్‌చేసిన చెత్తను మరోచోటుకు తరలించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.



పేలుడు జరిగిన ప్రాంతంలో గేదె మొండెం

జయ పంథాని తప్పితే అంతే

పళని ప్రభుత్వానికి దినకరన్ హెచ్చరిక

మంత్రులని అదుపులో ఉంచాలని సూచన

తననీ నియంత్రించాలని చూస్తున్నారని మండిపాటు

మధురై, ఆగస్టు 14 : తమిళనాడులోని పళనిసామి ప్రభుత్వం దివంగత ముఖ్యమంత్రి జయలలిత చూపిన పంథాని అనుసరించినంత కాలం ఎలాంటి ముప్పు వాటిల్లబోదని అన్నారు దినకరన్. సోమవారం మధురై వచ్చిన ఆయన ఎంజిత్ జనరల్ సెంటెనరీ సమావేశంలో పాల్గొని పలని స్వామి ప్రభుత్వంపై తనదైన శైలిలో విరుచుకుపడ్డారు. జయలలిత బ్రతికి ఉన్నంతకాలం నెమ్మదిగా ఉన్న మంత్రులు ఇప్పుడు హద్దులు మీరి ప్రవర్థిస్తున్నారని, శాసనసభ్యులతో పాటు తనని కూడా నియంత్రించేందుకు సిద్ధమైపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. మంత్రులు చేస్తున్న తీవ్రవ్యాఖ్యలకు ముఖ్యమంత్రే బాధ్యత వహించాలి, వారి ప్రవర్తనని సరిదిద్దేలా చూసుకోవాలని లేకుంటే తమదైన తరహాలో చర్యలకు ఉపక్రమించాల్సి వస్తుందని దినకరన్ హెచ్చరించారు. పార్టీలోని విభేదాలను ఆసరాగా తీసుకుని తమిళనాడులో భారతీయ జనతాపార్టీ పటిష్టపడాలని చూస్తోందని, అన్నాడిఎంకె కార్యకర్తలు ఇందుకు వ్యతిరేకంగా పనిచేయాలని పిలుపునిచ్చారాయన. పార్టీ ప్రధాన కార్యదర్శి శశికళ అత్యవసరంగా తన సన్నిహితుడిగా ఉన్న పళనిసామిని రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేస్తే ఆయన తనని, శశికళను పార్టీలో అక్రమనియామ కాలంటూ తొలగించాలని చూడటం పట్ల ఆగ్రహం వ్యక్తం చేసారు. పళనిసామి సైతం తన పద్ధతి మార్చుకోవాలని, లేకుంటే పార్టీ నుంచి ఏ తరహా నిర్ణయం వెలువడుతుందో తను చెప్పలేనంటూ ఆవేశపడ్డారు దినకరన్. ఈ సమావేశంలో పార్టీ శాసనసభ్యుడు పి వెట్రివెల్, మాజీ శాసనసభ్యులు ఆర్ సోమి, మహేంద్రన్, ఎంవి కరుప్పయా, వల్మారతి, మాజీ పార్లమెంట్ సభ్యుడు జె.కె రిథీష్ తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరికి ఇళ్లు ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

ఉద్యోగుల ఇళ్ల విషయంలో ఇపిఎఫ్ సమన్వయకర్త

సంస్థ కేంద్ర కమిషనర్ జాయ్ వెల్లడి

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: ప్రభుత్వంతో సంబంధం లేకుండా ప్రతి కంపెనీ యాజమాన్యం తమ కంపెనీలో పనిచేసే ఉద్యోగులకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని ఇపిఎఫ్ కేంద్ర కమిషనర్ విపి.జాయ్ తెలిపారు. ఇందుకు ఈపీఎఫ్ కలిగిన ఉద్యోగులకు సంబంధించిన బాధ్యతను పీఎఫ్ సమన్వయకర్తగా పనిచేస్తుందని తెలిపారు. ఇండ్ల నిర్మాణం కోసం సంస్థలు తమ ఉద్యోగులకు తగిన చర్యలు తీసుకుంటే పీఎఫ్‌లో వారికి సంబంధించిన మొత్తాన్ని అందజేస్తుందని తెలిపారు. ఈ పథ కానికి దేశవ్యాప్తంగా విపరీతమైన స్పందన ఉందన్నారు. ఇటీవలనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా ఈ తరహా నిర్మాణాలకు చర్యలు తీసుకుందని ఆయన వివరించారు. ఎంప్లాయాస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైషన్ ఏర్పాటు సోమవారం ప్యాప్సీ భవన్‌లో ఒక సదస్సును ఏర్పాటు చేసింది. ఈ సదస్సుకు పీఎఫ్ కేంద్ర కమిషనర్ విపి.జాయ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రతి ఒక్కరు ఇళ్లు కలిగి ఉండాలనే దే ప్రభుత్వ లక్ష్యమని ఈపీఎఫ్ కేంద్ర కమిషనర్ విపి.జాయ్ అన్నారు. ఈ లక్ష్యానికి అనుగుణంగా ప్రభుత్వంలోని ప్రతి శాఖ తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ శాఖలతో సంబంధం లేకుండా ప్రైవేటు సంస్థలుకూడా తమదగ్గర పనిచేసే వారికి ఇంటి వసతిని కల్పించాలన్నారు. దీనివల్ల తమ సంస్థలో పనిచేస్తున్న వర్కర్లకు భారం తగ్గుతుందని దీని సర్వసాధారణ సంస్థ ఉత్పత్తిని పెంచేందుకు దోహదపడుతు ందన్నారు. అంతేకాదు దీనివల్ల దేశం సైతం పురోగాభి వృద్ధి చెందుతుందని అశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ రకమైన ప్రయత్నానికి మొదటి అడుగును ఇపిఎఫ్ ప్రారంభిస్తుందన్నారు. సొంత ఇళ్లు అనేది ప్రతి ఒక్కరికి సామాజి క భద్రతనే విషయాన్ని గుర్తించాలన్నారు. సామాజిక భద్రతకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం, చేయూత నివ్వాలన్నారు. వయస్సు మీదపడిన తర్వాత భద్రత కోసం ఆలోచించకుండా సర్వీసులో ఉండగానే భద్రత కల్పిం చేందుకు ఈపీఎఫ్ చర్యలు తీసుకుంటుందన్నారు. పిఎఫ్ సామాజిక భద్రతకు ఉపయోగపడేలా సంస్థ చర్యలు తీసుకునేలా కేంద్రం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇళ్ల నిర్మాణం విషయంలో పీఎఫ్ ప్రత్యేకంగా ఎలాంటి చార్జీలు వేయడం లేదన్నారు. ఉద్యోగులకు మరిన్ని మంచి సౌకర్యాల కల్పన కోసం చర్యలు తీసుకునే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగుల నుంచి కూడా అనూహ్యమైన స్పందన వస్తుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకునేందుకు పీఎఫ్ చొరవ చూపుతుందన్నారు. ఉద్యోగులకు కల్పించే ఈ పథకానికి వివిధ సంస్థలు సహకరించేందుకు ముందుకు వస్తున్నట్లు చెప్పారు. ఏపీలో ఒక సిమెంట్ ఫ్యాక్టరీ 20 నుంచి 23 శాతం సిమెంట్ ధరలను తగ్గించి అందించేందుకు ముందుకు వచ్చిందన్నారు. మరో రాష్ట్రంలో భూమిని ఉచితంగా ఇచ్చేందుకు సంస్థలు ముందుకు వచ్చాయని ఆయన వివరించారు. ఇందులో భాగంగానే ఎలక్ట్రానిక్ సిగ్నేచర్, ఆధార్ అనుసంధానం తప్పనిసరి చేస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో పిఎఫ్ తెలంగాణ రీజియన్ ఇంఛార్జీ విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

10 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువలకు ఏడు కంపెనీలు

మోర్గాన్ స్టాన్లీ బ్యాంకు విశ్లేషణ

ముంబయి,ఆగస్టు 14: ఈ ఏడు కంపెనీల స్టాక్స్ వచ్చేమూడేళ్లలో పది బిలియన్ డాలర్లమార్కెట్ విలువల జాబితాలోనికి చేరుతున్నాయి. అంతర్జాతీయ స్టాక్ రేటింగ్ సంస్థ మోర్గాన్ స్టేన్లీ అంచనాలను చూస్తే భారత్ ఈక్విటీ మార్కెట్లలో కొన్ని కంపెనీలకు విదేశీ నిధులు ఇబ్బడిముబ్బడిగా రావచ్చని అంచనావేసింది. దీనివల్ల దేశీయంగా పలు సంస్థలు భారీ ఎత్తున ముందుకు దూసుకు వచ్చే అవకాశంఉందని, మోర్గాన్‌స్టాన్లీ అంచనా వేసింది. కుమ్మిన్స్ ఇండియా, జెఎస్ డబ్ల్యుస్టీల్, లూపిన్, ఎంఅండ్ఎం ఫైనాన్షియల్, పెట్రోనెట్ ఎల్ఎన్‌జి, యుపిఎల్, జీ ఎంటర్‌టైన్ మెంట్ సంస్థలు ఈ జాబితాలోచేరాయి. మరో ఏడు కంపెనీ లస్టాక్స్ ఇప్పటికే పదిబిలియన్ డాలర్ల మార్కెట్ విలువలున్న కంపెనీలుగా మారాయి. వీటిలో బజాజ్ ఆటో, బిపిసిఎల్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఇన్ఫోసిస్, మహీంద్ర అండ్ మహీంద్ర మారుతి సుజుకి ఇండియా సంస్థలు కూడా కొత్తగా వచ్చి చేరుతున్నట్లు రేటింగ్స్ బ్రోకింగ్‌సంస్థ అంచనా వేసింది. ఎంఎస్‌సిఐ వర్ధమాన మార్కెట్లసూచీలో భారతీయస్టాక్స్‌కు మంచి వాటా ఉంది. మార్కెట్లు ఎక్కువగా పర్యాటక నగదును ఆకర్షిస్తున్నాయి. అంటే తరచూ ఫ్లోటింగ్ కరెన్సీగా పిలుస్తుంటారు. ఇవే భారీ ఎత్తున భారతీయ మార్కెట్లకు వస్తున్నాయి. అందులోనూ నగదు పుష్కలంగా ఉన్న కంపెనీల్లోనే పెట్టుబడులు పెడుతున్నారు. భారత్ దేశీయ సంస్థలు పరిమాణంపరంగా వృద్ధిలోఉన్నాయి. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్స్‌గా కొనసాగడం కంటేమంచి పనితీరుతో భారీక్యాప్ అంటే లార్జ్‌క్యాప్ కంపెనీలుగా రూపాంతరం చెందేందుకే ఎక్కువ ప్రాధాన్యతనిస్తున్నాయి. ఇందుకోసం విదేశీ నిధులురాక కూడా వీటికి మరింతఊతం ఇస్తోంది. దేశీయంగా ఎక్చేంజి ట్రేడెడ్‌ఫండ్స్‌లో భారీకంపెనీల మార్కెట్ విలువలు ఎక్కువ పెరిగాయి. గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంక్ అయిన మోర్గాన్ స్టాన్లీ దేశీయ ఇటిఎఫ్ ఆస్తులు వచ్చే దశాబ్దాంతానికి 200 బిలియన్ డాలర్లుకు పెరుగుతాయని, అంటే30 రెట్లు పెరుగుతాయని చెపుతున్నారు. మోర్గాన్ స్టేన్లీకి చెందిన రిథమ్‌దేశాయి, షీలా రాఠిలు తమ నివేదికలో రెండంకెల వృద్ధి, రెండేళ్లపాటు రాబడుల వృద్ధి, మూల ధన విలువలపై సానుకూల రిటర్నులు, ఆకర్షణీయంగా మారిన విలువలు వంటివి కీలకమని విశ్లేషించారు. పటిష్టమైన రిటైల్‌రంగ రుణవృద్ధి, వాస్తవ ఆదాయాల్లో వృద్ధి, ఆకర్షణీయమైన విలతువల మదింపు వంటివి మార్కెట్ విలువలు పెరిగేందుకు దోహదంచేస్తాయని అంచనావేసింది. ప్రైవేటు బ్యాంకులు మరింత వృద్ధితో ఉంటా యని, పుష్కల నగదు నిల్వలున్న బ్యాంకుల్లో రుణాల వృద్ధిలో రికవరీ ఉంటుందని అంచనా వేసింది. కార్పొరేట్ బ్యాంకులకు రిటైల్ బ్యాంకులు, నాన్‌బ్యాంకులు, స్థిరాస్థి కంపెనీలకు కొంత మార్జిన్లు ఒత్తిళ్లకు గురవుతున్నట్లు వివరిం చారు. ఈ ఏడాది జులై నాటికి నిఫ్టీ 50 సూచీ ఐదంకెల ప్రగతిని సాధించింది. 10,000 పాయింట్లను అధిగమించింది. 10010 పాయిం ట్లకు చేరింది. ప్రాథమికంగాను, సాంకేతికంగాను కీలకంగా పనిచేసింది. ఎన్‌ఎస్ఇ నిఫ్టీ సూచీ వచ్చే ఐదేళ్లలో 30వేల పాయింట్లకు చేరినా ఆశ్చర్యం లేదని రిథమ్‌దేశాయి ఒక ఇంటర్వ్యూలో వెల్లడిం చారు. వినియోగం పునరుద్ధరణ, ఎగుమతులు వృద్ధి, మౌలికవనరులపై ప్రభుత్వ వ్యయం పెరుగుదల వంటివి మార్కెట్ల వృద్ధికి కీలకం అవుతాయన్నారు భారతీయ ఈక్విటీలు నిరంతరం పెరుగుతాయని, బెంచ్‌మార్క్ సూచీలు 21-22 శాతంపెరిగే అవకాశంఉందని మోర్గాన్‌స్టేన్లీ ఆర్థికవేత్తలు అంచనావేసారు.



రైల్వేలో 16 నుంచి స్వచ్ఛ పఖ్వాడ్ కార్యక్రమం

హైదరాబాద్, ఆగస్టు 14, ప్రభాతవార్త: భారతీయ రైల్వేలో స్వచ్ఛ రైల్-స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 16 నుంచి ఆగస్టు 31 వరకు స్వచ పఖ్వాడ కార్యక్రమాన్ని నిర్వహించాలని రైల్వేశాఖ నిర్ణయించింది. ఇందులో భాగంగానే దక్షిణ మధ్య రైల్వేలో స్వచ్ఛ పఖ్వాడ్ కార్యక్రమాలను పరిశీలించనున్నట్లు జనరల్ మేనేజర్ వినోద్‌కుమార్ యాదవ్ తెలిపారు. జోన్ పరిధిలోని హైదరాబాద్, సికింద్రాబాద్, గుంతకల్, విజయవాడ, గుంటూరు, నాందేడ్ డివిజన్లలో ఈ పరిశీలన చే యనున్నట్లు చెప్పారు. కార్యక్రమ నిర్వహణ కోసం ఈనెల 16న స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయనున్నారు. ఈ పదిహేను రోజుల పాటు ప్రతి రోజు వివిధ ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారు. ఇందులో రైల్వే అధికారులు, ఉద్యోగులు, వారి కుటుంబాలు, ప్రయాణికులతోపాటు ఎన్జీవోలు, స్కూలుపిల్లలు సైతం పాల్గొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతిరోజు ప్రత్యే కంగా ఒక అథితిద్వారా ఈ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ప్రధానంగా సంవాద్, స్టేషన్లు, ట్రైన్లు, వర్క్ ప్రాంతాలు,నివాసిత ప్రాంతాలు, ఫుడ్, వాటర్, టాయిలెట్ల పరిశుభ్రత విషయంలో ఈ కార్యక్రమాలను చేపట్టాలన్నారు. ఇందులో భాగంగానే వీధినాటకాలు, వర్క్‌షాప్స్,ట్రైనింగ్ కార్యక్రమాలు, సెమినార్లు, పెయిం టింగ్స్, పోస్టర్ పోటీలను నిర్వహించాలన్నారు. ఇందుకోసం సాధారణ ప్రజల నుంచి సలహాలు తీసుకునే విధంగా ఈ పోటీలుండాలని సూచించారు.

రైల్వే బ్రిడ్జి పనుల కారణంగా పలు రైళ్ల దారి మళ్లింపు: చెన్నయ్-గూడూరు సెక్షన్ పరిధిలోని నాయుడుపేట యార్డు, ఒదూర్ యార్డుల పరిధిలో కొనసాగుతున్న బ్రిడ్జి పనుల కారణంగా మంగళవారం పలు రైళ్లను రద్దు చేయడంతోపాటు మరిన్ని రైళ్లనుదారి మళ్లించినట్లు దక్షిణమధ్య రైల్వే అధికారులు తెలిపారు. వాటి వివరాలను అధికారులు సోమవారం విడుదల చేశారు.

సూళ్ళూరుపేట - నెల్లూరు - సూళ్ళూరుపేట రైళ్లు రద్దు: సూళ్లూరుపేట – నెల్లూరు (66029), నెల్లూరు – సూళ్లూరుపేట (66030) రైళ్లను రద్దు చేశారు. **చెన్నయ్ సెంట్రల్ - హౌరా ట్రైన్ సమయాల్లో మార్పు:** చెన్నయ్ సెంట్రల్-హౌరా కోరమాండల్ ఎక్స్‌ప్రెస్ మంగళవారం చెన్నయ్ సెంట్రల్ నుంచి 8:45 గంటలకు బయలుదేరాల్సి ఉండగా అదే రోజు 9:15 గంటలకు బయలుదేరుతుందన్నారు. **దారి మళ్లింపు:** చెన్నయ్ సెంట్రల్ -లక్నో (16093) ఎక్స్‌ప్రెస్, ఎర్నాకులం – పాట్నా (22643) ఎక్స్‌ప్రెస్, చెన్నయ్ ఎగ్మోరే -గయా (12390) వారంతపు ఎక్స్‌ప్రెస్‌లను అరక్కోణం, రేణిగుంట, గూడూరు, జోలార్‌పేట, చెన్నయ్ ఎగ్మోరే స్టేషన్ల మీదుగా దారి మళ్ళించారు.

ఆంధ్ర,తమిళనాడు,కేరళ,కర్ణాటక రాష్ట్రాలలో

'ఈసివే లాజిస్టిక్స్' కొత్త మొబైల్ యాప్ సేవలు

చెన్నై, ఆగస్టు 14, ప్రభాతవార్త : కంటైనర్ వాహనాల డ్రైవర్ల పనిభారాన్ని సులభతరం చేసే విధంగా ఈసీవే లాజిస్టిక్స్ ఈసి ట్రక్ యాప్' పేరుతో మొబైల్ యాప్ సేవలు ప్రారంభించింది. దక్షణ భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్ణాటక రాష్ట్రాలలో ట్రక్ ఆపరేటర్లకు ఈ కొత్త మొబైల్ యాప్ సేవలు అన్ని విధాల ఉపయోగపడతాయని సంస్థ నిర్వాహకులు పేర్కొన్నారు. నౌకాయానాలకు సంబంధించిన ఎగుమతి, దిగుమతి సుంకాలు, ప్రధాన రహదారుల్లో రవాణాకు సంబంధించిన సుంకాలు, ఛార్జీలు తదితర వివరాలు ఈ యాప్‌లో పొందుపరచినట్లు తెలిపారు ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ వల్ల రవాణా రంగంలో ఏర్పడిన మార్పులు, ఏయే ప్రాంతాల్లో ఎంతమేరకు రుసుములు చెల్లించాల్సి ఉంటుందో, నిర్ణీత ప్రాంతాల్లో ఎంతమేరకు రుసుములు చెల్లించాల్సి ఉంటుందో, నిర్ణీత ప్రాంతాలను చేరుకునేందుకు ఎంత సమయం పడుతుందో, ఏ మార్గం రవాణాకు అనువుగా ఉంటుందో తదితర వివరాలన్నీ ఈసీ ట్రక్ యాప్ ఎప్పటికప్పుడు మొబైల్ ద్వారా తెలియజేస్తుందని వివరించారు. ట్రక్కులు, సరకుల లారీలను నడిపే డ్రైవర్లకు జీపీఆర్ఎస్ పరికరాల ద్వారా మార్గదర్శకత్వం కూడా అందిస్తుందన్నారు. ఈసీవే లాజిస్టిక్స్ సంస్థ కస్టమ్స్ శాఖ, ప్రభుత్వ అంగీకారంతో నడుపబడుతున్న సంస్థ అని, గత ఐదేళ్లుగా సరకుల రవాణా రంగంలో ఎంతో ప్రగతిని సాధించిందని తెలిపారు. ఈ మొబైల్ యాప్‌ను భూపతి పెరుమాళ్‌స్వామి అనే సాంకేతిక నిపుణుడితో రూపొందించబడిందని పేర్కొన్నారు. ఈసీవే లాజిస్టిక్స్ మొబైల్ యాప్ వివరాలకు 9677124997 అనే నెంబరునే లేదా సంస్థ నిర్వాహకులను సంప్రదించాలని తెలిపారు.

తెలుగు రాష్ట్రాల్లో వైభవంగా

గోపూజ,ఉట్లోత్సవం

తిరుపతి జెఇఒ పోలా భాస్కర్

తిరుపతి,ఆగస్టు 14 ప్రభాతవార్త: తెలుగురాష్ట్రాలైన తెలంగాణా,ఆంధ్రప్రదేశ్‌లోని 1250 మండలాల్లో మనగుడి కార్యక్రమంలో భాగంగా సోమవారం గోపూజ,ఉట్లోత్సవం అత్యంత వైభవంగా జరిగిందని తిరుపతి జెఇవో పోలా భాస్కర్‌తెలిపారు. సోమవారం ఈ కార్యక్రమం నిర్వహించిన అనంతరం జెఇవో పోలా భాస్కర్ మీడియాతో మాట్లాడుతూ తెలుగురాష్ట్రాల్లోని 294 ప్రముఖ పట్టణాల్లోని 300 ఆలయాల్లో మనగుడి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించామన్నారు. ఆయా ఆలయాల్లో గోపూజ,ఉట్లోత్సవం వైభవంగా నిర్వహించినట్లు తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ధర్మప్రచారమండలి సభ్యులు, దాససాహిత్యప్రాజెక్టు భజనమండళ్ళసభ్యులు,శ్రీవారిసేవకులు,విద్యార్థులు కలసి మనగుడిపై విస్తృతంగా ప్రచారం చేసి ప్రజల్లోకి తీసుకెళ్ళాలని సూచించారు.

ఏడుకొండలస్వామి దర్శనానికి 20 గంటలు

తిరుమలలో కొనసాగుతున్న సెలవుల రద్దీ



తిరుమల,ఆగస్టు 14 ప్రభాతవార్త: కలియుగవైకుంఠం తిరుమలలో శ్రావణమాసం..వరుససెలవుల రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో బుధవారం వరకు టిటిడి విఐపి బ్రేక్‌దర్శనాలు రద్దుచేసింది. ప్రొటోకాల్ ప్రముఖులకు పరిమితంగానే టిక్కెట్లు జారీచేస్తున్నారు. రద్దీ విపరీతంగా వుండటంతో ప్రజాప్రతినిధులు,ఇతరప్రముఖుల నుంచి తీసుకువచ్చే సిఫార్సులేఖలను స్వీకరించడంలేదు.స్వామివారి దర్శనానికి తెలుగురాష్ట్రాల,తమిళభక్తులు భారీగా కొండకు రావడంతో వెంకన ్న దర్శనానికి సోమవారం సాయంత్రానికి 20గంటలు సమయం నిరీక్షించాల్సి వస్తోంది. శుక్రవారం నుంచి పెరిగిన భక్తుల రద్దీతో వైకుంఠం కూ ్యకాంప్లెక్స్‌లు నిండిపోయి రోడ్డుపై భక్తుల క్యూలు బారులుతీరాయి. సాయంత్రం 6గంటలకు అన్నికంపార్టుమెంట్లునిండిపోయి భక్తులు రోడ్డుపైకిచేరారు. దీంతో 20గంటలు సమయం పడుతోంది. సాయంత్రం 6గంటలవరకు సుమారు 64,719వేలమంది భక్తులు మహాలఘుదర్శనంలో స్వామివారిని దర్శించుకుంటున్నారు. క్యూలైన్లలో,కంపార్టుమెంట్లలో వున్న భక్తులకు అల్పాహారం, మజ్జిగ,పాలుపంపిణీ చేసేలా అధికారలు శ్రీవారి సేవకులకు సూచిస్తూ భక్తులకు త్వరగా దర్శనం చేయించేందుకు అధికారులను ఆదేశించారు. సర్వదర్శన ం భక్తులు కంపార్టుమెంట్లలో వేచివుండాల్సిన అవసరం లేక యాక్సెస్ కార్డుల ద్వారా సమయం కేటాయిస్తుండటంతో సామాన్యభక్తులకు కొంత ఇబ్బంది తప్పింది. గదులు లభించకపోవడంతో భక్తులు చలికి వణుకుతూ రోడ్లపై,పార్కుల్లో నిద్రించడం కనిపించింది. సోమవారం హుండీ లెక్కింపుల్లో 3.59కోట్లు ఆదాయం చేకూరింది.

మిగిలింది మరో 4 నెలలే...!

మిషన్ భగీరథ పనులే వేగంగా సాగేనా?

సాగుతున్న ఇంటెక్‌వెల్స్, ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల నిర్మాణాలు

డిసెంబర్ చివరి నాటికి లక్ష్యం పూర్తయ్యేనా?

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: మిషన్ భగీరథ పథకం పూర్తికావడానికి మరో నాలుగు నెలలు మాత్రమే గడువు మిగిలింది. ఈ నాలుగు నెలల గడువులోగా పనులు పూర్తికాకపోతే ప్రభుత్వానికి ఇబ్బందులు తప్పేలా లేదు. మరోవైపు మిషన్ భగీరథ పనులకు సంబంధించి ఇంటెక్‌వెల్స్ నిర్మాణాలు, ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణాలది కీలకపాత్ర. అయితే ఈ పనులలో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. ఈ పనులు వేగంగా జరిగి పూర్తయితే తప్ప భగీరథ పనులు కొలిక్కి వచ్చేలా కనిపించడం లేదు. ఏదీఏమైనా మిషన్ భగీరథ పనులకు మరో నాలుగు నెలల సమయం ఉందన్నమాట. ఈ సమయం మిషన్ భగీరథకు కీలకంగా మారింది. చిన్నిచిన్న పనులు మొదలు పెద్దపనుల వరకు ఏమాత్రం నిం ర్లక్ష్యంగా వ్యవహరించినా ఇబ్బందులు చోటుచేసుకునే అవకాశాలు ఉన్నాయి. ప్రభుత్వం ఈ కార్యక్ర మాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్న సంగతి తెలిసిందే. ఈ పథకాన్ని పూర్తిచేయలేకపోతే ఓట్లు అడగ మని ఇప్పటికే పలుసార్లు ప్రకటించిన సంగతి తెలిసిందే.

ప్రతి ఇంటికి మంచినీటిని అందించే మిషన్ భగీరథ పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి పనులు చేపట్టింది. ఈ ప్రతిష్టాత్మక పథకంపై గడిచిన కొంత కాలంగా పనుల్లో జాప్యం జరుగుతుందన్న వాదనలు వినిపిస్తున్నాయి. పనులపై సమీక్షలు నిర్వహించడంతో పాటు తనిఖీలు చేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో ఫలితం మాత్రం కనిపించడం లేదు. ఇంటెక్‌వెల్స్, ట్రీట్‌మెంట్ ప్లాంట్ల నిర్మాణ పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుంది. అయితే ఏ ప్రాంతాలలో ఏయే పనులు ఎంత మేర పూర్తయ్యాయి, ఇంకా ఎంత పూర్తికావాలి, ఎన్ని రోజుల సమయం పడుతుంది అన్న వివరాలు మాత్రం బహిర్గతపరచడం లేదు.

ఏదీఏమైనప్పటికీ మిషన్ భగీరథ పనులు డిసెంబర్ చివరి నాటికి లక్ష్యం చేరుకోవడం కష్టమేనన్న వాదన వినిపిస్తుంది. పనుల్లో వేగంగా పెంచాలంటూ, అవసరమైతే మరింత సిబ్బంది తీసుకోవాలంటూ సమీక్షల్లో అధికారులు పేర్కొంటున్నారు. కానీ ఆశించిన స్థాయిలో పురోగతి మాత్రం కనిపించడం లేదు. చాలా ప్రాంతాలలో సిబ ్బంది తక్కువగా ఉండడంతో పనుల్లో తీవ్ర జాప్యం జరుగుతుందని పరోక్షంగా తెలిసిపోతుంది. ఈ పథకంపై ప్రతినిత్యం సమీక్షలు, సమావేశాలు జరుగుతూనే ఉన్నాయి, ఈ సమావేశాల్లో అవసరమైతే సిబ్బంది పెంచుకోవాలంటూ సూచనలు చేస్తున్నారు. కానీ ఫలితం కనిపించడం లేదు. ఇదే పరిస్థితి కొనసాగితే ఇంటింటికి నల్లాను ఇచ్చే మిషన్ భగీరథ పనులు తీవ్ర జాప్యం జరిగే అవకాశం స్పష్టం కనిపిస్తుంది.

మిషన్‌భగీరథ పనులను వేగంగా పూర్తిచేసి ఈ యేడాది డిసెంబర్ చివరి నాటికి తెలంగాణాలోని అన్ని గ్రామాలకు ఓహెచ్ఎస్ఆర్‌లకు రక్షిత మంచినీటిని అందివ్వాలని దీనికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, మిషన్‌భగీరథ వైఎస్ చైర్మన్, సిఎస్, ఈఎన్‌సిలు అందరూ ప్రతి సమావేశాలు నిర్వహిస్తూనే ఉన్నారు. గత వారం సిఎం కూడా సమీక్షలు నిర్వహించి వేగంపెంచాలని ఆదేశాలు జారీ చేస్తునే ఉన్నారు. కానీ పనుల్లో మాత్రం వేగం పుంజుకోవడం లేదు. ఇంటెక్‌వెల్స్, వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌ల విషయంలో తీవ్ర జాప్యం జరుగు తున్నట్లు సమాచారం. మరోవైపు 19 ఇంటెక్ వెల్స్ నిర్మించాల్సి ఉండగా, 16 వెల్స్ నిర్మాణం పూర్తయిందన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో యెల్లేరు భూపాల్‌పల్లిలోని ములుగు-ఘన్‌పూర్, కొత్తగూడెం జిల్లాలో దుమ్ముగూడెం ఇంటెక్ వెల్స్ పనులు కొనసాగుతున్నాయన్నారు. ఈపథకం కిందకొత్తగా 50 ట్రీట్ మెంట్ ప్లాంట్‌లను నిర్మిస్తున్నట్లు ఈ వాటర్ ట్రీట్ మెంట్ ప్లాంట్ల పనులు నిర్ణీత గడువులోపల పూర్తయ్యేందుకు పర్యవేక్షించాలని కోరారు. కొన్ని జిల్లాలోని ప్రైవేటు వ్యవసాయ భూముల నుంచి వెళ్తున్న 240 కిలోమీటర్ల పైప్‌లైన్ పనులను త్వరిగా పూర్తయ్యేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ఇటీవలే సిఎస్ సూచించారు. గ్రామాల్లో అంతర్గత పైప్‌లైన్ ఏర్పాటుకుగానూ 18,590 పనులకుగానూ 12,248 పనులను కాంట్రాక్టర్లకు అప్పటించగా వాటిలో 10,343 పనులు ప్రారంభించగా, వాటిలో 1237 పనులు పూర్తయినట్లు తెలిపారు. మిషన్ భగీరథలో భాగంగా మొదటి విడతగా 12 జిల్లాలలో, రెండవ విడదత 18 జిల్లాలో తాగునీటిని సరఫరా చేయాలన్నది టార్గెట్ విధించుకున్నారు. కానీ ఈ పనుల్లో ఎంత మేర వేగం పుంజుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొంది.

తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధి దేశానికే ఆదర్శం

హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి

కొత్తకోట, ఆగస్టు 14, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృధి దేశానికి ఆధర్శం నిలిచిందని రాష్ట్ర హోంశాఖ మంత్రి నాయిని నర్శంహ్మారెడ్డి అన్నారు. వనపర్తి జిల్లా కొత్తకోట, మదనాపూర్, మండలలాలో సోమవారం పలు అభివృధి కార్యక్రమాలకు శంఖు స్థాపనలు నిర్వహించారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో అయన మాట్లాడుతూ బంగారు తెలంగాణ సాధనలో తెలంగాణ రాష్టంలో సంక్షేమం, ఇటు అభివృధి కార్యక్రమాలు చేపడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల .చంద్రశేఖర్ రావు తెలంగాణ రాష్టాన్ని దేశాలలోనేఅగ్రగామిగా నిలిపారని ఆయన అన్నారు. తెలంగాణ ప్రజలు ముఖలలో ఆనందం చూడాలని అనేక సంక్షేమ పథకాలు చేపట్టి అమలు చేస్తున్నారని అయన అన్నారు. పించన్ల పథకం, కళ్యాణ్ లక్ష్మ, సాధి ముభారక్ పథకాలు తెలంగాణ ప్రజలలో ఆనందం నింపుతున్నాయని అన్నారు. ఒక్క రూపాయికి కిలో బియ్యం ఒకరికి 6కిలోల చోప్పున ఇస్తు ప్రజలను అదుకుంటున్నారని అన్నారు. నేడు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సంతోషతో ఉన్నారంటే సాధిముబరక్ ,కళ్యాణ్ లక్ష్మ పథకాలే అని అన్నారు. సంక్షేమ వసతి గృహాలలో విధ్యార్థలకు సన్న బియ్యంతో భోజనం పెడుతున్న ఘనత కేసిఆర్‌దే అని అన్నారు. ఆంధ్ర పాలనలో తెలంగాణ రకరకాల దోపిడికి గురైందన్నారు. ఉద్యోగాలను దోపిడికి గురి చేసి తెలంగాణను అన్ని రంగాలను వెనుక బాటుకు గురి చేశారని అన్నారు. తెలంగాణ రాష్టంలో కేసిఆర్ మిషన్ భాగిరథ, మిషన్ కాకతీయ,పథకాలు చేపట్టే వేల కోట్ల రూపాయాలు వెచ్చించి సాగునీరు, త్రాగునీరు కోరత లేకుండ అమలు చేస్తున్న ఘనత కేసిఆర్‌దే అని అన్నారు. తెలంగాణ అబివృధికి ఆహర్నిషలు కృషి చేస్తున్న కేసిఆర్ భవిషతులో కూడా ప్రజలు మద్దతు ఇచ్చి గెలిపించవలసిన అవసరం ముందన్నారు. సభలో యం.పి. జితెందర్‌రెడ్డి మాట్లాడుతూ మహబుబ్ నగర్ ప్రజల కష్టాలను పారద్రోలడానికి వేల కోట్ల ఖర్చు చేస్తూ పాలమురు జిల్లాను సస్య శామలం చేయడానికి కంకణం కట్టున్నారని అన్నారు. సభలో స్థానిక ఏమ్మెల్యే ఆలా.వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం లాంటి ఆంధ్ర పార్టీలను విడనాడి తెలంగాణ అభివృధికి టి.ఆర్.యస్‌తో చేతులు కలపాలని పిలుపునిచ్చారు.ఉద్యమాలతో సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణ సాధించడానికి టి.ఆర్.యస్‌తో చేతులు కలపవలసిన అవసరముందన్నారు.

కొత్తకోటలో 11 33 కేవి సభ్ స్టేషన్ నిర్మాణానికి హోంశాఖ మంత్రి కొత్తకోటలో భూమి పూజా చేశారు. మదనాపూర్‌లో 6 కోట్లతో నిర్మించబోతున్నా బిటి రోడ్డు నిర్మణానికి శంకు స్థాపన చేశారు. తిర్మలయపల్లి గ్రామంలో జయశంకర్ విగ్రహన్ని అవిష్కరించారు. రాయినిపేట స్టేజి దగ్గర బహుదుర్‌రాజ వెంకట్రా మరెడ్డి విగ్రహన్ని ఆవిష్కారించారు.

కార్యక్రమాలలో యం.పి.పి గుంత మౌనిక, మార్కెట్ చేర్మెన్ రాజేశ్వరి బిమ్‌రెడ్డి, బాలరాజు, యం.పి. టి.సి.లు, సంజీవలు, వెంకట్ నారాయణ, అజ్జకోల్ కృష్ణయ్య, తిరుపతయ్య, టి.ఆర్.యస్ నాయకులు హన్‌మన్ రావు, రవింద ర్‌రెడ్డి,శంకర్ యాదవ్, భాస్కర్,అమ్మపల్లి. బాలకృష్ణ, వషీం, మాసన్న, హనుమాన్‌రావు, రవిందర్‌రెడ్డి, శంకరయాదవ్, భాస్కర్, అమ్మపల్లి బాలకృష్ణ, వర్షీం, మాసన్న, తదితరులు పాల్గోన్నారు.



సోమవారం కొత్తకోటలో విద్యుత్ సబ్ స్టేష్టన్ నిర్మణాన్నికి శంకు స్థాపన చేస్తున్న మంత్రి నాయిని నర్సంహారెడ్డి

నాలాలపై ఆక్రమణ కూల్చివేతలు ఎక్కడ?

విస్తరణకు నోచుకోని వైనం - మళ్లీ భారీ వర్షాలు వస్తే తప్ప కదలరా?

12,182 అక్రమ కట్టడాలు! - 173 ప్రధాన నాలాలు..390 కిలోమీటర్ల విస్తీర్ణం

కూకట్‌పల్లి, మూసాపేట జోన్ పరిధిని అత్యంత క్లిష్టంగా గుర్తించినా ఫలితం లేదు

హైదరాబాద్, ఆగస్టు 14 ప్రభాతవార్త: హైదరాబాద్ మహానగరంలో ఉన్న నాలాల సర్వే పూర్తయింది...అక్రమ కట్టడాల లెక్క తేలింది...అయితే వీటి కూల్చివేతల విషయంలో మాత్రం ముందుకు సాగడం లేదు. రోజులు...నెలలు గడుస్తున్న ఫలితం మాత్రం కనిపించడం లేదు. వేగంగా చేయాల్సిన కూల్చివేతలపై తీవ్ర జాప్యం చోటుచేసుకుంటుంది. నిధులు విడుదలకు సంబంధించి పరిపాలన పరమైన అనుమతులు వచ్చాయి. అయినప్పటికీ జాప్యం తప్పడ ంలేదు. నాలాల కూల్చివేతలకు సంబంధించి సిఆర్‌పిలను నియమించాలని నిర్ణయం తీసుకున్నారు. కానీ అది కూడా ఎక్కడ నియమించిన దాఖలాలు పూర్తిస్థాయిలో కనిపించడం లేదు. ప్రధానంగా ఈ నాలాల విస్తరణ ప్రధాన అడ్డంకిగా ఉన్న 1001 నిర్మాణాలు ఉండగా, వీటిలో ప్రధానంగా 600లకు పైగా నిర్మాణాల సమగ్ర వివరాలను పూర్తిస్థాయిలో సేకరించగా వీటిలో 450 నిర్మాణాలకు విలువలను నిర్ధారించారు. నగరంలోని నాలాల విస్తరణకు తీవ్ర అడ్డంకిగా ఉన్న 1001 ఆక్రమణలను తొలగించాలని అవసరమైన రూ.230కోట్లు రూపాయలను వెచ్చించడానికి జిహెచ్‌ఎంసికి అనుమతి ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. జిహెచ్‌ఎంసి పరిధిలో మొదటి దశలో 16.66 కిలోమీటర్ల 1001 ప్రధాన అడ్డకుంలను తొలగించి నాలాల అభివృద్ధికిగానూ అంతర్గత నిధులు రూ.230కోట్లు ఉపయోగించుకోవాలని సూచించడంతో, ఆ దిశగా పనులను ప్రారంభించినా వేగంగా జరగడం లేదు. జిహెచ్‌ఎంసి పరిధిలో ఉన్న 390 కిలోమీటర్ల పొడవున ఉన్న మొత్తం నాలాల్లో 12,432 కట్టడాలు ఉన్నట్లు సమగ్ర సర్వేలో తేలిసింది. మొదటి దశలో అడ్డంగా ఉన్న వాటికి సంబంధించిన వాటి పనులు కూడా ముందుకు సాగడం లేదు. కాగా జిహెచ్‌ఎంసి నాలాలపై వాయిెంట్స్ సంస్థ నిర్వహించిన సర్వేలో హైదరాబాద్‌ను మొత్తం 16 హైడ్రాలిక్ జోన్లుగా విభజించారు. వీటిలో కుకట్‌పల్లి, మూసాపేట జోన్ పరిధిని అత్యంత క్లిష్టమైన జోన్‌గా గుర్తించింది. ఈ జోన్‌లో అత్యధికంగా 318 కట్టడాలు, ఆక్రమణలు ఉన్నట్లు నిర్ధారించింది. సికింద్రాబాద్ సర్కిల్‌లో 109, మెహదీ పట్నం-కార్వాన్ సర్కిళ్ల పరిధిలో 60, అమీర్‌పేటలో 78 కాప్రా సర్కిల్ పరిధిలో 73, ఉప్పల్‌లో 38, సంతోష్‌నగర్ సర్కిల్-44, కుత్బుల్లాపూర్‌లో 23 ఆక్రమణలు ఉన్నాయని నిర్ధారించింది. ఇప్పటివరకు కేవలం 250 ఆక్రమణలను మాత్రమే నోటీసులు జారీ చేయడం గమనార్హం.

గ్రేటర్ పరిధిలో ఉన్న 390 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉన్న ప్రధాన నాలాల వెంట 582 కాలనీలు, బస్తీలు ఉన్నాయి, వీటిలో అత్యధికంగా వెస్ట్‌జోన్ పరిధిలో 181, నార్త్‌జోన్ పరిధిలో 134, సౌత్ జోన్ పరిధిలో 45, ఈస్ట్ జోన్ పరిధిలో 35 కాలనీలు ఉన్నాయి. ఇప్పటికే నాలాల ఆక్రమణలతో పాటు సాఫీగా మురుగునీరు ప్రవహించే పరిస్థితి లేదు. వీటిని తొలగించడానికి జిహెచ్‌ఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం చర్యలు చేపట్టినప్పటికీ వేగం పుంజుకోకపోలేదు. దీంతో పాటు నాలాల ఇరుపక్కల ఉండే కాలనీలు, బస్తీలలో నివాసితులు అధికా శాతం చెత్తను నాలాల్లో వేస్తున్నారు. దీంతో పొంగిపొర్లుతున్నాయి.

గత కొద్దిరోజుల క్రితం బేగంబజార్ పర్యటనలో ఉన్నప్పుడు నాలాలను పరిశీలించినప్పుడు కమ్యునిటీ రిసోర్స్ పర్సన్స్‌లను నియమించాలని కమిషనర్ నిర్ణయించారు. ఈ సిఆర్‌పిలు నాలాల ఇరువైపులుగా ఉండే నివాసితులను కలిసి వారిని చైతన్య పరచనున్నట్లు ప్రకటించారు. అయితే వీరి నియామకం జరిగేది ఎప్పుడో...నాలాల విస్తరణ పనులు పూర్తయ్యేదెప్పుడో వేచిచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏదీఏమైనా దీనిపై అధికారులు దృష్టిసారించకపోవే భారీ వర్షం కురిసిందంటే ఇబ్బందులు తప్పవు.

మహారాష్ట్ర బాటలో కర్ణాటక

కృష్ణాపై ఎగువన ఎత్తిపోతల పథకాల నిర్మాణం - ప్రారంభమైన భూసేకరణ

నిధులు మంజూరు - ఇవి పూర్తయితే కృష్ణా బేసిన్ ప్రశ్నార్థకమే

సాగు, తాగునీరే కాదు - విద్యుత్ ఉత్పత్తిపైనా ప్రభావం- అనుమతులు ఇచ్చిన కేంద్రం

హైదరాబాద్ ఆగస్టు 14, ప్రభాతవార్త : మహారాష్ట్ర బాటలో కర్ణాటక పయనించడం మొదలుపెట్టింది. గోదావరి ఎగువన బాబ్లీతో సహ పలు చిన్నాచితక ప్రాజెక్టులు నిర్మించి శ్రీరాంసాగర్ ప్రాజెక్టులోకి గత కొన్నేళ్లుగా నీటి ప్రవాహం లేకుండా చేసింది మహారాష్ట్ర. బాబ్లీని అడ్డుకునేందుకు ఉమ్మడి ఏపి పాలకులు, ప్రతిపక్షాలు, ప్రజాసంఘాలు, రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసినా ఫలితం లేకుండా పోయింది. అప్పట్లో మహారాష్ట్ర, ఏపి, కేంద్రంలో అధికారంలో ఉన్నది ఒకే పార్టీ(కాంగ్రెస్). అయినా మహారాష్ట్ర ప్రాజెక్టులకు కేంద్రం అనుమతివ్వడం, నిర్మాణాలు పూర్తవడం, గత కొన్నేళ్లుగా నీళ్ల లేక ఎస్సారెస్పీ ఆయకట్టు కుదేలవడం జరుగుతూనే ఉంది. బాబ్లీతో ఉత్తర తెలంగాణ తీవ్రంగా నష్టపోగా ఇపుడు కర్ణాటక చేస్తున్న పనులతో దక్షిణ తెలంగాణ అదే రీతిలో నష్టపోయే పరిస్థితులు నెలకొన్నాయి. మహారాష్ట్ర ఎగువన గోదావరిపై ప్రాజెక్టులు నిర్మించి తెలంగాణకు నీళ్లురాకుండా చేస్తే ప్రస్తుతం కర్ణాటక కృష్ణాపై ఎగువన ఎత్తిపోతల పథకాలు నిర్మిస్తూ జూరాల, శ్రీశైలం, నాగార్జున సాగర్‌లకు నీళ్ల రాకుండా అడ్డుగోడ కడుతోంది. అల్మట్టి కారణంగా ఇప్పటికే కృష్ణా బేసిన్‌లోని తెలుగురాష్ట్రాల ప్రాజెక్టులకు నీళ్ల రాక తీవ్రంగా నష్టపోయాయి, ఇంకా పోతూనే ఉన్నాయి. ఈఏడాది ఏకంగా తెలంగాణ రాజధాని హైదరాబాద్,సికింద్రాబాద్, నల్గొండ ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు తాగునీళ్లే దొరకని పరిస్థితులు నెలకొన్నాయి. వర్షాకాలంలోనే ఈ పరిస్థితి ఉంటే ఇతర సమయాల్లో ఎలాంటి విపత్కర పరిస్థితులను ఎదుర్కోబోతున్నామో ఊహించుకోవచ్చు. కర్ణాటక నిర్మిస్తున్న ఈ ఎత్తిపోతల పథకాలపై ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి పలుసార్లు ఫిర్యాదులు చేసింది. ఢిల్లీ వెళ్లినప్పుడల్లా అక్కడి పెద్దలను ఇరిగేషన్ మంత్రితో సహా, తెలంగాణ ఎంపిలు కూడా ఈ విషయమై మొరపెట్టుకుంటూనే ఉన్నారు. అయినప్పటికి ఇప్పటి వరకు కేంద్రం నుంచి ఎలాంటి స్పందన లేదు, కర్ణాటక పనులను నిరాటంకంగా కొనసాగిస్తూనే ఉంది.

నిధులు, అనుమతులు మంజూరు : కృష్ణా నుంచి తెలంగాణలో కృష్ణా బేసిన్‌లోకి నీటి ప్రవాహాలను రాకుండా చేసేందుకు కర్ణాటక భారీ ప్రణాళికను రూపొందించినట్లు సమాచారం. ఇందులో భాగంగా నాలుగు ఎత్తిపోతల పథకాల నిర్మాణాలు మొదలుపెట్టింది. మరి కొన్ని పథకాలకు పూర్తి స్థాయి రూపునిచ్చి అనుమతులు తెచ్చుకునే ప్రయత్నాలను మొదలుపెట్టింది. ప్రస్తుతానికి నాలుగు ఎత్తిపోతల పథకాలకు కేంద్రం అనుమతులిచ్చింది. అటవీ, పర్యావరణ అనుమతులు కూడా వచ్చాయి. దీంతో కర్ణాటక ప్రభుత్వం వీటికి నిధులు మంజూరు చేసింది. వీటికి అవసరమైన భూసేకరణ ప్రక్రియను కూడా వేగవంతం చేసింది. ఈ నాలుగు పూర్తయితే 21టిఎంసీల మేర ప్రవాహాలు తెలంగాణకు రాకుండా పోతాయి. అప్పర్ కృష్ణా ఇరిగేషన్ ప్రాజెక్టు కింద కర్ణాటక ఇప్పటికే బీజాపూర్, గుల్బర్గా, ఉద్గీర్, భగల్‌కోట్, రాయచూర్ జిల్లాల్లోని 6.22లక్షల ఎకరాలకు సాగునీరందిస్తోంది. ఈ ఆయకట్టును మరింత పెంచేందుకు ఈ ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తోంది. బీజాపూర్ జిల్లాలో బుదిలాల్ - పీరాపూర్, రాయచూర్ జిల్లాలో నందవాడ్జి,రామత్తల్, భగల్‌కోట్ జిల్లాలోని తిమ్మాపూర్ వద్ద ఎత్తిపోతల పథకాలను నిర్మిస్తోంది. వీటిని రూ.3,710కోట్లతో పూర్తి చేయాలని కర్ణాటక నిర్ణయించింది. ఈమేరకు నిధుల విడుదల ప్రక్రియ కూడా మొదలయింది. ఈ పథకాల ద్వారా 21టిఎంసీల నీటిని వినియోగించుకోవాలని నిర్ణయించింది. ఈ నీటితో 1.29లక్షల ఎకరాలకు నీరందించనుంది. వీటి నిర్మాణానికి 2403హెక్టార్ల భూసేకరణ అవసరం. కృష్ణ భాగ్య జలనిగమ్ లిమిటెడ్(కెబిజేఎన్ఎల్) భూసేకరణ ప్రక్రియను ప్రారంభించి ఇప్పటి వరకు 822హెక్టార్ల భూమిని సేకరించింది. వీటి కోసం పర్యావరణ, అటవీ అనుమతుల కోసం కేంద్రానికి దరఖాస్తు చేసుకోవడం, కేంద్రం అనుమతులు మంజూరుచేయడం కూడా జరిగిపోయింది. ఇవి పూర్తయితే వచ్చిన నీటిని వచ్చినట్లు కర్ణాటక ఒడిసిపట్టుకుంటుంది. దీంతో జూరాలకు ప్రవాహాలు పూర్తిగా తగ్గిపోతాయి. ఇవి లేనప్పుడే ప్రస్తుతమే గత పదేళ్లుగా ఆగస్టు వరకు జూరాలకు అరకొర నీరే వస్తోంది. వచ్చినా కూడా అవి ఖరీఫ్‌సాగు కోసం నవంబర్, డిసెంబర్ వరకు ఆగాల్సిన పరిస్థితి ఇవి పూర్తయితే ఇక అసలే రాకుండా పోతాయి. అయితే వీటిని ఏకేటాయింపుల ఆధారంగా చేపడుతున్నారు, కృష్ణాలో కర్ణాటకు ఇప్పుడున్న కేటాయింపుల మేరకు సరిపడా ప్రాజెక్టులు ఉన్నాయి. అలాంటపుపడు వీటికి అవసరమయ్యే 21టిఎంసీలు ఎక్కడి నుంచి ఎలా తీసుకుంటారని తెలంగాణ, ఏపిలు ప్రశ్నిస్తున్నాయి. ఇదే విషయాన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోయాయి. అయినా కేంద్రం అనుమతులివ్వడంతో ఈ విషయంలో కర్ణాటక కేంద్రానికి సరైన సమాచారమే ఇచ్చి ఉంటుందని తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్ పోలవరం ప్రాజెక్టు పనులను త్వరిత గతిన పూర్తి చేయడం మొదలుపెట్టింది. దీనికి జాతీయ హోదా ఇవ్వడంతో ఎగువరాష్ట్రాలకు వాటాల కేటాయింపు జరిగింది. ఈ వాటాల ప్రకారం మహారాష్ట్రకు 14టిఎంసీలు, కర్ణాటకకు 21టిఎంసీలు దక్కుతాయి. ఈమేరకు ఈ 21టిఎంసీల నీటి వినియోగం కోసమే ఈ పథకాలు నిర్మిస్తున్నట్లు సమాచారం. అందుకే అటవీ, పర్యావరణ అనుమతులు కూడా జారీ చేశారని తెలంగాణ నీటిపారుదలశాఖ వర్గాలు భావిస్తున్నాయి. ఇదేనా లేక అదనపు నీటి వినియోగం కోసమా అన్న అంశంపై తెలంగాణ అధికారులు పరిశీలన మొదలుపెట్టారు. పూర్తి విషయాలు అధికారికంగా తెలిసిన తర్వాత తగు విధంగా స్పందించాలని తెలంగాణ భావిస్తోంది.

కన్నుల పండువగా కృష్ణాష్టమి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి

హైదరాబాద్,ఆగస్టు14: రాష్ట్ర వ్యాప్తంగా కృష్ణాష్టమి వేడుకలు సోమవారంనాడు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణ నామస్మరణతో మాధవుడి మందిరాలు కళకళలాడాయి. భజనలు, కోలాటాలతో మురళీ లోలుడిని మనసారా కొలిచారు. భక్తి శ్రద్దలతో గోపాల కాలువలు నిర్వహించారు. చిన్నారులంతా చిన్ని కృష్ణయ్యలు,చిట్టి గోపికలుగా మారగా, ప్రతీ ఊరూవాడ ఓ బృందావనమైంది. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు అట్టహాసంగా జరిగాయి. బాజా భజంత్రీలు,మహిళల కోలాటాల మధ్య గోపాల కాలువలు నిర్వహించారు. ఆ తర్వాత యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టికొట్టే కార్యక్రమాన్ని జరిపారు. ఈ వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి జోగు రామన్న చిన్ని కృష్ణుల చేత ఉట్టి కొట్టించారు. కరీంనగర్‌లో కృష్ణాష్టమి వేడుకల్లో ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ప్రారంభించారు. పలువురు యువకులు ఉట్టి కొట్టేందుకు యత్నించారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో యాదవ సంఘం ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలో శాసనమండలి చైర్మన్ స్వామిగౌడ్, ఎమ్మెల్సీ ఫరూక్ అబ్దుల్లా, జెడీఎ చైర్మన్ రాజమణితో పాటు ఇతర నాయకులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. డప్పు వాయిద్యాల నడుమ సాగిన ర్యాలీ విశేషంగా అకట్టుకుంది. హైదరాబాద్ యూసఫ్‌గూడలోని స్టేట్ హోమ్‌లో నిర్వహించిన కృష్ణాష్టమి వేడుకల్లో ఎమె ్మల్యే మాగంటి గోపినాథ్ పాల్గొన్నారు. పిల్లలకు బట్టలు, పండ్లు,చాకెట్లు, ఆట వస్తువులను పంపిణీ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మాధవుడి మందిరాలు భక్త జన సందోహంగా మారాయి. శ్రీకృష్ణ పారాయణం, సహస్ర సమార్చనతో పాటు స్వామివారికి అభిషేకాలు, భజనలు నిర్వహించారు. గ్రేటర్ వరంగల్‌లోని శ్రీకృష్ణ ఆలయాలతో పాటు వైష్ణవ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కృష్ణాష్టమిని పురస్కరించుకుని మాధవుడు ఇంట్లోకి ఆహ్వానిస్తూ ఇళ్ల ముందు కృష్ణుని పాదాలు వేశారు. ఇక చిన్నారులు కృష్ణ,గోపిక వేషదారులై స్కూళ్లకు వెళ్లారు. ఆయా స్కూళ్లలో నిర్వహించిన ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గోపాలుడి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. తెల్లవారు జాము నుంచే పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చిన భక్తులు కృష్ణుడిని దర్శించుకున్నారు. ఆ తర్వాత ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. హైదరాబాద్ బర్కత్‌పురలో కృష్ణాష్టమి వేడుకలు కన్నుల పండువగా జరిగాయి. బాలకృష ్ణలు, గోపికల వేషధారణలో చిన్నారులు సందడి చేశారు. రంగు రంగుల దుస్తుల్లో మెరిసిపోయారు. జన్మాష్టమి సందర్భంగా ఫోటోషూట్ కలర్‌ఫుల్‌గా సాగింది.

డేవిస్ కప్‌లో పేస్‌కు దక్కని చోటు



న్యూఢిల్లీ: సెప్టెంబర్‌లో కెనడాతో జరగనున్న టై పోరుకు భారత డేవిస్ కప్ జట్టులో వెటరన్ టెన్నిస్ ప్లేయర్ లియాండర్ పేస్‌కు చోటు దక్కలేదు. అయితే ప్రస్తుతం అద్భుతమైన ఫామ్‌లో ఉన్న యుకి బాంబ్రి, తెలుగు ప్లేయర్ సాకేత్ మైనేని మాత్రం తిరిగి జట్టులోకొచ్చారు. వీరిద్దరితో పాటు రామ్‌కుమార్ రామనాథన్, రోహన్ బోపన్న డేవిస్‌కప్ జట్టుకు ఎంపికయ్యారు. మరో వైపు ప్రజ్నేశ్ గుణేశ్వరన్, శ్రీరామ్ బాలాజీని రిజర్వ్ ఆటగాళ్లుగా ఎంపిక చేశారు.

44 ఏళ్ల లియాండర్ పేస్‌ని ఈ ఏడాది ఏప్రిల్‌లో ఉజ్బెకిస్తాన్‌తో బెంగుళూరులో జరిగిన పోరుకు పేస్‌ను ఎంపిక చేశారు. అయితే కెప్టెన్ మహేశ్ భూపతి ఫైనల్లోఆడే నలుగురి సభ్యుల నుంచి పేస్‌ను తప్పించాడు. దీంతో అవమానంగా భావించిన లియాండర్ పేస్ మధ్యలోనే అక్కడ్నుంచి వెళ్లిపోయాడు. డేవిస్ కప్‌లో 42 డబుల్స్ విజయాలు సాధించిన పేస్ ఇటలీ ఆటగాడు నికోల పీట్రాంజలితో సమంగా ఉన్నాడు. ఒక్క విజయం సాధిస్తే లియాండర్ పేస్ ప్రపపంచ రికార్డు సాధిస్తాడు. మరోవైపు యుకీ బాంబ్రీ ఇటీవల కాలంలో అద్భుతమైన ఫామ్‌లో కొనసాగు తున్నాడు. ఇక సాకేత్ మైనేని గాయం కారణంగా బెంగుళూరు వేదికగా ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌కి దూరమయ్యాడు.

సిరీస్ క్లీన్ స్వీప్



ప్రభాతవార్త స్పోర్ట్స్ ప్రతినిధి: కోహ్లీ సేన చారిత్రా త్మక విజయాన్ని సొంతం చేసుకుంది. టీమిం డియా జైత్రయాత్రను శ్రీలంకలోనూ కొనసాగిం చింది. శ్రీలంకతో టెస్టు సిరీస్‌ను 3-0తో వైట్ వాష్ చేసింది. శ్రీలంకతో జరిగిన మూడో టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో ఘనవిజయం చేసుకుంది. దీంతో మూడు టెస్టు మ్యాచ్‌ల సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్‌చేసి చరిత్ర సృష్టించింది.

85 ఏళ్లలో సాధించని ఘనతను సాధించిన కోహ్లీ సేన

తొలి రెండు టెస్టులను నాలుగో రోజు ముగించిన కోహ్లీసేన మూడో టెస్టుని మాత్రం మూడు రోజుల్లోపే ముగించేసింది. లంకేయులపై వరు సగా ఇన్నింగ్స్ తేడాతో రెండో గెలుపు.. బ్యాటింగ్...బౌలింగ్...ఫీల్డింగ్‌లో సమిష్టిగా రాణించిన కోహ్లీసేన ప్రత్యర్థిని మూడో టెస్టులో మూడో రోజుకే ఓడించింది. దీంతో విదేశీగడ్డపై తొలిసారి టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసి సరికొత్త రికార్డును సాధించింది. తాజా విజయంతో విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన జట్టుగా కోహ్లీసేన నిలిచింది. భారత జట్టు తన 85ఏళ్ల టెస్టు చరిత్రలో విదేశాల్లో మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసిన దాఖలాలు లేవు. గతంలో ఏ భారత సారథికీ సాధ్యంకాని ఈ రికార్డును కోహ్లీ సాధించారు. ఆతిథ్య జట్టుకు వారి సొంతగడ్డపైనే రెండో వైట్‌వాష్ ఓటమి రుచిచూపించాడు. టెస్టు చరిత్రలో ఒక హోం టీమ్ క్లీన్‌స్వీప్ కావడం ఇది ఏడోసారి. దీంతో టీమిండియా అరుదైన రికార్డులను బద్దలు కొట్టినట్లైంది. ఈ రికార్డును ఇప్పుడు కోహ్లీసేన తన ఖాతాలో వేసుకుంది.

పదునైన బౌలింగ్‌తో లంక బ్యాట్స్‌మెన్‌లను వణికించిన బౌలర్లు

లంకేయులను భారత బౌలర్లు పదునైన బౌలింగ్‌తో వణికించారు. చురకత్తుల్లాంటి బంతులు విసిరారు. ఓ వైపు స్పిన్...మరో వైపు పేస్‌తో దాడి చేశారు. సోమవారం ఓవర్ నైట్ స్కోరు 19/1తో రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన శ్రీలంక భారత్ బౌలర్లు అశ్విన్ (68/4), షమీ (3/32) దాటికి 181 పరుగులకే ఆలౌటైంది. నైట్ బ్యాట్స్‌మెన్ కరుణరత్నె (16)ను అశ్విన్ 26పరుగుల వద్ద ఔట్ చేశాడు. పుష్పకుమార్ (1)ను ఉమేశ్, కుశాల్ మెండిస్(12)ను షమి ఎక్కువ సేపు నిలవనీయలేదు. 34/4తో పీకల్లోతు కష్టాల్లో ఉన్న ఆ జట్టును సారథి దినేశ్ చండిమీల్ 89బంతుల్లో 4 ఫోర్లతో 36 పరుగులు, ఏంజెలో మాథ్యూస్ 96 బంతుల్లో 2ఫోర్లు, ఒక సిక్సర్‌తో 35 పరుగులు వికెట్ పడకుండా కాపాడారు. 65పరుగుల భాగస్వామ్యం అందిం చారు. చండీమాల్‌ను ఔట్ చేయడం ద్వారా ఈ జోడీని కులదీప్ విడదీశాడు. ఆతర్వాత మాథ్యూస్‌ను అశ్విన్ ఎల్‌బి చేయడంతో లంక పతనం మరింత వేగం పుంజుకొంది. పెరీరా (8), సండకాన్ (8) వెంటవెంటనే ఔటైనా డిక్వెల్లా 52బంతుల్లో 5ఫోర్లతో 41 పరుగులు ఆఖర్లో మెరుపులు మెరిపించాడు. అతన్ని ఉమేశ్ ఔట్ చేశాడు. లాహిర్ కుమార (10)ని అశ్విన్ బోల్తా కొట్టించడంతో లంక కథ ముగిసింది. భారత బౌలర్లలో అశ్విన్ 4, షమీ 3, ఉమేశ్ యాదవ్ 2, కులదీప్ 1 వికెట్లు పడగొట్టారు. శ్రీలంక జట్టులో డిక్వెలా (41) ఒక్కడే చెప్పుకోదగ్గ పరుగులు చేశాడు. మూడో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 487 పరుగులకు ఆలౌటైంది. శ్రీలంక తొలి ఇన్నింగ్స్‌లో 135 పరుగులకే ఆలౌటైంది. అనంతరం ఫాలో ఆన్ ఆడిన శ్రీలంక రెండో ఇన్నింగ్స్ 181 పరుగులకే ఆలౌటైంది. తొలి ఇన్నింగ్స్‌లో ధావన్ (119), పాండ్యా (108) సెంచరీలు చేయడంతో భారత్ భారీ స్కోరు సాధించింది. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు హార్థిక్ పాండ్యాకు దక్కగా సిరీస్‌లో రెండు సెంచరీలు సహా మొత్తం 358 పరుగులు చేసిన శిఖర్ ధావన్‌కు మ్యాన్ ఆఫ్ ద సిరీస్ అవార్డు దక్కింది.

13ఏళ్ల తర్వాత శ్రీలంకకు ఎదురైన క్లీన్ స్వీప్ ఓటమి

రెండేళ్ల క్రితం శ్రీలంకకు విరాట్ కోహ్లీ నేతృత్వంలో తొలిసారి వచ్చిన టీమిండియా 22 ఏళ్ల తర్వాత అక్కడ టెస్టు సిరీస్ గెలిచిన జట్టుగా నిలిచిన సంగతి తెలిసిందే. ఇప్పుడు సిరీస్ క్లీన్‌స్వీప్‌తో అదే గడ్డపై విరాట్ కోహ్లీ మరో రికార్డు సృష్టించాడు. మూడు టెస్టుల సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడంతో పాటు కోహ్లీ భారీ విజయాలు సాధించాడు. తొలి టెస్టులో 304 పరుగులతో గెలిచిన టీమిండియా రెండో టెస్టులో ఇన్నింగ్స్ 53 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇక మూడో టెస్టులో ఈ రెండు విజయాలను తలదన్నేలా ఇన్నింగ్స్ 171 పరుగులతో గెలుపొందింది. కోహ్లీ కెప్టెన్సీలో భారత్‌కు ఇది వరుసగా ఎనిమిదో టెస్ట్ సిరీస్ విజయం. ఇప్పటివరకు శ్రీలంకలో 24 టెస్టులాడిన భారత్ ఖాతాలో మొత్తం 9 విజయాలు, 7 ఓటములు, 8 డ్రాలు ఉన్నాయి. శ్రీలంకపై 3-0తో టెస్టు సిరీస్ విజయాన్ని సాధించిన కోహ్లీసేనపై సోషల్ మీడియాలో ప్రశంసల వర్షం కురుస్తోంది. మరోవైపు శ్రీలంకకు కూడా సొంతగడ్డపై దాదాపు 13 ఏళ్ల తర్వాత మళ్లీ 3-0తో ఒక క్వీన్‌స్వీప్ ఎదురైంది. 2004లో ఆస్ట్రేలియా చేతిలో ఆ జట్టు మూడు టెస్టుల సిరీస్‌ను ఒక విజయం కూడా లేకుండానే చేజార్చుకుంది. మూడు టెస్టుల సిరీస్‌లో ఒక జట్టు దాని సొంతగడ్డపై వైట్‌వాష్‌కి గురవడం టెస్టు చరిత్రలోనే ఇది ఏడోసారి.

మహ్మాద్ అలీకి మూడు పతకాలు

హైద్రాబాద్: తెలంగాణ రాష్ట్ర టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లో మొహమ్మద్‌అలీ, వరుణి జైశ్వాల్ సత్తాచాటారు. బండ్లగూడలోని మహా వీర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ వేదికగా జరిగిన ఈ టోర్నీలో అలీ 3, వరుణి 2 టైటిళ్లను కైవసం చేసుకున్నారు. వీరిద్దరూ జూనియర్, యూత్ బాలబాలికల విభాగాల్లో విజేతలుగా నిలిచారు. జూనియర్ బాలుర ఫైనల్లో మొహమ్మద్ అలీ (ఎల్‌బి స్టేడియం) 11-9, 11-9, 11-6, 11-6తో వరుణ్ శంకర్ (జిటిటిఏ)పై గెలుపొందారు. యూత్ బాలుర ఫైనల్లోనూ మొహ్మాద్ అలీ 11-8, 11-5, 11-6, 11-8తో అమాన్ రెహమాన్ (స్టాగ్ అకాడమీ)ని విజేతగా నిలిచాడు.

పురుషుల టైటిల్ పోరులో అలీ 11-2, 13-11, 11-9, 11-9తో మనోహర్ కుమార్‌పై గెలుపొం దాడు. జూనియర్ బాలికల ఫైనల్లో వరుణి జైశ్వాల్ (జిఎస్‌ఎం) 5-11, 13-11, 11-8, 11-2, 6-11, 11-9తో జి ప్రణీత (హెచ్‌వి ఎస్)పై, యూత్ బాలిక ఫైనల్లోనూ ఆమె 13-11, 11-7,13-11, 11-6తో జి. ప్రణీత పైనే గెలుపొందింది. మహిళల ఫైనల్లో నైనా జైశ్వాల్ (ఎల్‌బి స్టేడియం) 11-7,11-5,10-12, 9-11,11-5, 11-8తో ప్రణీత (హెచ్‌వి ఎస్)ను ఓడించింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/15-17 Air Surcharge: Delhi : 40 Ps.